



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక







Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 25 బుధవారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 280
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## ఊబకాయానికి మరో కొత్త ఔషధం..



8 వారానికి ఒకసారి ఇంజక్షన్..ధర ఎంతంటే..

## ఇన్వెస్టర్లకు బిగ్ న్యూస్




4 ఫోన్ పే పబ్లిక్ ఇష్యూ సిద్ధం

## రాజ్యసభకు అరవింద్ కేజ్రీవాల్

సంజీవ్ అరోరా స్థానంలో నిలబడే అవకాశం




9

## టీచర్ కాదు కీచకుడు..!



4 24 మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు

## చాకలి ఐలమ్మ మునిమనవరాలి హత్య



2 జీడిమెట్ల మదర్ మర్డర్ కేసు..

## నాలుగు రోజులు వానలే..



2 హెచ్చరించిన వాతావరణశాఖ

# యుద్ధం ముగిసింది!

- ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ
- ఒక్కసారిగా మారిపోయిన యుద్ధ వాతావరణం
- ఇరాన్ దాడులు ఉద్ధృతం..హార్మూజ్ జలసంధి మూసివేత
- సీజ్ ఫైర్‌కు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటన
- ఆ తర్వాత రెండు దేశాలు సైతం యుద్ధం ఆపేసినట్లు ప్రకటన
- ఒప్పందం తర్వాత ఇరాన్ క్షిపణి దాడులు చేసిందని ఇజ్రాయెల్ ఆరోపణ

2



**న్యూయార్క్-నవభూమిబ్యూరో**

ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ ఇవ్వడంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయిన సంగతి తెలిసిందే. దీంతో.. ఇరాన్ దాడులు మరింత ఉద్ధృతం చేయడంతోపాటు హార్మూజ్ జలసంధిని మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే తాజాగా ఆ ఇరు దేశాల మధ్య యుద్ధం ఆగింది.. దీంతో రెండు గుడ్ న్యూస్ లు తెరపైకి వచ్చాయి. అవును.. పశ్చిమాసియాలో అత్యంత భీకరంగా జరుగుతూ, రోజురోజుకీ ముదురుతోన్న ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య యుద్ధం తాజాగా ముగిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీజ్ ఫైర్ కు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించగా. . అనంతరం ఇరు

# గీత దాటితే వేటే..!

- పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు..
- నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు
- అందరూ కలిసి పని చేయాలన్న సీఎం రేవంత్
- పని చేస్తేనే పదవులు వస్తాయని..లేకపోతే లేదు
- ఇన్‌ఛార్జి మంత్రుల పనితీరుపై సీఎం అసంతృప్తి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

**పని చేయకపోతే డిమోషన్..**


అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు.

## మౌలిక వసతుల కోసం మరోసారి

# భూసమీకరణ

- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలివే...
- టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు డిప్యూటీ కలెక్టర్ పోస్టు!
- ఒకేరకమైన రూల్స్‌తో ల్యాండ్ పూలింగ్ చేయాలి
- ఎన్‌జీటీ, సుప్రీం ఆదేశాల ప్రకారం జలవనరుల పరిరక్షణ
- గండికోట వద్ద పర్యాటక శాఖ రిసార్ట్‌కు 50 ఎకరాలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

మౌలిక వసతుల కోసం మరోసారి అమరావతిలో భూ;సమీకరణ చేయాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. అసైన్డ్, దేవాదాయ, లంక భూములపై జాయింట్ కలెక్టర్ తో దర్యాప్తు చేయిస్తామని చెప్పిన పార్థసారథి... సర్వే సమయంలో సరిహద్దుల వద్ద సమస్యలు రాకుండా చూస్తామని అన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం ఏపీ కేబినెట్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ప్రధానంగా... రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకేరకమైన రూల్స్ తో ల్యాండ్ పూలింగ్ చేయాలని నిర్ణయించింది. అవును... నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన

# సానుభూతిపైనే ఆశలు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై బీఆర్ఎస్ కసరత్తు
- ఇప్పటికే నియోజకవర్గంలో రహస్య సర్వే
- సానుభూతి పనిచేసే ఛాన్సుందని సర్వే వెల్లడి
- దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణికే టిక్కెట్టు ఇచ్చే ఆవకాశం

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ రహస్య సర్వే.. ఓటరు నాడి పట్టేందుకు ప్రయత్నం! అసలే మరో సిట్టింగ్ స్థానంలో కూడా ఓడిపోతే పార్టీపై తీవ్ర ప్రభావం పడుతుందని బీఆర్ఎస్ నాయకత్వం ఆందోళన చెందుతోంది. తెలంగాణలో అనుకోకుండా జరగనున్న ఉప ఎన్నిక జూబ్లీహిల్స్. ఈ నియోజకవర్గం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఉన్నా.. ఆంధ్రా ఓటర్లదే ప్రభావం. ఇటీవల ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఏడాది ఆఖరులోగా ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. బహుశా బిహార్ అసెంబ్లీతో పాటే ఉప ఎన్నిక జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. 2023 ఆఖరులో జరిగిన ఎన్నికల్లో పరాజయం పాలై ప్రతిపక్షంలో ఉన్న ఆ పార్టీ 2024 లోక్ సభ ఎన్నికల్లో చరిత్రలో తొలిసారిగా ఒక్క సీట్లోనూ విజయం సాధించలేదు. అదే సమయంలో జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ ఓడిపోయి ఓ సిటింగ్ స్థానాన్ని కోల్పోయింది. అందుకని ఇప్పుడు జూబ్లీహిల్స్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉన్న లాస్యప్రియ అనూహ్యంగా రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నికలో

# మాజీ సీఎం జగన్‌పై కేసు

- జగన్ మిర్చియార్డు పర్యటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు
- అనుమతి లేకుండా యార్డ్‌లోకి వచ్చి వైసీపీ నేతలు నానా హంగామా
- పలువురు వైసీపీ నేతలకు నోటీసులు జారీ

2



**గుంటూరు-నవభూమిబ్యూరో:** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదు అయ్యింది. జగన్ మిర్చి యార్డ్ పర్యటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించి వైసీపీ కీలక నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గత ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం యార్డ్‌కు వెళ్లారు జగన్. కానీ అనుమతి లేకుండా యార్డ్‌లోకి వచ్చి వైసీపీ నేతలు నానా హంగామా సృష్టించారు. దీంతో జగన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్యాన్ పార్టీ నేతలకు 41 ఏ నోటీసులు అందజేస్తున్నారు. మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అప్పిరెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు, కృష్ణా

## పెరుగనున్న రైలు

# టికెట్ ఛార్జీలు

- ధరలు స్వల్పంగా పెరుగనున్నట్లు రైల్వే శాఖ నుంచి సమాచారం
- జూలై 1 నుంచి అమల్లోకి.. వచ్చే అవకాశం

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** రైలు టికెట్ ధరలు స్వల్పంగా పెరుగనున్నట్లు రైల్వే శాఖకు చెందిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. జూలై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు 2 పైసల చొప్పున పెరగనున్నాయి. ఈ మేరకు రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండటం



# భారత్‌లోనే బ్లాక్‌బాక్స్

- బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు,డేటా విశ్లేషణకు విదేశాలకు పంపినట్లు వస్తున్న వార్తలను ఖండించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బృందం పరిశీలిస్తోందన్న మంత్రి

2



**పూణే-నవభూమిబ్యూరో:** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది. ఈ దర్యాప్తులో కీలకమైన బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అందులోని డేటాను విశ్లేషించేందుకు బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపుతున్నట్లు ప్రచారం జరిగింది. ఈ వార్తలపై పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా స్పందించారు. అవన్నీ అవాస్తవాలేనని స్పష్టం చేశారు. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉందని వెల్లడించారు. దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బృందం పరిశీలిస్తోందని తెలిపారు.

పూణెలో జరిగిన ఓ సమ్మిట్‌లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్ గురించి ఆయన్ని విలేకర్లు ప్రశ్నించారు. విశ్లేషణ కోసం బ్లాక్‌బాక్స్ విదేశాలకు పంపుతున్నారా..? అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. 'అలాంటిదేమీ లేదు. అవన్నీ అవాస్తవాలే. బ్లాక్‌బాక్స్ ప్రస్తుతం భారత్‌లోనే ఉంది. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బృందం పరిశీలిస్తోంది' అంటూ సమాధానమిచ్చారు. కాగా, ఈనెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 171 విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై ఉప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన వెంటనే దాదాపు 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


# నాలుగు రోజులు వానలే.. హెచ్చరించిన వాతావరణశాఖ



హైదరాబాద్-నవభూమి:రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు పడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో వర్షాలు పడుతాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్య, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది.గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు పడుతాయని వాతావరణ కేంద్రం చెప్పింది. శు క్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్ల రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. కుమ్రంభీం జిల్లాలో వానలు దంచికొట్టాయి. అత్యధికంగా దహెగాంలో 6.9 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

## నవ వార్త



# తెలంగాణలో రికార్డు స్థాయిలో ఉపాధి హామీ పనులు..

### ఒక్కో కూలీకి రూ.250 రోజువారీ వేతనం



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు వేగంగా సాగుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లోనే 4.54 కోట్ల పనిదినాలు పూర్తయ్యాయి. కేంద్రం నిర్దేశించిన 6.50 కోట్ల పనిదినాల లక్ష్యం జూన్ నెలాఖరుకు పూర్తి కానుంది. పనిదినాలు పూర్తి కాగానే తదుపరి పనులకు కేంద్రం అనుమతి లేనందున రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఢిల్లీకి వెళ్లి పని దినాలు పెంచాలని కేంద్రాన్ని అభ్యర్థించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా సగటున ఏడాదికి 10 కోట్లకు పైగా పనిదినాలు పూర్తి చేస్తూ వస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి 12 కోట్ల పనిదినాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరగా.. కేవలం 6.50 కోట్ల పనిదినాలు మాత్రమే కేటాయించారు. ఈనెల 1 నుంచి 20వ తేదీ నాటికే 1.50 కోట్ల పనిదినాలు పూర్తవగా.. నెలాఖరుకు మరో 50 లక్షల పనిదినాలు కల్పించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అంటే జూన్ చివరి నాటికే కేంద్రం నిర్దేశించిన 6.50 కోట్ల పనిదినాల లక్ష్యం పూర్తవుతుంది.గత రెండు నెలల్లో ఈ పథకం కింద 18.9 లక్షల కుటుంబాల్లోని 28.48 లక్షల మంది కూలీలకు పని కల్పించారు. ఒక్కో కుటుంబం సగటున 24 రోజుల పనిదినాలు పూర్తిచేయగా.. 1,127 కుటుంబాలు వంద రోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నాయి. సగటున ఒక్కో కూలీకి రోజువారీ వేతనంగా రూ.250.75 లభించింది, ఇది కూలీల జీవనోపాధికి గణనీయంగా తోడ్పడింది. మే నెలాఖరుకు పూర్తయిన పనులలో వ్యవసాయ అనుబంధ పనులు 50 శాతంగా నమోదయ్యాయి. నీటి కుంటలు, పశువుల కొట్టాలు, మొక్కలు నాటడం వంటి లక్షకు పైగా పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి.అదనంగా, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి 1.31 లక్షల పనులు పురోగతిలో ఉన్నాయి. మే నెలాఖరు నాటికి ఈ పథకం ద్వారా రూ.1,416 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో రూ.1151.67 కోట్లు వేతనాల రూపంలో చెల్లించగా.. రూ.191.03 కోట్లు సామగ్రి కోసం వ్యయమైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్రం నిర్దేశించిన లక్ష్యం నెలాఖరుకు పూర్తవుతున్న నేపథ్యంలో, ఆ తర్వాత చేపట్టే పనులకు కేంద్రం అనుమతి ఉండదు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పనిదినాలను 12 కోట్లకు పెంచాలని కేంద్రాన్ని అభ్యర్థించాలని భావిస్తోంది.

ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క త్వరలో ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి లేఖ రాసే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పనిదినాల పెంపుదల గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర ఉపాధిని అందించడానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి అత్యవసరం అని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు..




**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలో మరోసారి పెద్ద సంఖ్యలో అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇటీవలే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేసిన కాంగ్రెస్ సర్కార్ తాజాగా మున్సిపల్ కమిషనర్లకు ప్రమోషన్లు ఇవ్వడంతోపాటు స్థానచలనం కల్పించింది. ఒకేసారి 129 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ మున్సిపల్ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవి ఆదేశాలు జారీచేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని వెల్లడించారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న టీ రాజేశ్వర్‌ను మహబూబాబాద్ కమినషర్‌గా బదిలీచేశారు.

# ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకే ఫోన్ ట్యాపింగ్..

**హైదరాబాద్-నవభూమి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్ రెడ్డి వాంగ్మూలాలను మంగళవారం సిట్ అధికారులు నమోదు చేశారు. 2023 నవంబర్ ఎన్నికల సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిద్దరి ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. ఇప్పటి వరకు 4వేల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు కనుక్కున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈటల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి బాధితుడిని తనేనంటూ ఈటల ఆరోపించారు. తన కుటుంబ సభ్యులు, డ్రైవర్లు, గన్‌మెన్‌లు ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికతో పాటు అంతకుముందు, తర్వాత కూడా ఫోన్ ట్యాపింగ్‌కి గురైనట్లు సిట్ గుర్తించింది. అలాగే.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సిట్ అధికారులకి ఫిర్యాదు చేశారు. 2020 నుంచి 2024 వరకు తన ఫోన్ సంభాషణలను రహస్యంగా తెలుసుకున్నారని ఫిర్యాదులో మాధవరం కృష్ణారావు తెలిపారు. కుట్ర పూరితంగా కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేసినట్లు సిట్‌కి తెలంగాణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెజండ్ల కిషోర్ బాబు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలను సిట్ అధికారులకి కిషోర్ బాబు ఇచ్చారు.ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన నడుస్తోందని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అధికారులందరూ కేసీఆర్‌కు తొత్తులుగా వ్యవహరించారని ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు నిబంధనలు అతిక్రమించి కేసీఆర్ కోసం పనిచేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వలో అన్ని రంగాల్లోని ప్రముఖల ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ హక్కును ఆటంకం కలిగించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. సంఘవిద్రోహ శక్తులవి కాకుండా నాయకులు ఫోన్లను కేసీఆర్ ప్రభుత్వం ట్యాపింగ్ చేయడం దారుణమని ధ్వజమెత్తారు ఎంపీ ఈటల రాజేందర్.

# జీడిమెట్ల మదర్ మర్డర్ కేసు.. మృతురాలు చాకలి ఐలమ్మ మునిమనవరాలు



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాదజీడిమెట్లలో దారుణ ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. కన్నకూతురే ప్రియుడితో కలిసి తల్లిని కిరాతకంగా హత్య చేసింది. తల్లి తమ ప్రేమకు అడ్డొస్తుందని భావించిన పదో తరగతి చదువుతున్న బాలిక (16) ప్రియుడు, ఆమె సోదరుడితో కలిసి ఆమెను దారుణంగా హతమార్చింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మృతురాలి అక్క కీలక విషయాలు వెల్లడించారు. ఐదు రోజుల క్రితమే బాలిక ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని ఆ సమయంలో కేసు నమోదైనట్లు చెప్పింది. హత్యకు సంబంధించిన వివరాలు ఆమె మాటల్లోనే..

'నా చెల్లి అంజలి షాపూర్ కళావతి నగర్‌లో గత 15 ఏళ్లుగా ఉంటోంది. కళా సారథిలో జాబ్ చేస్తుంది. చాకలి ఐలమ్మ మునిమనమరాలు. నా చెల్లి అందరితో మంచిగ ఉంటుది. ఆమెకు ఇద్దరు ఆడ పిల్లలు. పెద్దమ్మాయి పదో తరగతి చదువుతోంది. ఇటీవల ఇన్‌స్ట్రాలో నల్గొండకు చెందిన శివ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. అతర్వాత ఇద్దరూ ప్రేమించుకున్నట్లు తెలిసింది. చదువుకునే వయసులో ప్రేమ వద్దని నా చెల్లి చెప్పింది. దీంతో పెద్దమ్మాయి తల్లిపై కోపం పెంచుకుంది. ఐదు రోజుల క్రితం ఇంట్లో నుంచి శివతో కలిసి పారిపోయింది. మేం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినంపోలీసులు ఇద్దరిని పట్టుకొచ్చిన్రు. అమ్మాయికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపిన్రు. వాడ్ని స్టేషన్‌లోనే ఉంచమని మేం కోరాం. కానీ పోలీసులు ఆ తర్వాత వాడ్ని విడిచిపెట్టినట్లు తెలిసింది. నిన్న సాయంత్రం శివకు ఫోన్ చేసి రమ్మని చెప్పింది. దీంతో వాడు నల్గొండ నుంచి వచ్చిండు. ఆ తర్వాత ఇవాళ ఉదయం ఉంట్లో అంజలి పూజ చేస్తుండటాన్ని అదునుగా చూసి వాడికి ఫోన్ చేసి ఇంటికి పిలిచింది. పూజ చేస్తున్న సమయంలోనే బిడ్డ చున్నీతోనే తలకు చుట్టి గుద్దిన్రు. ఆ తర్వాత అక్కడి నుంచి వాడు వెళ్లిపోయిండు. కొన ఊపిరితోనే నా చెల్లె కొట్టుకుంటుంటే.. వాడ్ని మళ్లీ పిలలిచిందంట. మా అమ్మ చచ్చిపోలేదు.. వచ్చి చంపేయ్ ఆ తర్వాత మనం వెళ్లిపోదాం అని పిలిచిందట.ఆ తర్వాత వాడు మళ్లీ వచ్చి సుత్తెతోని ముక్కు, తల మీద గట్టిగా కొట్టిండు. వాని తమ్ముడు గొంతు కోసి అక్కడి నుంచి వెళ్లిపోయిన్రు. నా చిన్న బిడ్డను బయటకు పంపించి ఈ దారుణానికి పాల్పడ్డరు. 8 నెలల నుంచి ప్లాన్ చేసిందట. మాకు న్యాయం చేయాలి.' అంటూ అంజలి అక్క రోధించారు. కాగా, హత్యకు పాల్పడిన బాలికను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇద్దరు యువకులు పరారీలో ఉండగా.. వారి కోసం గాలిస్తున్నట్లు తెలిసింది.

# హౌసింగ్ బోర్డు స్థలాల వేలం



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ రంగంలో దూసుకెళ్తోంది. కొన్ని ప్రాంతాల్లో అయితే గజం ధర 2 లక్షలకు పైగానే పలుకుతోంది. ఇటీవల కూకట్‌పల్లిలో హౌసింగ్ బోర్డు స్థలాలు వేలం వేయగా.. రికార్డు స్థాయిలో గజం రూ.2.98 లక్షలు పలికిన సంగతి తెలిసిందే. తాజాగా గచ్చిబౌలిలోనూ గజం ధర రికార్డు స్థాయికి అమ్ముడయింది. గచ్చిబౌలిలోని హౌసింగ్ బోర్డు స్థలాలను సోమవారం (జూన్ 23) విక్రయానికి పెట్టారు. వేలంలో ఓ కమర్షియల్ స్థలం గజం భూమి రూ.2.22 లక్షలు పలికి రికార్డు సృష్టించింది. ఈ వేలంలో మొత్తం 53 మంది పోటీదారులు పాల్గొన్నారు.గచ్చిబౌలిలో వేలం వేసిన 4 స్థలాలూ అమ్ముడుపోయాయి. ముఖ్యంగా కుక్కలపార్కును ఆనుకుని ఉన్న 1,487 చదరపు గజాల స్థలం భారీ ధరకు అమ్ముడుపోయింది. దీనికి మొదట గజానికి రూ.1.20 లక్షలు కనీస ధరగా నిర్ణయించగా.. వేలంలో ఏకంగా గజం రూ.2.22 లక్షల చొప్పున మొత్తం రూ.33 కోట్ల ధర దక్కించుకుంది. ఇది హైదరాబాద్‌లో వాణిజ్య భూముల డిమాండ్‌ను స్పష్టం చేస్తోంది. గచ్చిబౌలితో పాటు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, చింతల్‌లో ఎంజీఐకి చెందిన 10 స్థలాలను వేలం వేయగా వాటిలో 3 అమ్ముడుపోయాయి. వీటి ద్వారా సుమారు రూ.8.11 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. బాచుపల్లిలో 8 ప్లాట్లను వేలం వేయగా 4 అమ్ముడుపోయాయి. ఇక్కడ బీ-1 బ్లాక్‌లోని ఎఫ్17 ప్లాటు అత్యధికంగా రూ.18.21 లక్షల ధర పలికింది. ఈ వేలం ప్రక్రియ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి మొత్తం రూ.65 కోట్ల ఆదాయం సమకూరినట్లు హౌసింగ్ బోర్డు కమిషనర్ గౌతమ్ తెలిపారు. ఇందులో గచ్చిబౌలిలోని భూముల ద్వారానే అత్యధికంగా రూ.55.56 కోట్లు రావడం గమనార్హం.కూకట్‌పల్లిలో హౌసింగ్‌బోర్డు స్థలాలను 10 రోజుల క్రితం వేలం వేశారు. పశ్చిమ డివిజన్ హౌసింగ్‌బోర్డు అధికారులు నిర్వహించిన ఈ వేలంలో ఏకంగా రూ.141.36 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. కేపీహెచ్‌బీ- హైటెక్ సిటీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలకు మార్కెట్‌లో భారీ డిమాండ్ ఏర్పడింది. ఏడో ఫేజ్‌లోని నాలుగు వరుస స్థలాలకు గజానికి రూ.2 లక్షలకు పైగా ధర పలికింది. ఎంఐజీ ప్లాట్‌కు అత్యధికంగా గజానికి రూ.2.98 లక్షలు పలికాయి.ఈ సరికొత్త ధరలు హైదరాబాద్‌లోని స్థిరాస్తి మార్కెట్ బలంగా ఉందని, ముఖ్యంగా గచ్చిబౌలి వంటి ఐటీ, వాణిజ్య కేంద్రాలకు సమీపంలో ఉన్న ప్రాంతాలకు అధిక డిమాండ్ ఉందని స్పష్టం చేస్తున్నాయి. ఇది ప్రభుత్వ ఆదాయానికి కూడా గణనీయంగా దోహదపడింది.

# యుద్ధం ముగిసింది!

**(1వపేజీ తరువాయి)** దేశాలు ఒకరితర్వాత ఒకరు ఈ మేరకు ప్రకటనలు విడుదల చేశాయి. దీంతో.. హోర్ముజ్ మూసివేత టెన్షన్ కూడా పోయింది. వాస్తవానికి హర్ముజ్ జలసంధి మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసిందనే వార్తలు టెన్షన్ పెట్టాయి. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. ఫలితంగా... ప్రధానంగా చమురు దిగుమతులపై ఆధారపడే భారత్ కు ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే తాజాగా యుద్ధం ఆగడంతో.. ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ట్రంప్ సీజ్ ఫైర్ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు పశ్చిమాసియాలో యుద్ధం ముగిసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన దేశీయ మార్కెట్లకు ఉత్సాహాన్నిచ్చింది. దీంతో... మంగళవారం నాటి ట్రేడింగ్ ను సూచీలు భారీ లాభాలతో ప్రారంభించాయి. ఇందులో భాగంగా... సెన్సెక్స్ ఏకంగా 900 పాయింట్లకు పైగా ఎగబాకగా.. నిఫ్టీ 25,200 మార్క్ దాటి ట్రేడ్ అవుతోంది. ఇదే సమయంలో.. డాలర్ తో రూపాయి మారకం విలువ 68 పైసలు పెరిగి 86.10గా ట్రేడ్ అవుతోండగా... సుమారు అన్నిరంగాల సూచీలు రాణిస్తున్నాయి. ఇందులో భాగంగా.. ఆటో, ఎఫ్.ఎం.సీ.జీ, బ్యాంకింగ్, ఐటి రంగాల సూచీలు ఒక శాతానికి పైగా పెరిగాయి.

ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు గంటల్లోనే తూట్లు.. మళ్లీ క్షిపణుల మోత!

పశ్చిమాసియాలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలకు తెరదించుతూ కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గంటల్లోనే ఉల్లంఘనకు గురైంది. ఒప్పందం అమల్లోకి వచ్చిన రెండు గంటలకే ఇరాన్ తమపై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసిందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ చర్యకు గట్టిగా బదులిస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది.

ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్దిసేపటికే ఇరాన్ నుంచి రెండు బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్ గగనతలంలోకి దూసుకువచ్చాయి. ఈ నేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సైరన్‌లు మోగించారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు.

ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గీత దాటితే వేటే..!

**(1వపేజీ తరువాయి)**మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**పదేళ్లు అధికారం మనదే...**

గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడెదుల్లాలాగా పనిచేయాలని సూచించారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని అభివర్ణించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**నేతలు కలిసి పని చేయాలి..**మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయని చెప్పారు. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని ఉద్ఘాటించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీల వంటి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసుకోవాలని ఆదేశించారు. పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. మన ప్రభుత్వం చాలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఉద్ఘాటించారు. అనేక సామాజిక అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేశారు.

# మౌలిక వసతుల కోసం మరోసారి భూసమీకరణ

**(1వపేజీ తరువాయి)**కేబినెట్ మీటింగ్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ప్రధానంగా అమరావతిలో మౌలిక వసతుల కొసం మరోసారి భూసమీకరణ చేయాలని నిర్ణయించారు. ఈ విషయాలను మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఇందులో భాగంగా.. ఎన్.జీ.టీ, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జలవనరులను రక్షిస్తామని తెలిపారు. ఇదే సమయంలో... అసైన్డ్, దేవాదాయ, లంక భూములపై జాయింట్ కలెక్టర్ తో దర్యాప్తు చేయిస్తామని చెప్పిన పార్థసారథి... సర్వే సమయంలో సరిహద్దుల వద్ద సమస్యలు రాకుండా చూస్తామని అన్నారు. స్థానిక రైతులకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామని తెలిపారు. ప్రధానంగా.. గతంలో పునాదులు పూర్తయిన భవనాలను ముందుగా పూర్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా... స్పోర్ట్స్ కోటాలో టెన్నిస్ ప్లేయర్ సాకేత్ సాయికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇవ్వాలని ఏపీ మంత్రివర్గం నిర్ణయించింది. సందర్భంగా కేబినెట్ తీసుకున్న మరిన్ని నిర్ణయాలు ఈ విధంగా ఉన్నాయి! లి పురపాలకశాఖలో 40 బిల్డింగ్ ఇన్ స్ట్రక్టర్ల పోస్టుల అప్ గ్రేడ్ కు ఆమోదం తెలిపింది. లి మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటు తిరుపతి జిల్లా వడమాలపేటలో 12.07 ఎకరాలను పర్యాటకశాఖకు బదిలీ పర్యాటక ప్రాంతం గండికోట వద్ద రిసార్టు ఏర్పాటు కోసం 50 ఎకరాలు కేటాయింపు శ్రీశైలం డ్యామ్, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ సేఫ్టీ పనుల కోసం రూ.350 కోట్ల నిధుల విడుదల. రాష్ట్రంలో 4687 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కోసం రూ.273.17 కోట్లు మంజూరుకు అనుమతులు.

# మాజీ సీఎం జగన్‌పై కేసు

**(1వపేజీ తరువాయి)**జిల్లాకు చెందిన కీలక నేతలు పేర్నినాని, కొడాలి నాని, తలశిల రఘురాంతో పాటు జగన్‌పై గతంలోనే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లోనే కేసు నమోదు అయ్యింది. ఇప్పుడు నాలుగు నెలల తర్వాత అందుబాటులో ఉన్న నేతలకు నోటీసులు జారీ చేశారు. పిలిచినప్పుడు నల్లపాడు స్టేషన్‌కు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు.కాగా.. మిర్చి రైతులను పరామర్శించేందుకు గత ఫిబ్రవరి 19న గుంటూరులోని మిర్చియార్డుకు వచ్చారు వైఎస్ జగన్. ఆ సమయంలో గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని పెద్ద సంఖ్యలో ర్యాలీలు, పరామర్శకు అనుమతి లేదని పోలీసులు ముందుగానే చెప్పారు. అయినప్పటికీ... జగన్, వైసీపీ నేతలతో కలిసి భారీగా మిర్చియార్డుకు వచ్చి నానా హంగామా సృష్టించారు. మిర్చి బస్తాలను ధ్వంసం చేశారు. అంతేకాకుండా కొన్ని మిర్చి బస్తాలను అపహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 19న తొమ్మిది మందిపై కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు.. వారికి నోటీసులు పంపిస్తున్నారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు రావాలని, తమకు చెప్పకుండా ఊరు వదిలి, దేశం వదిలి పోవొద్దని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. వైసీపీ నేతలకు నోటీసులు ఇస్తున్న పోలీసులు జగన్‌కు నోటీసులు ఇస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది.గతంలో నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో రఘురామకృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి జగన్‌పై కేసు నమోదు చేసి ఏడాది దాటింది. ఇంత వరకు ఆయనకు నోటీసులు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు నెలల క్రితం మిర్చి యార్డులో ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించి యార్డులో హంగామా సృష్టించిన కేసులో వైసీపీ నేతలకు నోటీసులు ఇవ్వడం మొదలు పెట్టారు. మరి జగన్‌కు నోటీసులు ఇవ్వడంపై ఉత్కంఠ నెలకొంది.

# భారత్‌లోనే బ్లాక్‌బాక్స్

**(1వపేజీ తరువాయి)**మేంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 270 మంది వరకూ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ప్రమాదం జరిగిన దాదాపు 27 గంటల తర్వాత ఈ బ్లాక్‌బాక్సును విమానం కూలిన బిల్డింగ్‌పై గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు ఈ బ్లాక్ బాక్స్ చాలా కీలకం. అయితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు వార్తలు వచ్చాయి. దాన్ని విశ్లేషించేందుకు విదేశాలకు పంపుతున్నట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి.సాధారణంగా విమానం తోక భాగంలో బ్లాక్‌బాక్స్‌ను అమర్చుతారు. ప్రమాదాల్లో పేలుడు ద్వారా ఉత్పన్నమయ్యే మంటల తట్టుకునేలా, 1100 డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద గంటపాటు ఉన్నా ధ్వంసం కాకుండా వీటిని రూపొందిస్తారు. ప్రమాదానికి గల కారణం, ప్రమాదానికి ముందు ఏం జరిగింది.. తదితర సమాచారం అంతా ఈ బ్లాక్ బాక్సులో నిక్షిప్తమై ఉంటుంది. ఈ సమాచారం ద్వారా ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తారు. భవిష్యత్తు ప్రమాదాలను నిరోధించడానికి కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే, ఎయిర్ ఇండియా విమానం కూలిన అనంతరం 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం ధాటికి బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

# సానుభూతిపైనే ఆశలు

**(1వపేజీ తరువాయి)**సానుభూతితో గెలవొచ్చని బీఆర్ఎస్ భావించింది. కానీ, అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ విజయం సాధించారు. అందుకనే.. జూబ్లీహిల్స్ లోనూ సానుభూతి వర్కవుట్ అవుతుందా? ఉప ఎన్నికలో ఎవరికి ఓటు వేస్తారు? తదితర ప్రశ్నలతో సర్వే చేస్తోంది. ఇది రహస్యంగా చేస్తోందని సమాచారం. అసలే మరో సిట్టింగ్ స్థానంలో కూడా ఓడిపోతే పార్టీపై తీవ్ర ప్రభావం పడుతుందని బీఆర్ఎస్ నాయకత్వం ఆందోళన చెందుతోంది. జూబ్లీహిల్స్ లో ఎలాగైనా గెలిచి.. వచ్చే మూడేళ్లలో జరిగే ఎన్నికలకు తాము బలంగా ఉన్నామన్న సంకేతాలు పంపాలని చూస్తోంది. ఇక రహస్య సర్వేలో ఉప ఎన్నికలో మీరు ఎవరికి ఓటు వేస్తారు? మాగంటి గోపీనాథ్ భార్య సునీతను నిలిపితే గెలుస్తారా? సానుభూతి ఓట్లు పడతాయా? అన్న వివరాలు సేకరిస్తోంది. ఈ సర్వే నివేదిక ద్వారానే బీఆర్ఎస్ ముందకెళ్లేందుకు సిద్ధం అవుతోందని చెబుతున్నారు. కాగా, అధిష్ఠానం సర్వే ద్వారా ముందుకెళ్తోంటే.. బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్నవారు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు.

# పెరుగనున్న రైలు టికెట్ ఛార్జీలు

**(1వపేజీ తరువాయి)**గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలకు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదని తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటర్‌కు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జూలై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదేరోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లో కూడా ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు చెప్పాయి.



## అప్పులపై యువత అనాసక్తి



**ముంబై- నవభూమి:**అప్పు చేసి పప్పు కూడు తినొద్దనే సామెతను దేశ యువతరం క్రమంగా వంట పట్టించుకుంటోంది. గతంలోలా ఎడాపెడా అప్పులు చేసి, అవసరం ఉన్నా లేకపోయినా ఏదో ఒకటి కొనేందుకు పెద్దగా ఇష్టపడడం లేదు. ఉన్న నాలుగు రాళ్లను ఏదోలా పొదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తోంది. తప్పనిసరి అది కూడా స్థిర, చరాస్తుల కల్పనకు తప్ప అప్పులు చేసేందుకు ఇష్టపడడం లేదు. జేబులో రెండు మూడు క్రెడిట్ కార్డులున్నా 'పొదుపు' మంత్రం పాటిస్తున్నారు. దీంతో 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో 12 శాతంగా ఉన్న రిటైల్ రుణాల వృద్ధిరేటు 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఐదు శాతానికి పడిపోయినట్టు ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఒక నివేదికలో వెల్లడించింది. కన్స్యూమర్ డ్యూరబుల్ రుణాలు, క్రెడిట్ కార్డు రుణాలు తగ్గిపోవడం ఇందుకు ప్రధాన కారణం. యువత ముఖ్యంగా పట్టణ, మెట్రో నగరాల్లో ఉంటున్న 35 ఏళ్ల లోపు వయస్కులు అప్పులు చేసేందుకు పెద్దగా ఇష్టపడడం లేదు. ఎగవేతల భయం ఎక్కువగా ఉండే హామీలేని రుణాలపై 2023 చివర్లో ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు కూడా ఇందుకు కారణమని ట్రాన్స్‌యూనియల్ సిబిల్ తెలిపింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్
బుధవారం
25 । జూన్ । 2025

## స్వేచ్ఛకు సరిహద్దులు

భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది ప్రజాస్వామ్యంలో మూలస్థంభం. కానీ అది పరిమితుల నుండి విముక్తి కాదు. వ్యక్తిగత అభిప్రాయాలు వ్యక్తిగత బాధ్యతతో కూడినవే. ఏదైనా విద్యాసంస్థ, సంస్థ ఒక వ్యక్తి వ్యాఖ్యలకి మద్దతివ్వాలన్నదే తప్పుదారి. స్వేచ్ఛ పేరుతో వ్యక్తిగత స్వేచ్ఛను సంస్థలపై మోపడం వల్లే నిజమైన అభిప్రాయ స్వాతంత్ర్యానికి అపఖ్యాతి తెచ్చే పరిస్థితులు వస్తున్నాయి.విమర్శకు, విశ్లేషణకు, తాత్విక ప్రశ్నలకు చోటుండాలి. కానీ అవి సమాజంలో భిన్నతను మోసుకొచ్చే విధంగా ఉండాలి. బహుళ భావనలను గౌరవించాలన్నదే స్వేచ్ఛ తాత్త్వికత. మరి బాధ్యతను తోడు పెట్టని స్వేచ్ఛ అది స్వేచ్ఛ కాదుగందరగోళం.భావ ప్రకటనా స్వేచ్ఛకు సంబంధించి నిత్యం వాదనలూ, విమర్శలూ ఉద్భృతమవుతున్న ఈ కాలంలో, విద్యాసంస్థల పరిధిలో ఈ హక్కు ఎలా పరిగణించాలి? స్వేచ్ఛ ఎంతవరకూ సాగాలి? దానికి సరిహద్దులు ఎక్కడ? ఒకరు చెప్పిన మాటలకి ఒక సంస్థ ఎంతవరకూ నిలబెట్టుకోవాలి? ఇవన్నీ మౌలికంగా ఎదురయ్యే ప్రశ్నలు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం భావ ప్రకటనా స్వేచ్ఛ పౌరులకు హామీ ఇవ్వబడిన హక్కు. ఇది ప్రసంగం, రచన, ముద్రణ, దృశ్య రూపాల్లో వ్యక్తీకరణకు మార్గం. అయితే ఇదే రాజ్యాంగం, అదే న్యాయవ్యవస్థ "ఈ హక్కు పరిమితి లేని స్వేచ్ఛ కాదు" అని ఎన్నో సందర్భాల్లో స్పష్టం చేసింది. దేశ భద్రత, ప్రజా శాంతి, నైతిక విలువలు, పరస్పర గౌరవం వంటి అంశాల పరిరక్షణ కోసమే ఈ పరిమితులు అవసరం.ప్రతి వ్యక్తికీ ఆలోచన స్వేచ్ఛ ఉంటుంది, కానీ దానిని వ్యక్తీకరించే సందర్భంలో అతను హక్కుతో పాటు బాధ్యతను కూడా మోయాలి. ఒక వ్యక్తి తన వ్యక్తిగత హక్కుగా భావించిన ఏ ప్రకటన వల్ల సున్నితమైన మత, జాతీయ, సామాజిక అంశాలపై దుష్ప్రభావం వస్తే దానికి అతనికి బాధ్యత ఉండాలి. కానీ, ఆ వ్యక్తి పనిచేస్తున్న సంస్థ, విశ్వవిద్యాలయం, సంస్థాగతంగా అతని పక్షం వహించలేను. అది స్వేచ్ఛను సమర్థించనందు వల్ల సంస్థను నిందించడం సరైంది కాదు.అశోకా విశ్వవిద్యాలయం వంటి సంస్థలు బహుళ అభిప్రాయాలకు వేదికలుగా ఎదుగుతున్నాయి. కానీ, అలాంటి వేదికలమీద వ్యక్తిగత వ్యాఖ్యానాల వల్ల కలిగే ప్రతికూలతలను ఆ సంస్థలు ఎలా ఎదుర్కోవాలో తేల్చుకునే క్రమంలో, వాటి వ్యవస్థాపకులు, పాలకవర్గాలు వ్యవహరించిన తీరు వేరే చర్చ. కానీ, 'ఒక వ్యక్తి వ్యాఖ్యానానికి విద్యాసంస్థ ఎందుకు మద్దతివ్వలేదన్న' కోణం నుంచి మాత్రమే చూస్తే, అది తేడా దారిచూపిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా వ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి హృదయధ్వని. కానీ అదే స్వేచ్ఛ, ఒక సమాజపు పతిష్ఠతను దెబ్బతీసే దిశలో ప్రయాణిస్తే, అదికూడా సమస్య. తార్కిక విమర్శ సరే, కానీ వ్యక్తిగత స్వేచ్ఛ అనే చాటుమాటన ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సామాజికంగా సమర్థించదగినది కాదు.అంతిమంగా, స్వేచ్ఛ వ్యక్తిగతమైనది. బాధ్యత కూడా అంతే. వ్యక్తిగత స్వేచ్ఛ ప్రయోగించినవాడి మాటలకు సంస్థలు మద్దతివ్వాలని నిర్బంధించడం అది అభిప్రాయ స్వేచ్ఛ కాదు, సంస్థలపై బాధ్యతలు మోపే దండయాత్ర.

అందుకే, 'వ్యక్తి' చేసే వ్యాఖ్యలు తన స్వంతం అన్న స్పష్టత మీడియా గుంపులు పాటించాల్సిన విధానంగా ఏర్పడింది. ఇదే తరహాలో, విద్యాసంస్థలు కూడా ం హక్కులు సమర్థిస్తాయి కానీ, ఉల్లంఘనలకు కవరింగ్ ఇవ్వలేవు. విద్యాసంస్థలు భావ ప్రకటనా స్వేచ్ఛకు అవరోధం కాదు. కానీ ఆ స్వేచ్ఛను వ్యక్తిగతంగా ఒప్పుకోవాలని మాత్రమే కోరుతాయి.ఒక వ్యక్తి భావ ప్రకటనకు సంస్థ బాధ్యత వహించదు. అదే ఈ వ్యాసానికి ప్రధాన సారాంశం.

తెలంగాణ, ఢిల్లీ, మహారాష్ట్రల్లోని ప్రముఖ లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలుహైదరాబాద్ విశ్వవిద్యాలయం, జెఎన్‌యూ, టాటా ఇనిస్టిట్యూట్ వంటి సంస్థలు, తాజాగా అశోక విశ్వవిద్యాలయయవిద్యార్థుల ఆలోచనలకు వేదికలు అయ్యాయి. కానీ ఇటీవలి 'ఆపరేషన్ సిందూర్' కేసులో వ్యక్తిగత వ్యాఖ్యలపై ఆ విశ్వవిద్యాలయ స్థాపకుల్లో ఒకరైన సంజీవ్ బిక్‌చందాని స్పందించిన తీరుపై ప్రొఫెసర్ యాదవ్ ప్రశ్నించారు.

అటువంటి స్వేచ్ఛ సంపూర్ణమైనది కాదని, జాతీయ భద్రత, ఇతర చట్టబద్ధమైన ప్రయోజనాల కోసం సహేతుకమైన పరిమితులకు లోబడి ఉంటుందని కూడా సూచితమైంది. దీనిని సుప్రీంకోర్టు, హైకోర్టులు పునరుద్ఘాటించాయి. దేశం ఐక్యత, సమగ్రతను కాపాడటానికి లేదా దేశ భద్రతను కాపాడటానికి లేదా సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి కూడా ఆంక్షలు విధించవచ్చు. ఇంకా, నైతిక ప్రమాణాలు, మర్యాదలను కాపాడటానికి ఈ స్వేచ్ఛపై పరిమితులు ఉండవచ్చు. పరిమితులతో వచ్చే వ్యక్తీకరణ స్వేచ్ఛ అనేది ఒక 'వ్యక్తి' ప్రాథమిక హక్కు. భావ ప్రకటనా స్వేచ్ఛపై పరిమితులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తే 'వ్యక్తి' బాధ్యత వహిస్తాడు, కానీ సంస్థ బాధ్యత వహించదు. అతను భావ ప్రకటనా స్వేచ్ఛపై విధించిన పరిమితిని దాటినా, సంస్థ వ్యక్తికి మద్దతు ఇవ్వాలని ఆశించడం సమర్థించలేం. సంస్థలు ఒక వ్యక్తితో కాకుండా వ్యక్తుల సమూహం రూపొందుతాయి. వ్యక్తులు వారి వాక్/రచన స్వేచ్ఛను వ్యక్తపరిచేటప్పుడు, స్వేచ్ఛ పరిమితుల్లో ఉంటే విద్యాసంస్థలు ఎక్కువగా అనుకూలంగా ఉంటాయి. విద్యార్థులు/అధ్యాపకులు వ్యక్తపరిచే స్వేచ్ఛను వ్యక్తిగతంగా చూడాలి, విద్యా సంస్థలు బాధ్యత వహించలేవు.వ్యాసం/ప్రదర్శనలో వ్యక్తీకరించబడిన అభిప్రాయాలు వ్యక్తిగతమైనవని, సంస్థ బాధ్యత వహించదని వార్తాపత్రికలు, టెలివిజన్ ఛానెళ్లు, ఇతర మీడియా నిరాకరణలను మనం చూస్తున్నాం. అదేవిధంగా, స్వేచ్ఛను దాని పరిమితుల్లో ఉపయోగించనప్పుడు అధ్యాపకులను లేదా విద్యార్థులను విద్యాసంస్థలు కూడా రక్షించలేవు.

# ప్రాణాలపై పాలకుల నిర్లక్ష్యం



ఒక వైపు అభివృద్ధి, వృద్ధిరేటు, కొత్త విమానాశ్రయాలు, రైళ్ల వేగవంతత వంటి ముద్రలుబీ మరొకవైపు అడుగడుగునా శోకాలను మిగిలించే ప్రమాదాలు. -171 ప్రమాదం మనకు గుర్తు చేస్తోంది - ఎయిర్ ఇండియా వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను నడపడం వ్యాపార ప్రక్రియ కాదని, అది వేలాది ప్రాణాలతో ముడిపడి ఉన్న బాధ్యతా వ్యవహారం అని. డీజీసీఏలో 53% ఖాళీలు, 35% ఖాళీలు... ఈ సంఖ్యలు లెక్కలకే కాదు, ప్రాణాల కోసం బలిపశు వుల్లా మారుతున్న భారతీయుల నెవర్-ఎండింగ్ బాధను సూచిస్తున్నవి.ఇది ఏకఘటన కాదు. ఈ నెల జూన్‌లోనే అనేక మారణహోమాలు దేశవ్యాప్తంగా చోటుచేసుకున్నాయి: బెంగళూరులో %=జదీ% క్రికెట్ వేడుకల తొక్కిసలాట, ముంబ్రా రైలు ప్రమాదం, పూణే వంతెన కూలింపు, ఉత్తరాఖండ్ హెలికాప్టర్ కూలిపోతు ప్రమాదాలు. వీటన్నిటికీ ఒకే అంశం %-% నిర్లక్ష్యం, ప్రజల భద్రతపట్ల చులకన. పాలకులకి శోకసంద్రంలోకి జారిపోయిన కుటుంబాల బాధ కంటే మైక్ ముందు ప్రకటనలు, మీడియా ముందర హామీలే ముఖ్యం అయిపోయాయి.ఒక వంతెన కూలిపోతే, మరొకటి నిర్మించడానికే సంవత్సరాలు పడుతున్నాయ్. రైలు మార్గాల్లో వసతుల కోసం ప్రయాణికులు మొరపెట్టుకుంటే, అధికారుల స్పందన శూన్యం. విమాన ప్రమాదాలకు కారణాలు 'బ్లాక్ బాక్స్' చెప్పేదాకా సమాధానాలు లేవు, కానీ బాధ్యులపై చర్యలు మాత్రం ఎప్పటికీ రావు. ఆచరణలో లేని నియంత్రణ వ్యవస్థలు, జవాబుదారీతనానికి చల్లని వాతావరణం ఇవన్నీ మన రాజకీయ వ్యవస్థలో ముడిపడిన విషాద వాస్తవాలు.మోదీ ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యాన్ని ప్రకటించింది. కానీ అభివృద్ధి అనే మాట ప్రయాణికుల ప్రాణాలతో ముడిపడి ఉన్న భద్రతాపరమైన ప్రాథమిక అవసరాలకు సమాధానం ఇవ్వలేకపోతే, దాని విలువ ఏముంటుంది? ఓ వైపు పటిష్టమైన ప్రణాళికలు, మరోవైపు బాధ్యతను మరొకరిమీదకి తోసేసే సాంస్కృతిక వైఖరి.ఒక దేశంగా మనం ఈ విషాదాల నుండి పాఠాలు నేర్చుకుంటామా? లేదా మరో దుర్ఘటన వచ్చే వరకూ తలవంచి మౌనంగా ఉంటామా? బాధ్యతను ఓ ఆటగా మార్చిన వ్యవస్థలో ప్రాణాలు తక్కువ, ప్రకటనలు ఎక్కువ. ఇది మారాలి. ఇప్పటికైనా మారితేనే మానవీయ విలువలకు గౌరవం చెల్లించినట్టు.ఇంతలో ఎంత ఘోరం! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాలన విజయోత్సవాలను భారతీయ జనతా పార్టీ ఘనంగా జరుపుకుంటున్న వేళ దిగ్భ్రాంతికరమైన దుర్ఘటన పిడుగుపాటులా సంభవించింది. ఈ నెల రెండవ వారంలో ఆ భయానక విషాద విమాన ప్రమాదంలో దాదాపు 270 మంది చనిపోయారు (1996లో మన వాయుతలంలోనే పొరపాటున ఎదురెదురుగా ప్రయాణిస్తున్న రెండు విమానాలు ఢీకొన్న అనంతరం మన దేశంలోనే ప్రప్రథమంగా చోటుచేసుకున్న పౌర విమానయాన మహా ప్రమాదమిది). గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరం వెలుపల ఎయిర్ ఇండియా విమానం (ఫ్లైట్ 171) కూలిపోవడం దేశ ప్రజలను నిర్ఘాంతపరిచింది. ఆ ప్రమాద ప్రదేశం కేంద్ర ప్రభుత్వ అగ్ర నాయక ద్వయం రాష్ట్రం కావడంతో, ఆ విషాదం బహుశా మరింతగా హృదయవిదారకమయింది. దేశ పాలక పక్షంగా ఉన్న ఒక జాతీయ రాజకీయ పార్టీ ప్రస్థానంలోని ఒక సంతోషదాయక ఘట్టంలో పాల్గొనకపోవడమే కాకుండా ఆసేతు హిమాచలం సమస్త భారతీయులూ ఒకే మనసుతో, ఏక హృదయంతో దుఃఖగ్రస్తులయ్యారు.ఏఐ 171 కూలిపోవడానికి దారితీసిన కారణాలు ఏమిటి? పౌర విమానయాన 'నిపుణులు' టీవీ స్టూడియోలలో వివిధ సిద్ధాంతాలు ప్రతిపాదిస్తున్నారు. ఊహాగానాల ప్రాతిపదికన వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇవి తొందరపాటుతో కూడుకున్నవి కావచ్చుగానీ విమాన ప్రయాణాల భద్రతపై నిశిత చర్చలు పునః ప్రారంభమయ్యేందుకు ప్రేరణనిచ్చాయి. భారత్ పౌర విమానయాన సంస్థలు పాటిస్తున్న భద్రతా ప్రమాణాల రికార్డు అంతర్జాతీయ ప్రమాణాలకు (ఎటువంటి మినహాయింపు లేకుండా) అనుగుణంగా ఉన్నప్పటికీ ఆందోళనకు ఆస్కారమిస్తున్న కారణాలూ తగినన్ని ఉన్నాయి. వాణిజ్య విమానయాన తొలి రోజుల నుంచి ప్రతిష్ఠాత్మక చరిత్ర ఉండడమే కాకుండా ప్రయాణీకులకు పూర్తి సేవలను ప్రశస్తంగా అందించడంలో ఎయిర్ ఇండియా అప్పుడూ ఇప్పుడూ పెట్టింది పేరు. ఒక పౌర విమానయాన సంస్థను నిర్వహించడం ఒక ఉక్కు కర్మాగారాన్ని నడపడం లేదా వినియోగదారీ సరుకుల వ్యాపారం చేయడం కాదనే కఠిన వాస్తవాన్ని ఎయిర్ ఇండియా యజమాని అయిన సుప్రసిద్ధ టాటా గ్రూపు ఇంకా అర్థం చేసుకోవలసి ఉన్నది. విమానాల తయారీలో ప్రపంచ అగ్రగామి సంస్థ బోయింగ్ ఉత్పత్తుల నిర్మాణ దక్షత, నాణ్యతా ప్రమాణాలు మళ్లీ విమానయాన రంగ నిపుణుల నిశిత పరీక్షలకు లోనవుతున్నాయి. శీఘ్రగతిన విస్తరిస్తోన్న రంగంపై సంపూర్ణ పర్యవేక్షక, నియంత్రణ అధికారాలు ఉన్న పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (మోకా) పనితీరుపై మరొకసారి విమర్శలు వెల్లువెత్తుతున్నాయిబీ అహ్మదాబాద్ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్న అదానీ గ్రూప్ సైతం ఈ విమాన ప్రమాద కారణాలపై దర్యాప్తు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానాలివ్వవలసి ఉంది.ఈ సందర్భంగా ఒకటి రెండు వాస్తవాలను తప్పక ప్రస్తావించాలి : డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు మంజూరైన ఉద్యోగాలలో 53 శాతం ఖాళీగా ఉండగా, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీలో 35శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం నివేదిక ఒకటి గత మార్చిలో వెల్లడించింది. దేశ వ్యాప్తంగా 120 కొత్త నగరాలు, పట్టణాల మధ్య విమానయాన సదుపాయాలు కల్పించేందుకు మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక పథకం ఉడాన్ (ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్%-% ప్రాంతీయ సంధాయకత పథకం) బడ్జెట్‌లో 32 శాతం కోత విధించారు. గత పదేళ్లలో విమానాశ్రయాల సంఖ్య రెట్టింపు అయినప్పటికీ విమానయాన భద్రతా ప్రమాణాల నిర్వహణకు చేస్తున్న వ్యయం చాలా తక్కువగా ఉంటోంది. ఈ పరిస్థితి ఒక పెద్ద ప్రశ్నకు అనివార్యంగా తావిస్తోంది: ఏఐ 171 విమాన ప్రమాదంతో ప్రస్తావిత పరిస్థితులలో ఏదైనా మార్పు వచ్చేందుకు ఆస్కారమున్నదా? డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన అతి స్వల్ప వ్యవధిలోనే కూలిపోవడానికి దారితీసిన కారణాల ఆచూకీని బ్లాక్ బాక్స్, ఫ్లైట్ డేటా రికార్డర్ సమకూర్చవచ్చు. అయితే శక్తిమంతులైన వ్యక్తులతో ముడివడి ఉన్న ఈ ప్రమాద ఘటనపై దర్యాప్తు న్యాయంగా పారదర్శకంగా జరుగుతుందా?ఇది ఒక కీలక ప్రశ్నను అడిగేందుకు పురిగొల్పుతోంది: సంభవించిన దుర్ఘటనకు బాధ్యత ఎవరిదో నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ధారించే జవాబుదారీతనం ఏదైనా మన వ్యవస్థలో ఉన్నదా? ఇంకా పది రోజులు ఉన్న ఈ జూన్ నెలలో సంభవించిన దుర్ఘటనలను చూడండి:

జూన్ 4న ఐపీఎల్ టోర్నమెంట్ ముగిసిన మరుసటిరోజు బెంగళూరులో రాయల్ ఛాలెంజర్స్ విజయోత్సవ వేడుకల సందర్భంగా సంభవించిన తొక్కిసలాటలో 11 మంది క్రికెట్ అభిమానులు చనిపోయారు. మరెంతో మంది గాయపడ్డారు. స్టార్ క్రికెటర్లను అభినందించేందుకు వెల్లువెత్తిన అభిమానగణాలను అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. ఒక ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలోని క్రికెట్ జట్టు విజయోత్సవ వేడుకకు ప్రజల భద్రత కంటే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దురదృష్టకర ఘటనకు తన బాధ్యతను అంగీకరించిందా? లేదు. బెంగళూరు నగర పోలీస్ కమిషనర్‌ను సస్పెండ్ చేశారు. అయితే విజేతలైన క్రీడాకారులతో కలివిడిగా తిరిగిన రాజకీయవేత్తలలో ఏ ఒక్కరినీ ఆ ఘటనకు తప్పుపట్టనేలేదు.జూన్ 9న ముంబైకు సమీపంలో ఉన్న ముంబ్రాలో చోటుచేసుకున్న ఒక సబర్బన్ రైలు ప్రమాదంలో నలుగురు మరణించగా తొమ్మిది మంది గాయపడ్డారు. కిక్కిరిసిపోయిన రైలులో ఫుట్‌బోర్డ్‌లపై నుంచొని ప్రయాణిస్తున్నవారు ముంబ్రా వద్ద ఒక మలుపులో అదుపు కోల్పోయి పడిపోవడంతో ఆ విషాదం జరిగింది. ఈ దుర్ఘటనపై దర్యాప్తునకు సెంట్రల్ రైల్వే ఒక కమిటీ నేర్పాటు చేసింది. ముంబై మహానగర ప్రజారవాణా వ్యవస్థలోని అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్దకపోవడం వల్లే ఆ సంఘటన వాటిల్లిందన్నది స్పష్టం. రోజూ లక్షలాది ప్రజలు తమ నివాసాల నుంచి పని ప్రదేశాలకు రాకపోకలు సాగించే సబర్బన్ రైళ్లలో సమస్యల గురించి ప్రయాణీకుల సంఘాలు ఎంతగా మొరపెట్టుకున్నా పాలకులు పట్టించుకోవడమే లేదు.

# ఆదివాసీ గూడెంలను రక్షించుకుందాం!



మన ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు, పండగలు, కట్టుబాట్లు, ప్రకృతి పరిరక్షణ మన జీవితాలలో మిళితమై ముందుకు సాగుతున్నాయి. అంతేకాదు మన గూడెం మనకు జన్మనిచ్చింది, బ్రతుకు దెరువునిచ్చింది, సంస్కృతిని, విలువలను నేర్పింది. అమ్మ తర్వాత అమ్మ మన గూడెమే. ఉన్న ఊరు కన్నతల్లి అనే సామెత మన గూడానికి చక్కగా సరిపోతుంది. మన ఊరు అనే భావన వెయ్యి ఏనుగుల బలాన్ని మానసికంగా మనకు అందించినట్లుగా ఉంటుంది. ఇలాంటి సంతోషాన్ని ఎంత దానం వెచ్చించి అయినా కొనలేం. మన గ్రామ ఉమ్మడి సంస్కృతి విలువల విధానం మన కుటుంబాలను ప్రజలను, కాపాడుతుంది. మన పూర్వీకులు మనకు అడవిని, చెట్టును, పక్షిని, మనిషిని పూజించి కాపాడుకునే సంస్కృతి పరంపరను మనకు అందించే విధంగా ఏర్పరిచారు. ఇప్పటికీ అదే పద్ధతిని కొనసాగిస్తున్న ఈ ఆధునిక కాలంలో ఘనమైన మార్పులకు లోనై మనము మన జీవన విధానం ఈ విపత్కర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. కొన ఊపిరితో నేటి తరం ఆధునిక పోకడలతో నూతన పద్ధతులు నేర్చుకుని మన సంస్కృతిని మనం విచ్ఛిన్నం చేసే దుస్థితికి వచ్చాము అంటే మన మనుగడను మనమే కాలరాస్తున్న సందర్భం ప్రస్తుత వర్తమానంలో మన సంస్కృతి సంప్రదాయాలు చాలా పురాతనైనటువంటి మన ఊహకి కూడా అందనటువంటి కాలం నుండి మన గొప్ప సంస్కృతి పరంపర ఇప్పటివరకు ఆచరణలో కొనసాగింది. ఇది దరిదాపుగా కృతయుగం, త్రేతా యుగం, ద్వాపర యుగం, నుండి మొదలుకొని ఇప్పటి ఈ కలియుగంలో




కూడా మన సంస్కృతి సంప్రదాయాలు పరిటావిల్లుతున్నాయి అంటే ఎంతో పటిష్టమైన మానవ సంబంధాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన సంస్కృతి సాంప్రదాయాలు, పండుగలు, పెళ్లిళ్లు, వేల్పులు అన్నీ కూడా మనం గమనించవలసిన అవసరం ఉన్నది. పాశ్చాత్య పోకడలు మనం కూర్చున్న కొమ్మను నరుక్కున్న చందంగా విష సంస్కృతి మన గూడాలలో చొరబడ్డది. దీనిని తొలగించే బాధ్యత ఆదివాసీ ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా మన అందరిపైన ఉన్నది. మన ఉమ్మడి సంస్కృతికి మూల స్తంభాల అయినటువంటి పెద్ద మనుషులను పేరంటాలను గౌరవించే విధంగా ఇప్పుడున్నవంటే యువతలో మనం ప్రేరణను కలిగించవలసిన అవసరం ఉంది. దీనివలన భవిష్యత్తులో మన సమాజం ఎంతటి ప్రమాదంలో పడిపోతుందో వివరించాలి. ఇప్పటికే మద్యపానం ధూమపానం, గంజాయి వంటి వాటిని యువత జీవనశైలిలో ఓ ప్రత్యేక స్టేటస్ గా చూస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే గూడాలకు గుడాలు ఖాళీ కావడం ఖాయం. ఇవి మానవత్వం మాధుర్యాన్ని రుచి చూడకుండానే కర్కశమైన అంశాల మీద ప్రేరేపనలు కలిగిస్తూ తల్లిదండ్రులకు మరియు సమాజానికి నరకాన్ని చూపించే విధంగా తయారవుతున్నది.ఎంతో సున్నితంగా మసిలే మన గూడెం ఒకరు అంటే ఒకరికి ఎడ మొహం పెడ మొహంలా తయారు కావడానికి మూలం మన సంస్కృతి సంప్రదాయాలను మనం పాటించకపోవడం కారణంగా కనపడుతుంది. వీటిని పాటించిన వారు తమ జీవితాన్ని పరిపూర్ణ ఆనందంగానూ సంతోషంగానూ కష్ట సుఖాలలో ఐకమత్యంగా గ్రామాలను ముందుకు తీసుకువెళ్లిన సందర్భాన్ని పాత తరాల వారు ఎంతో ఆప్యాయతగా అనురాగంగా చెపుతున్న సందర్భం. వారి సూచనలను సలహాలను పాటించవలసిన అవసరం ఇప్పుడున్న సమాజం మీద ఉంది. ఒకప్పుడు తల్లిదండ్రులను ఎంతో జాగ్రత్తగా చూసే వాళ్ళు ఇప్పుడున్న సమాజంలో చాలామంది తమ బిడ్డలు వాళ్ళ అమ్మానాన్న చేతగాని వయసులో గాలికి వదిలేసి బిచ్చగాళ్ళగా, అనాధలుగా తయారు చేస్తున్నారు. అంటే ఇక్కడ మన పూర్వికుల పద్ధతులు సాంప్రదాయాలు అలవాట్లు విలువలు దిగజారి పోవడమే ఒక అంశంగా కనబడుతున్నాయి. ఎన్నో ఏళ్ల వేల చరిత్ర కలిగిన మన సంస్కృతి ఇప్పుడే గాడి తప్పుతుంది. ఇవాళ తాకిడిని తట్టుకొని నిలబడిన చరిత్రను అని గొప్పతనాన్ని వివరిస్తూ భవిష్యత్ తరాలకు అందించవలసిన బాధ్యత ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయుల పైన ఉన్నది. మన సంస్కృతి యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ అనాధలు బిచ్చగాళ్ళు లేని సమాజ నిర్మాణంలో మన వంతు పాత్రను ఇప్పుడు నిర్వహించవలసిన బాధ్యత ఉంది.ఇప్పుడు మనం కూడా ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన ముసుగు రాజకీయం దీనిలో చిక్కుకొని మన కుల కట్టుబాట్లను సాంప్రదాయాలను, సంస్కృతిని పండగలను అన్నీ కూడా రెండు ముక్కలు చేసుకొని ఒక సగభాగంలో కొంతమంది, ఇంకో సగభావంలో కొంతమంది ఉంటూ రాజకీయ పార్టీల కనుసన్నల్లో మన గూడెం చిక్కి శల్యమైపోతుంది. దీని యొక్క పర్యవసానం మన గూడెం జీవచ్ఛవంలా తయారయ్యే పరిస్థితి ఉంది. మానవ సంబంధాలు అన్నీ కూడా రాజకీయ సంబంధాలుగా మారిపోతున్నాయి. ఇది మన భవిష్యత్తుకు ఎంతో పెద్ద దెబ్బ. రాజకీయాన్ని మన ఊరు సంబంధాలను ఒకటిగా చూడకూడదనే విషయాన్ని మన ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలి. అందులో ఉండే నష్టాన్ని వివరించాలి. మన గ్రామాన్ని చైతన్య దిశగా తీసుకోవాల్సిన బాధ్యత చదువుకున్న యువత ఉద్యోగ ఉపాధ్యాయుల మరియు మేధావులపై అందరి పై ఉన్నది. మన సంస్కృతి నాశనమైతే మనపై ఆర్థిక భారం విపరీతంగా పడుతుంది. ఇప్పుడున్న జీవనశైలికి మన జీవనశైలిని పోల్చుకొని మనని మనం చిన్నపుచ్చుకోవాల్సిన అవసరం లేదు. ఎన్నో యూనివర్సిటీలు, ఎంతోమంది ప్రొఫెసర్లు, మేధావులు చెబుతున్నటువంటి అంశాలు ఈ నాగరిక సమాజానికి ఏమి అవసరము అవే మన సంస్కృతి సంప్రదాయాలుగా కొనసాగుతున్నాయని గొప్ప విషయాన్ని మనందరం తెలుసుకోవాలి. కాబట్టి ఇంత గొప్ప సంస్కృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నది. ముఖ్యంగా ప్రతి గూడెంలో ఒక ఆదివాసి ఉపాధ్యాయుడు, ఉద్యోగులు పనిచేస్తూ ఉంటాడు కాబట్టి సమాజానికి మనమే బాధ్యతను తెలియజేస్తూ మన సమాజాన్ని కాపాడుకునే ప్రయత్నం చేద్దాం.

రాజకీయ కుట్రలను, ఆర్థిక కుట్రలను, సాంస్కృతిక సంప్రదాయ లపై జరిగే నష్టాలను ఎదుర్కొందాం. తప్పును తప్పు, ఒప్పు ఒప్ప అని విలువలను పెంపొందించాలి. మా వర్గం వాడు మా ఊరు వాడు అని మానవ నీతి నిజాయితీని పనంగా పెట్టి సామాజిక న్యాయాన్ని కూని చేయకుండా చూడాలి. ముఖ్యంగా డీజే సంస్కృతి, మద్యపాన సంస్కృతి ఆచార వ్యవహార కట్టుబాట్లను నాశనం చేస్తున్నది. వీటిని ఎలా దూరం పెట్టాలో మన గ్రామ గ్రామా న చర్చ జరిపి మన సంప్రదాయాలకు రక్షణకు నడుము కావాల్సి ఉంది. దీనిలో మన సమాజంలో మనందరం పాలుపంచుకుందాం...

**మైపతి సంతోష్ కుమార్,**
**వనవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా**

భక్తి

## ఆ అద్భుతాన్ని అనుభూతి చెందుదాం




'యోగా' అంటే 'మీ శరీరాన్ని ఎలా వంచాలి? లేదా శ్వాసను ఎలా బిగబట్టాలి?' అనే దాని గురించి కాదు. ఇది మొత్తం మానవ వ్యవస్థను అర్థం చేసుకొనే విజ్ఞాన శాస్త్రం. 'యోగ' అనే పదానికి అర్థం ఐక్యత. ఐక్యత అంటే 'మీరు' అనే దానిలోంచి విశ్వజనీనతను అనుభూతి చెందడం. ఉదాహరణకు... ఈ అస్తిత్వం అంతా వివిధ రూపాల్లో వ్యక్తమవుతున్న ఒకే శక్తి అని ఆధునిక విజ్ఞాన శాస్త్రం నిరూపించింది. ఈ శాస్త్రీయ వాస్తవం మీకు జీవన వాస్తవంగా మారితే... అంటే మీరు ప్రతిదాన్నీ ఒకటిగా అనుభూతి చెందడం ప్రారంభిస్తే... మీరు యోగాలో ఉన్నట్టే.మీలోపల ఏం జరుగుతోంది?

ఈ అంతర్గత సాంకేతికతను మానవులకు అందించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ రోజున ఐక్యరాజ్యసమితిలోని నిపుణులు 'మానసిక అనారోగ్యం' అనే మహమ్మారి గురించి మాట్లాడుతున్నారు. ప్రపంచంలో ఒంటరితనం ఎక్కువైపోతోంది. యునైటెడ్ స్టేట్స్‌లో... సర్జన్ జనరల్ నివేదిక ప్రకారం ప్రతి ఇద్దరిలో ఒకరు ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారు. ఒంటరితనంలో గడిపే సమయం... మానసిక అనారోగ్యాలను పొదిగే సమయం. మానసిక అనారోగ్యం కేవలం కొన్ని రకాల వ్యక్తులనే కాదు... ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. మీరు ఆ స్థితికి వెళ్ళకుండా చూసుకోవడం ఉత్తమం. ఎందుకంటే బాధ, ఆనందం, సంతోషం, దుఃఖం, ఆవేదన, పారవశ్యం లాంటి వాటిద్వారా మానవ అనుభవం అనేది అంతర్గతంగా నిర్ణయం అవుతుంది. బాహ్య సంఘటనలు... ఆఖరికి ఒకే కుటుంబంలోని ఇద్దరు సభ్యుల మధ్య కూడా ఎప్పుడూ నూటికి నూరు శాతం మీరు కోరుకున్నట్టు జరగవు. కానీ మీలో అంతర్గతంగా ఏం జరుగుతోందనేది మీరే నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. వారే కర్తలుగా, యజమానులుగా...ఈ సమస్యను పరిష్కరించడం కోసం... ఈ ఏడాది ఫిబ్రవరిలో మేము 'మిరాకిల్ ఆఫ్ మైండ్' అనే యాప్‌ను ప్రారంభించాం. ఇది ఒకరి జీవితంలో శాంతిని, ఆనందాన్ని, ఉల్లాసాన్ని తీసుకురావడానికి దోహదపడే, ఎక్కడైనా సాధన చేయగలిగే సులభమైన ప్రక్రియను అందిస్తుంది. ఇది తెలుగుతో సహా పలు భాషల్లో ఉంటుంది. ప్రత్యేకించి తెలుగులో ధ్యానం కోసం అందుబాటులోఉన్న మొదటి యాప్ ఇది. ఈ భూమి మీద ఉన్న ప్రతి మానవుడు మనసు చేసే అద్భుతాన్ని అనుభూతి చెందాలనేది నా కోరిక, నా ఆశీస్సు. మానవులందరూ ఏ మినహాయింపు లేకుండా... తమ ఆనందానికి తామే కర్తలుగా, తమ భవితకు తామే యజమానులుగా మారే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. మీరు ఆ విధంగా రూపుదిద్దుకొనే మార్గాన్ని యోగా అందిస్తుంది. భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం ఈ అత్యంత ముఖ్యమైన కార్యానికి సాయం చేయడానికి, నెరవేర్చడానికి అందరికీ సుస్వాగతం. ఎందుకంటే ప్రస్తుతం మనకన్నా మెరుగైన తరం మానవులను లోకానికి అందించి నిష్క్రమించడం మనం విస్మరించలేని బాధ్యత.



## బ్లాక్‌మ్యాజిక్‌పై వెనక్కి తగ్గిన కేరళ ..

**కొచ్చి-నవభూమి:** కేరళలోని వామపక్ష ప్రభుత్వం .. బ్లాక్‌మ్యాజిక్ బ్యాన్ అంశంపై వెనక్కి తగ్గింది. చేతబడి, క్షుద్రపూజలు లాంటి అమానవీయ ప్రక్రియలను బ్యాన్ చేయాలనే చట్టాన్ని రూపొందించడం లేదని హైకోర్టుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. తమ విధానంలో భాగంగా రాష్ట్ర క్యాబినెట్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బ్లాక్‌మ్యాజిక్‌ను బ్యాన్ చేసే చట్టాన్ని తయారు చేస్తున్నారా అన్న అంశంపై కేరళ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ నితిన్ జామ్‌దార్ నేతృత్వంలో ఆ పిల్‌ను విచారించారు. బ్లాక్‌మ్యాజిక్‌ను బ్యాన్ చేసే అంశంపై ముసాయిదా చట్టాన్ని రూపొందించినట్లు పిల్‌లో పేర్కొన్నారు. కానీ విస్తృత స్థాయిలో మంత్రివర్గం చర్చించిన తర్వాత.. 2023, జూలై 5వ తేదీన జరిగిన క్యాబినెట్ మీటింగ్ ఆ ముసాయిదాకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. పిల్‌లో లేవనెత్తిన అంశాలను కోర్టు పరిశీలించినా.. ఆ ముసాయిదాను చట్టంగా మార్చాలని ప్రతినిధులపై వత్తిడి తీసుకురాలేమని కోర్టు చెప్పింది. చట్టం చేయలేని పక్షంలో.. చేతబడి, క్షుద్రపూజల్లాంటి వాటిని కంట్రోల్ చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చేతబడిని బ్యాన్ చేసే చట్టాన్ని రూపొందించాలని కేరళ యుక్తివాది సంఘం కోర్టులో పిల్ వేసింది. మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాల తరహాలో చట్టాన్ని తయారు చేయాలని డిమాండ్ చేశారు.



## వందేభారత్‌లో ప్రయాణికుడిపై దాడి.. ఎమ్మెల్యేకి షోకాజ్



**అయోధ్య- నవభూమి:** యూపీలోని ఝాన్సీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ చిక్కుల్లో పడ్డారు. ఢిల్లీ నుంచి భోపాల్ వెళ్తున్న వందేభారత్ రైలు లో ఓ ప్రయాణికుడిని ఎమ్మెల్యేకు సంబంధించిన వ్యక్తులు చితకబాదిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన వీడియో కూడా వైరల్ అయ్యింది. ఎమ్మెల్యే ఎదుటే ఆయన అనుచరులు ప్రయాణికుడిపై దాడిచేశారు. ఈ ఘటనపై బీజేపీ అధిష్ఠానం తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు సదరు ఎమ్మెల్యేకి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నారాయణ్ శుక్లా షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ చర్య తీవ్రమైనదిగా ఆయన తెలిపారు. క్రమశిక్షణా రాహిత్యం కింద ఈ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై ఏడు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ ఇటీవలే తన భార్య, కుమారుడితో కలిసి వందేభారత్ రైలు ఎక్కారు. అయితే ఓ బోగీలో ఎమ్మెల్యే సింగ్‌కు ఓ చోట, తన ఫ్యామిలీకి మరో చోటు సీటు దొరికింది. కుటుంబసభ్యులు కూర్చున్న చోట వేరే ప్రయాణికుడు కూర్చుకున్నాడు. అతను సీటు మారేందుకు నిరాకరించాడు. దీంతో ఎమ్మెల్యే ఫ్యామిలీకి, ఆ వ్యక్తికి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో రైలు ఝాన్సీ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తర్వాత ఎమ్మెల్యేకు సంబంధించిన వ్యక్తులు వచ్చి ఆ ప్రయాణికుడిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో అతని శరీరం, దుస్తులు మొత్తం రక్తంతో నిండిపోయాయి. ఈ ఘటనపై ఝాన్సీ ఎస్పీ విపుల్ కుమార్ శ్రీవాత్సవ్ కేసు బుక్ చేసి విచారణ మొదలుపెట్టారు.

## ఆ వ్యాఖ్యలు బీజేపీలో చేరికకు సంకేతాలు కావు : శశిథరూర్



**న్యూఢిల్లీ-నవభూమి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శశిథరూర్ మోదీ ప్రభుత్వ అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాజాగా మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాలపై ప్రశంసలు కురిపిస్తూ ఆయన ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో ఆయన బీజేపీలో లో చేరడం ఖాయమనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ ఊహాగానాలపై తాజాగా థరూర్ స్పందించారు. అది ఆపరేషన్ సింధూర్ విజయాన్ని వివరించిన వ్యాసమని, అన్ని పార్టీల ఐక్యతను అది చెబుతోందని శశిథరూర్ అన్నారు. ఇతర దేశాలతో సంబంధాలు బలపరుచుకోవడంలో ప్రధాని మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని తాను చెప్పానని తెలిపారు. ఇది బీజేపీ లేక కాంగ్రెస్ విదేశాంగ విధానాలకు సంబంధించినది కాదు, ఇది భారత విదేశాంగ విధానం గురించి మాత్రమేనని అన్నారు. తాను 11 ఏళ్ల క్రితం పార్లమెంటు విదేశాంగ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పానని గుర్తుచేశారు. తాను ఇలా మాట్లాడటం బీజేపీలో చేరడానికి సంకేతం కాదని, ఇది జాతీయ ఐక్యతకు సంబంధించిందని ఆయన పేర్కొన్నారు. శశిథరూర్ రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం సోమవారం ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచవ్యాప్తంగా దేశం ఒంటరిగా ఉందంటూ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు విరుద్ధంగా ఆ వ్యాసంలో థరూర్ అభిప్రాయాలు ఉండటం గమనార్హం. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు రుజువుగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, ఆపరేషన్ సింధూర్‌తో భారత్ దృఢమైన ప్రతిస్పందనను చాటి చెప్పిందని తెలిపారు. ఇది మన విదేశాంగ విధానానికి కీలక ఘట్టాన్ని అందించిందని వ్యాఖ్యానించారు.

## భారత్‌కు శాంతి విలువ ఏంటో తెలుసు..

### ఆపరేషన్ సిందూర్‌పై గౌతమ్ అదానీ

**కాశ్మీర్-నవభూమి:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి భారత్ ధీటుగా సమాధానం చెప్పిన విషయం తెలిసిందే. 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడులతో దాయాదికి భారీగా నష్టం వాటిల్లింది. భారత దళాలు చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ప్రశంసించారు. అదానీ గ్రూప్ 33వ వార్షిక సర్వసభ్య సమావేశంలో గౌతమ్ అదానీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ఎంతో ధైర్యసాహసాలను ప్రదర్శించారని కొనియాడారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించారు. కీర్తి కోసం కాదు, పతకాల కోసం కాదు.. దేశం కోసం పోరాడారు. భారతదేశానికి శాంతి విలువ తెలుసు అదే సమయంలో మనపై దాడి చేస్తే ఎలా స్పందించాలో కూడా తెలుసు' అని గౌతమ్ అదానీ వ్యాఖ్యానించారు. ఇక అదానీ డిఫెన్స్ డ్రోన్లు ఆపరేషన్ సిందూర్‌లో భాగమైనట్లు చెప్పారు. ఇదే సమయంలో ఈనెల 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై కూడా అదానీ స్పందించారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాదంలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## సమస్య ఉంటే కలిసేందుకు సిద్ధంగా ఉన్నాం..

### ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలపై ఎన్నికల కమిషన్ రెస్పాన్స్..!

గతేడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందన్న ఆరోపణలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఎన్నికల కమిషన్ అధికారికంగా లేఖ రాసింది. పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు, రూల్స్‌కు అనుగుణంగానే నియమాలకు అనుగుణంగా అన్ని ఎన్నికలు ఖచ్చితంగా జరుగుతాయని పేర్కొంది. రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లతో సహా మొత్తం ఎన్నికల ప్రక్రియలో వేలాది మంది పాల్గొంటారని ఎన్నికల కమిషన్ గుర్తు చేసింది. ఓ ప్రముఖ దినపత్రికలో రాహుల్ గాంధీ రాసిన కథనానికి ప్రతిస్పందన ఎన్నికల కమిషన్ లేఖను కాంగ్రెస్ నేతకు పంపింది. మొత్తం ఎన్నికల ప్రక్రియ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో వికేంద్రీకృత పద్ధతిలో జరుగుతుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల్లో 1,00,186 మంది బూత్ స్థాయి అధికారులు 288 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (139 మంది జనరల్ అబ్జర్వర్లు, 41 మంది పోలీస్ అబ్జర్వర్లు, 71 మంది ఎక్స్‌పెండేచర్ పరిశీలకులు, కమిషన్ నియమించిన 288 మంది రిటర్నింగ్ అధికారులు ఉన్నారని.. మహారాష్ట్రలోని 28,421 కాంగ్రెస్ పార్టీలతో సహా జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు 1,08,026 బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాయని తెలిపారు.

# రైల్వే ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్..




**న్యూఢిల్లీ-నవభూమి:** రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. 2025 జులై 1వ తేదీ నుంచి రైలు టికెట్ ఛార్జీలు స్వల్పంగా పెరగనున్నట్లు తెలిపింది. తేకాకుండా తత్కాల్ టికెట్ బుకింగ్ నిబంధనల్లో కీలక మార్పులు రానున్నాయని వివరించింది. ఈ మార్పులు సాధారణ ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించే ఉద్దేశ్యంతో.. అలాగే తత్కాల్ టికెట్లను సులభంగా పొందేందుకు ఉద్దేశించినవి అని రైల్వే శాఖ వెల్లడించింది. ఛార్జీల పెంపు వివరాలు..

భారతీయ రైల్వే శాఖ చాలా సంవత్సరాల తర్వాత ప్రయాణికుల ఛార్జీలను పెంచడానికి సిద్ధమైంది. ఈ స్వల్ప ఛార్జీల పెంపు 2025 జూలై 1 నుంచి అమలులోకి వస్తుంది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్- తరగతి ప్రయాణానికి కిలో మీటరుకు ఒక పైసా పెరుగుతుంది. అదే విధంగా %ూజ% తరగతి ప్రయాణానికి కిలో మీటరుకు 2 పైసలు పెరుగుతుంది. ఈ పెంపు ప్రయాణికులపై పెద్ద భారాన్ని మోపదని.. రైల్వేల నిర్వహణ ఖర్చులకు కొంత తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.

ప్రయాణికులకు అత్యంత ముఖ్యమైన మార్పులలో ఒకటి తత్కాల్ టికెట్ బుకింగ్ కోసం ఆధార్ ధృవీకరణను తప్పనిసరి చేయడం. ఇది కూడా 2025 జూలై 1 నుంచే అమలులోకి వస్తుంది. "తత్కాల్ పథకం యొక్క ప్రయోజనాలు నిజమైన అవసరమున్న సాధారణ ప్రజలకు చేరేలా చూడటానికే ఈ నిర్ణయం తీసుకున్నాము" అని రైల్వే మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. రైల్వే శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. జులై ఒకటవ తేదీ నుంచి %×=జుజ% వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా ఆధార్ ధృవీకరణ చేసుకున్న వినియోగదారులు మాత్రమే తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. అంటే, తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే ఇకపై మీ ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా లింక్ చేయాలి మరియు ధృవీకరించుకోవాలి. ఈ నిబంధనను మరింత పటిష్టం చేస్తూ.. జులై 15వ తేదీ నుంచి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునేటప్పుడు ఆధార్ ఆధారిత %ూ% (వన్ టైమ్ పాస్‌వర్డ్) ధృవీకరణ కూడా చేయాల్సి ఉంటుంది. దీని అర్థం మీ ఆధార్ నంబర్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే %ూ%ని నమోదు చేస్తేనే టికెట్ బుకింగ్ పూర్తవుతుంది. ఈ చర్య అనధికారిక ఏజెంట్లు మరియు దళారుల ప్రమేయాన్ని తగ్గించి.. టికెట్లను నిజమైన ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఉపయోగపడుతుంది..

**ఏజెంట్లపై కొత్త పరిమితులు..**

రైల్వే శాఖ.. అధీకృత బుకింగ్ ఏజెంట్లపై కూడా కొన్ని కఠినమైన పరిమితులు విధించింది. 2025 జూలై 5వ తేదీ నుంచి ఈ ఏజెంట్లు మొదటి రోజున తత్కాల్ టికెట్లను మొదటి అరగంటలో బుక్ చేయకూడదు. తరగతి టికెట్లకు ఉదయం 10 గంటల నుండి 10.30 గంటల వరకు, నాన్- తరగతి టికెట్లకు ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు ఈ నిబంధన వర్తిస్తుంది. ఈ సమయం సాధారణ ప్రయాణికులకు నేరుగా టికెట్లు బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ మార్పులను అమలు చేయడానికి అవసరమైన సాంకేతిక మార్పులు చేయాలని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్( లను రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అలాగే ఈ కొత్త విధానాల గురించి అన్ని రైల్వే జోన్లకు సమాచారం అందించాలని సూచించింది. ఈ సమగ్ర మార్పులు ప్రయాణికులకు తత్కాల్ రిజర్వేషన్ ప్రక్రియను మరింత పారదర్శకంగా మరియు సులభతరం చేస్తాయని రైల్వే శాఖ ఆశిస్తోంది. ఈ తాజా సమాచారం కోసం ప్రయాణికులు రైల్వే వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు సందర్శించాలని సూచించారు.

## అంత విషాదంలోనూ డీజే పార్టీలూ.. డ్యాన్సులా?




**న్యూఢిల్లీ-నవభూమి:** జూన్ 12న అహ్మదాబాద్ విమానాశ్రయంలో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం.. దేశం మొత్తాన్ని షాక్‌కి గురి చేసింది. దేశీయ విమానయాన రంగం ప్రారంభమైనప్పటి నుంచి ఇలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. ఈ విమాన ప్రమాదంలో ఏకంగా 270కిపైగా మంది మరణించారు. ఇంకా చాలా మంది మృతదేహాలను గుర్తించలేదు. ఇప్పటివరకు కేవలం 200 మృతదేహాలను వారి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారి మృతదేహాలను అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది. డీఎన్ఏ పరీక్షల ద్వారా బాధితులను గుర్తింపునకు అధికారులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఇదిలా ఉంటే.. ఇవేమి పట్టని కొంతమంది ఎయిరిండియా దాని అనుబంధ సంస్థలో పని చేసే అధికారులు, సిబ్బంది.. సంఘటన జరిగిన కొన్ని రోజులకే ఏకంగా ఆఫీసులోనే డీజే పార్టీ చేసుకోవడం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదం అయ్యింది.

ఈ పార్టీలో బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్ జీ.ఎం సంప్రీత్ కోటియన్, ఏఐశాట్స్ సీ.ఓ.ఓ అబ్రహం జకారియా, సీ.ఎఫ్.ఓ వంటి ముఖ్య అధికారులు పాల్గొన్నట్లు కొన్ని రోజుల నుంచి ఓ వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియో వైరల్ కావడంతో దీనిపై నెటిజెన్లు ఫైర్ అవుతున్నారు. బాధితుల కుటుంబాలు తమ వారి మృతదేహాల కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఇలాంటి వేడుకలు చేసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

ఏఐశాట్స్ అంటే ఏంటి?

టాటా గ్రూప్ కంపెనీ ఎయిరిండియా ప్రవేట్ లిమిటెడ్, సింగపూర్‌కు చెందిన శాట్స్ లిమిటెడ్ ఒక జాయింట్ వెంచర్ నిర్వహిస్తుంది. ఈ రెండింటిని కలిపి ఏఐశాట్స్ అంటారు. ఈ రెండు కంపెనీలు భారత్‌లోని పలు ఎయిర్‌పోర్టులలో గ్రౌండ్ క్లియరెన్స్ సేవలను అందిస్తుంది. అహ్మదాబాద్-లండన్ గాట్విక్ మార్గంలో కూలిపోయిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి ఢిల్లీ ఎయిర్‌పోర్టులో గ్రౌండ్ హ్యాండ్లింగ్, లోడ్ షీట్ లాంటి అనేక అనుమతులను ఈ సంస్థే ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విమానం ఢిల్లీ నుంచి అహ్మదాబాద్‌కు చేరుకుంది. ఆ తర్వాత ప్రమాదానికి గురైంది. దీంతో 270 మందికిపైగా మృతి చెందారు. ఎన్నో కుటుంబాల్లో ఇది తీరని విషాదం నెలకొంది. ఇదేమీ పట్టనట్టు ఇందులో పని చేసే ఉద్యోగులు.. జరిగిన ఘోరాన్ని... చేసిన తప్పులను మరిచిపోయి ఏకంగా ఆఫీసులోనే జూన్ 20న ఓ పార్టీ చేసుకున్నారు. మంచిగా లుంగీ డ్యాన్స్ పాట పెట్టుకుని చిందులు వేశారు. కనీసం జరుగుతున్న పరిణామాలకైనా విలువ ఇచ్చి.. నిశ్శబ్దం పాటిద్దామని ఇంగితం కూడా వీరికి లేదు. పైగా వీడియోలను తీసుకుని తెగ సంబరపడిపోయారు. అవి కాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో నెటిజెన్లు తిట్టిపోస్తున్నారు. అసలు మీకు బుద్ధి ఉందా అని కడిగిపారేస్తున్నారు. అయితే, ఈ వివాదంపై స్పందించిన ఏఐశాట్స్.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోన్న వీడియో తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. దురదృష్టవశాత్తూ జరిగిన ఘటన ఇది అని తెలిపింది. అయినప్పటికీ ఇది ఎవరికైనా మానసిక క్షోభ కలిగించి ఉంటే దానికి తాము చింతిస్తున్నామని ఓ ప్రకటనలో తెలిపింది. అయినా జరగాల్సిన నష్టం జరిగిపోయాక ఇలాంటి ఎన్ని క్షమాపణలు చెబితే ఏం లాభమని నెటిజెన్లు మండిపడుతున్నారు. ఈ వీడియో బాధితులు, వారి కుటుంబాల పట్ల తీవ్ర అగౌరవాన్ని, అమానవీయతను చూపిస్తుందని

## ఐదు పెళ్లిళ్లు చేసుకుని ఆఖరికి మరిదితో జంప్..



**ఫతేపూర్-నవభూమి:** ఉత్తర్ ప్రదేశ్‌లో ఓ విచిత్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ మహిళ ఏకంగా ఐదుగురు పురుషులను పెళ్లాడి, వారిని మోసం చేసింది. ఐదో భర్త ఇంట్లో డబ్బు, నగలు దోచుకుని అతని తమ్ముడితో ఉడాయించింది. బాధితుడు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు. కట్టుకున్న భార్యే తనను మోసం చేసిందంటూ ఆమెపై ఫిర్యాదు చేశాడు. ఎలాగైనా సరే ఆమెను పట్టుకుని, శిక్షించాలని కోరుతున్నాడు. ఆమెకు గతంలోనే నాలుగు పెళ్లిళ్లు అయినా.. అవేమీ చెప్పకుండానే తనను పెళ్లి చేసుకుందని వివరిస్తున్నాడు. మరి ఆ కిలేడీ కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందామా? వివాహ బంధాన్ని అపహాస్యం చేస్తూ.. పెళ్లిని ఒక వ్యాపారంగా మార్చుకున్న ఓ మహిళ ఉదంతం ఉత్తర్ ప్రదేశ్‌లో సంచలనం సృష్టించింది. ఏకంగా ఐదు వివాహాలు చేసుకుని భర్తలను మోసం చేసిన ఈమె.. చివరకు తన ఐదో భర్త తమ్ముడితోనే లేచిపోయింది. అంతేకాదండోయ్.. వెళ్తూ వెళ్తూ ఇంట్లో ఉన్న డబ్బు, బంగారం కూడా దోచుకెళ్లింది. దీంతో ఏం చేయాలో పాలుపోని భర్త గుండెలవిసేలా రోదిస్తున్నాడు. తనను ఇంతలా మోసం చేస్తుందని అస్సలు ఊహించలేదని వాపోతున్నాడు. తనకు ఇంతకు ముందే పెళ్లిళ్లు అయిన విషయం కూడా తనకు తెలియదని చెబుతున్నాడు. మరి ఆ కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి. ఉత్తర ప్రదేశ్ ఫతేపూర్ జిల్లాకు చెందిన కూరగాయల వ్యాపారి పంకజ్ అగ్రహారికి గత ఏడాది ఏప్రిల్ 16వ తేదీన బండా జిల్లాలో ఓ మహిళతో పెళ్లయింది. అయితే మొదట్లో బాగానే ఉన్న ఆమె తర్వాత తర్వాత తన అసలు రూపాన్ని భర్తకు పరిచయం చేసింది. ముఖ్యంగా ఆమె ప్రవర్తన చాలా వింతగా తోచగా.. ఆమె గురించి తెలుసుకోవాలనుకున్నాడు భర్త. ఈక్రమంలోనే ఆమె సొంతూరుకు వెళ్లగా.. షాకింగ్ విషయాలు వెల్లడి అయ్యాయి. ఆమెకు ఇది వరకే నాలుగు పెళ్లిళ్లు జరిగాయని.. అందులో మూడు ఫతేపూర్ జిల్లాలోనే జరిగినట్లు తెలుసుకుని షాక్ అయ్యాడు. తాను ఐదో భర్తనని తెలుసుకుని వాపోయాడు. ముఖ్యంగా మొదటి నలుగురి వద్ద కూడా మంచిదానిలా నటించి పెళ్లి చేసుకున్న ఈమె.. వారి వద్ద నుంచి డబ్బు, నగలు తీసుకుని పరారైనట్లు గుర్తించాడు. అయితే పెళ్లైన తర్వాత కొన్నాళ్లు బాగానే ఉన్నా.. ఆ తర్వాత అత్తమామలు సహా భర్తను వేధిస్తూ నరకం చూపించేది. తరచుగా గొడవలు పెట్టుకుని డబ్బు, నగలు గుంజేది. చివరకు అవన్నీ తీసుకుని పుట్టింటికి వచ్చేసేది. ఆమె టార్చర్ భరించలేని భర్తలు కూడా మహిళ వదిలేయగానే.. దరిద్రం పోయిందనుకుని చేతులు దులుపుకునే వాళ్లు. దీంతో ఈమె ఆగడాలు కొనసాగాయి. అచ్చంగా ఐదో భర్త వద్ద కూడా ఇలాగే చేసింది. అత్త, మామలు సహా కట్టుకున్న వాడిని చిత్ర హింసలు పెట్టింది. రోజూ గొడవలు పెడుతూ.. ఇంట్లో ఎవరికీ మనశ్శాంతి లేకుండా చేసింది. ఎప్పటిలాగే డబ్బు, నగలతో వెళ్లిపోవాలనుకుంది. ఇదంతా బాగానే ఉండగా.. భర్త పంకజ్ అగ్రహారి తమ్ముడితో ఈ కిలేడీ ప్రేమలో పడింది. మనస్ఫూర్తిగా అతడిని ప్రేమించింది. అతడికి కూడా ఈమె నచ్చగా.. ఇద్దరూ కలిసి జీవితం పంచుకోవాలనుకున్నారు. అందుకోసం ఇంటి నుంచి పారిపోవాలనుకున్నారు. దీంతో ఆమె డబ్బు, నగలు తీసుకుని అతడితో పరారైంది. ఈ విషయం గుర్తించిన భర్త వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. భార్యే తనను మోసం చేసి తన తమ్ముడితో వెళ్లిపోయిందని చెప్పాడు. పెళ్లయిన తర్వాత తన భార్య చుక్కలు చూపించిందని, ఇంట్లో ఏ ఒక్కరికీ ప్రశాంతత లేకుండా చేసిందని వాపోయాడు. అలాగే ఇంట్లోని వస్తువులు, నగలు, డబ్బును తన తల్లిదండ్రులకు పంపేదని ఆరోపించాడు. అంతేకాకుండా అప్పుడప్పుడు బయటి వ్యక్తులను ఇంటికి తీసుకొచ్చి తనపై దాడి చేయించిందని, తనను, తన తల్లిదండ్రులను ఇంట్లోకి రానివ్వకుండా చేసిందని వివరించాడు.

## అమెరికా స్థావరంపై ఇరాన్ దాడితో విమాన సర్వీసులపై ఎయిరిండియా కీలక నిర్ణయం





**ఖతార్-నవభూమి:** ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరం అల్ ఉదైద్‌పై ఇరాన్ క్షిపణి దాడులతో పశ్చిమాసియాలోని పలు దేశాలు తమ గగనతలాలను మూసివేశాయి. ఈ నేపథ్యంలో ఎయిరిండియా గల్ఫ్ ప్రాంతం మీదుగా వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. అంతేకాకుండా, ఉత్తర అమెరికా ఈస్ట్ కోస్ట్, ఐరోపావైపు వెళ్లే విమాన సేవలను కూడా తాత్కాలికంగా నిలిపివేసినట్టు ప్రకటించింది. తదుపరి ప్రకటన వచ్చే వరకూ ఇది కొనసాగుతుందని తెలిపింది. 'పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన పరిస్థితుల దృష్ట్యా, గల్ఫ్ ప్రాంతం, నార్త్ అమెరికా ఈస్ట్ కోస్ట్, యూరప్‌కు ఎయిర్ ఇండియా సేవలు తక్షణం నిలిపివేస్తున్నాం' అని సంస్థ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఐరోపా, అమెరికాలకు వెళ్లే ఎయిరిండియా లాంగ్ హాల్ ఫ్లైట్స్ సాధారణంగా పశ్చిమాసియా గగనతలం మీదుగా ప్రయాణిస్తాయి. గల్ఫ్ దేశాలు గగనతలాన్ని మూసివేయడంతో ఈ విమానాల ప్రయాణానికి అంతరాయం ఏర్పడింది. ఉత్తర అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న విమానాలు తిరిగి మళ్లించినట్టు ఎయిరిండియా వెల్లడించింది. మరికొన్ని విమానాలు భారత్ వైపు తిరిగి లేదా వేరే మార్గాల్లో మళ్లించినట్టు వివరించింది. 'మేము మా భద్రతా సలహాదారులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నాం.. ప్రయాణికుల భద్రత మా అత్యున్నత ప్రాధాన్యత. తాజా సమాచారం మా ప్రయాణికులకు అందజేస్తాం' అని ఎయిరిండియా ప్రకటించింది. ఇరాన్-ఇజ్రాయేల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ట్రంప్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కొచ్చి నుంచి దోహా వైపు వెళ్లే విమానాన్ని మస్కట్‌కు మళ్లించగా.. కన్నూర్ నుంచి బయలుదేరే విమానాన్ని తిరిగి వెనక్కి రప్పించారు. 'ప్రస్తుతం ఖతార్‌కు ఎలాంటి విమానాలు వెళ్లడం లేదు' అని స్పష్టం చేసింది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతి వారం ఖతార్ రాజధాని దోహాకు నేరుగా 25 విమానాలు నడుపుతోంది. ఇవి కేరళలోని కన్నూర్, కొచ్చి, కోజికోడ్, తిరువనంతపురం, తమిళనాడులోని తిరుచ్చిరాపల్లి, కర్ణాటకలోని మంగళూరు లాంటి నగరాల నుంచి ఉన్నాయి. అదనంగా దోహా నుంచి ఒక స్టాప్ ద్వారా బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, ముంబయి, పుణే2కు విమాన సేవలు కొనసాగిస్తోంది.

**గల్ఫ్ దేశాల్లో గగనతలం మూసివేత**


ఇరాన్ అల్ ఉదైద్ బేస్‌పై ఇరాన్ భారీ క్షిపణి దాడితో కువైట్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఖతార్ తమ గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేశాయి. ఖతార్ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, తగిన విధంగా ప్రతిస్పందించేందుకు తమకు హక్కు ఉంది అని పేర్కొంది. అల్ ఉదైద్ ఎయిర్ బేస్‌పై మరిన్ని దాడులు జరగొచ్చుని భావిస్తోన్న అమెరికా.. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు వైట్‌హౌస్ సీనియర్ అధికారి పేర్కొన్నారు. మరోవైపు, ఇజ్రాయేల్‌కు తగిన శిక్ష విధిస్తామని ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరికలు చేశారు. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఎయిరిండియా వంటి ప్రధాన విమాన సంస్థలపై ఈ సంక్షోభం ప్రభావం మొదలైంది. భారత ప్రభుత్వం, భారత రాయబార కార్యాలయాలు ఖతార్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులకు అవసరమైన సూచనలు ఇస్తున్నాయి.

## టీచర్ కాదు కీచకుడు.. 24 మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు



**హిమాచల్ ప్రదేశ్-నవభూమి:** పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి.. భావి పౌరులుగా తయారు చేయాల్సిన ఉపాధ్యాయులే దారితప్పుతున్నారు. తమ ఇంట్లో కంటే పాఠశాలలోనే ఉంటూ ఉపాధ్యాయులతో విద్యార్థులు తమ అనుబంధాన్ని పెంచుకుంటారు. బాలికలు తమకు చదువు నేర్పే గురువులను తమ తండ్రిలాగా భావిస్తారు. కానీ కొందరు టీచర్లు వెకిలి చేష్టలతో గురువులపై ఉండే గౌరవం రోజురోజుకూ సన్నగిల్లుతోంది. అలాంటి ఓ కీచక గురువు.. విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన హిమాచల్ ప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది. 24 మంది బాలికలను లైంగికంగా వేధించాడనే ఆరోపణలపై ప్రభుత్వ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడ్ని పోలీసులు అరెస్టు చేశారు. బాధిత విద్యార్థుల ఫిర్యాదుతో కీచక గురువు ఉదంతం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. 'శిక్షా సంభాద్' కార్యక్రమం సందర్భంగా ఏడు నుంచి పదో తరగతి విద్యార్థినులు స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. గణిత టీచర్ తరచూ అసభ్యంగా తాకేవారని, మానసికంగా వేధించేవారని లిఖితపూర్వకంగా తెలిపారు. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ పై పాఠశాల స్థాయి లైంగిక వేధింపుల నిరోధక కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని విద్యార్థులు ఉద్ఘాటించారు. విద్యార్థుల ఫిర్యాదుల అనంతరం తల్లిదండ్రులను పిలిపించి విషయం తెలియజేయగా.. వారు షాక్‌కు గురయ్యారు. తమ పిల్లలు ఇలాంటి వేధింపులకు గురయ్యారని అసలు ఊహించలేదని చెప్పారు. కీచక ఉపాధ్యాయుడు, స్కూల్ మేనేజ్‌మెంట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వేధింపులకు పాల్పడిన టీచర్‌పై పోక్సో చట్టం సహా అనేక సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదుచేశారు. అరెస్టు చేసిన అనంతరం స్థానిక కోర్టులో హాజరుపరచగా.. అతడికి న్యాయస్థానం మూడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. మరోవైపు, ఈ ఘటనపై విద్యాశాఖ తీవ్రంగా స్పందించింది. సిర్మోర్ జిల్లా విద్యాధికారి స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులు, టీచర్లు, సిబ్బందుల వాంగ్మూలాలు నమోదు చేసి, నివేదికను వారం రోజుల్లో పంపించాలని రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ ఆదేశించారు.

స్థానిక పోలీసు అధికారి యోగేష్ రోల్టా మాట్లాడుతూ.. 'ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నాం. స్పాట్ విజిట్ పూర్తయ్యింది, విద్యార్థుల వాంగ్మూలాలు నమోదు చేశాం' అని తెలిపారు.



## నా మాటలు బీజేపీలో చేరడానికి సంకేతం కాదు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇతర దేశాలతో సంబంధాలను బలపరచుకోవడంలో శక్తి, చైతన్యం ప్రదర్శించారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం కాంగ్రెస్‌ను మరోసారి ఇరుకున పెట్టింది. శశిథరూర్ బీజేపీలో చేరనున్నారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. దీనిపై శశిథరూర్ తాజాగా స్పందించారు. తన వ్యాఖ్యలు ప్రధానమంత్రి పార్టీ లో చేరడానికి ఎలాంటి సంకేతము కాదని వివరణ ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని వివరిస్తూ అన్ని పార్టీల ఐక్యతను ఆ వ్యాసంలో తాను ప్రస్తావించానని చెప్పారు. ఇతర దేశాలతో సంబంధాలను బలపరుచుకోవడంలో మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని తాను చెప్పానని, ఇది ఎంత మాత్రం బీజేపీ విదేశాంగ విధానమో, కాంగ్రెస్ విదేశాంగ విధానం గురించో కాదని, భారతదేశ విదేశాంగ విధానం గురించి మాత్రమేనని శశిథరూర్ తెలిపారు. పదకొండేళ్ల క్రితం పార్లమెంటు విదేశీ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఈ విషయం తాను చెప్పానని గుర్తు చేశారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్‌కు వ్యతిరేకంగా మొదలైన దౌత్యయుద్ధంలో భాగంగా ఏర్పాటుచేసిన ఏడు ఎంపీల బృందాల్లో ఒకదానికి శశిథరూర్ నాయకత్వం వహించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత జరిగిన దౌత్య కృషి మన జాతీయ సంకల్పం, ప్రతిభావంతమైన వ్యక్తీకరణకు నిదర్శనంగా నిలిచిందని శశిథరూర్ తన వ్యాసంలో పేర్కొన్నారు.

## యూపీఐ పేమెంట్స్‌తో లడ్డూ టోకెన్లు.. తిరుమలలో కియాస్క్‌ల ఏర్పాటు




**తిరుపతి-నవభూమి:** తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల సౌకర్యం కోసం లడ్డూ కౌంటర్ల వద్ద సెల్ఫ్ సర్వీస్ కియాస్క్‌ల(%ఖణ ఝుఎంఎబ ఖఊశీంఎం%)ను ఏర్పాటు చేసింది. టచ్ స్క్రీన్ ఉండే ఆ మెషీన్ వద్ద.. ఒకవేళ అదనపు లడ్డూలు కావలంటే భక్తులు టోకెన్లు తీసుకోవచ్చు. యూపీఐ పేమెంట్ ద్వారా లడ్డూ టోకెన్లు జారీ చేస్తున్నది. దీంతో లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న వేర్వేరు లడ్డూ కౌంటర్ల వద్ద ఈ కొత్త తరహా కియాస్క్ మెషీన్లను ఏర్పాటు చేసినట్లు టీటీడీ పేర్కొన్నది. పేమెంట్ సక్సెస్ అయిన తర్వాత భక్తులకు రిసీట్ వస్తుందని, ఆ రిసీట్ ద్వారా అదనపు లడ్డూలను కౌంటర్ వద్ద తీసుకోవచ్చు అని, భారీ క్యూలైన్ల నుంచి ఉపశమనం పొందవచ్చు అని టీటీడీ తన ప్రకటనలో తెలిపింది.

భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు టీటీడీ డిజిటల్ సేవల్ని అందుబాటులోకి తీసుకు వస్తున్నది. చాలా సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తున్నది. భక్తుల సౌకర్యార్థం కొత్త తరహా టెక్నాలజీ కియాస్క్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు టీటీడీ పేర్కొన్నది. తిరుమలలోని ప్రతి టచ్ పాయింట్‌లో భక్తులను సంతృప్తిపరచాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు టీటీడీ చెప్పింది. దశలవారీగా అనేక చోట్ల కియాస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. తొలిసారి కియాస్క్‌లకు వాడే వారి కోసం, వృద్ధుల కోసం ప్రత్యేక స్టాఫ్‌ను నియమించారు. ఇలాంటి డిజిటల్ సేవల్ని మరింత విస్తరించాలని టీటీడీ భావిస్తున్నది. దీనిలో భాగంగా అకామిడేషన్, ప్రసాదం కౌంటర్ల వద్ద టచ్ స్క్రీన్లు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది.

## అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ దాడులు

### ఖతార్‌లోని భారతీయులకు ఎంబసీ కీలక అడ్వైజరీ



**న్యూఢిల్లీ-నవభూమి:** ఖతార్ లోని అమెరికా వైమానిక స్థావరం అల్-ఉదీద్‌పై ఇరాన్ క్షిపణులను ప్రయోగించిన విషయం తెలిసిందే. ఈ దాడులతో భారత్ అప్రమత్తమైంది. ఖతార్‌లోని తమ పౌరులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఖతార్‌లోని భారతీయులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది. స్థానిక అధికారులు అందించే సూచనలు, మార్గదర్శకాలను పాటించాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుత పరిస్థితిపై రాయబార కార్యాలయం కూడా సోషల్ మీడియా వేదికగా అప్‌డేట్స్ ఇస్తుందని తెలిపింది. ఈ మేరకు ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయం వేదికగా పోస్టు పెట్టింది.

తమ అణుకేంద్రాలపై అగ్రరాజ్యం అమెరికా జరిపిన దాడులకు ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. సోమవారం రాత్రి ఖతార్ లోని అమెరికా వైమానిక స్థావరం అల్-ఉదీద్‌పై క్షిపణులను ప్రయోగించింది. ఈ విషయాన్ని ఇరాన్ సాయుధ దళాలు ఓ ప్రకటనలో వెల్లడించాయి. 'ఇరాన్ భూభాగంపై జరిగే ఎలాంటి దాడికి ఎట్టి పరిస్థితుల్లోనూ సమాధానం ఇవ్వకుండా ఉండం' అని పేర్కొన్నాయి. ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి అమెరికా ఉపయోగించిన బాంబుల సంఖ్యనే తమ సాయుధ దళాలు ఉపయోగించినట్లు ఇరాన్ అత్యున్నత భద్రతా సంస్థ తెలిపింది. అయితే, ఇరాన్ దాడులను విజయవంతంగా అడ్డుకున్నట్లు ఖతార్ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. దేశ గగనతలం, భూభాగం సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు తమ సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. తమ పౌరుల భద్రతకు ఎలాంటి ముప్పు లేదని ప్రకటించింది. పౌరులు, నివాసితులు కేవలం అధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని, సూచనలను మాత్రమే పాటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. మరోవైపు ఖతార్‌పై ఇరాన్ దాడులను సౌదీ తీవ్రంగా ఖండించింది.


## ఆపరేషన్ సింధు.. ఇజ్రాయిల్ నుంచి ఢిల్లీ చేరుకున్న 161 మంది భారతీయులు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య వార్ వల్ల.. అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు ఆపరేషన్ సింధు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఇజ్రాయిల్‌లో చిక్కుకున్న సుమారు 161 మంది ఇవాళ ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ చేరుకున్నారు. తొలుత వాళ్లు భూమార్గంలో జోర్డాన్‌కు వెళ్లి.. అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వచ్చారు. సురక్షితంగా ఢిల్లీ చేరుకున్న అరవింద్ శుక్లా అనే ప్రయాణికుడు ఆ ఆపరేషన్ గురించి వివరించాడు.

%తాము ఇజ్రాయిల్ నుంచి వచ్చామని, జోర్డాన్ నుంచి తమ విమానం ప్రారంభమైందన్నాడు. గత సెప్టెంబర్‌లో ఇజ్రాయిల్‌కు వెళ్లినట్లు చెప్పాడతను. అక్కడ పరిస్థితి బాగా లేదని, తలపై నుంచి మిస్సైళ్లు వెళ్లడాన్ని చూసినట్లు పేర్కొన్నాడు. చాలా భయానక పరిస్థితులు ఉన్నాయన్నాడు. ఓ హాస్టల్‌లో ఉన్నామని, రాత్రిపూట మొత్తం సైరన్లు వినిపించేవాని, ఆ టైంలో మేం బంకర్లకు వెళ్లేమాళ్లమన్నాడు. తాను జెరుసలాంలో ఉన్నట్లు ఆ వ్యక్తి తెలిపాడు.


## పాక్ విమానాలకు గగనతల నిషేధం పొడిగింపు



**న్యూఢిల్లీ-నవభూమి:** పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానాలకు మన గగనతల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం మరో నెల పాటు పొడిగించింది. జూలై 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ విమానాలకు గగనతల నిషేధాన్ని విధిస్తూ ఏప్రిల్ 30న కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే.

అనంతరం దీన్ని పొడిగిస్తూ వస్తున్నది. మరోవైపు, పాకిస్థాన్ కూడా భారత విమానాలకు తమ గగగతల నిషేధాన్ని పొడిగించింది. జూలై 24 వరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది. పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాక్ ఏప్రిల్ 24న గగనతల నిషేధాన్ని విధించింది

# రాజ్యసభకు అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది మొదట్లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అంతకుముందు 10 ఏళ్లు అధికారంలో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ .. ఘోర పరాభవాన్ని ఎదురుచూసింది. ఆప్ నేషనల్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సహా పలువురు అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలోనే 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై బీజేపీ జెండా ఎగిరింది. ఈ క్రమంలోనే ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. రాజ్యసభలో అడుగు పెట్టనున్నారనే ఊహాగానాలు గత కొన్ని రోజులుగా వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా పంజాబ్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో ఆప్ ఎంపీ సంజీవ్ ఆరోరా విజయం సాధించడంతో.. ఆప్ రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. అయితే ఆ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్.. రాజ్యసభ ఎంపీగా ఎన్నికవుతారని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై ఆయన తాజాగా ఒక క్లారిటీ ఇచ్చారు. తాను రాజ్యసభకు వెళ్లనున్నట్లు వస్తున్న ప్రచారాన్ని అరవింద్ కేజ్రీవాల్ ఖండించారు. తాను రాజ్యసభకు వెళ్లడం లేదని అరవింద్ కేజ్రీవాల్ తేల్చి చెప్పేశారు. పంజాబ్ లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఇందులో ఆప్ తరఫున బరిలోకి దిగిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోరా ఘన విజయం దక్కించుకున్నారు. దీంతో ఆయన త్వరలోనే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ స్థానం ఖాళీ అయితే.. కేజ్రీవాల్ రాజ్యసభకు ఎన్నిక కానున్నారంటూ పలు పార్టీలు ఆరోపణలు చేస్తుండగా.. దానిపై అరవింద్ కేజ్రీవాల్ వివరణ ఇచ్చారు. అయితే సంజీవ్ అరోరా రాజీనామాతో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానం నుంచి ఎవరు బరిలోకి దిగాలి అనేదానిపై ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరోవైపు, తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో నిర్వహించిన అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన బై పోల్స్‌లో ఆప్ అభ్యర్థి గెలిచారు. ఈ గెలుపుపై తీవ్ర సంతోషం వ్యక్తం చేసిన కేజ్రీవాల్.. బీజేపీ పాలనతో గుజరాత్ ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గుజరాత్ ప్రజలు ఇప్పుడు ఆప్‌వైపు చూస్తున్నారని తెలిపారు. గుజరాత్‌లో ఆప్‌ను ఓడించేందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. అక్కడి ప్రజలు వారిని ఓడించారని వెల్లడించారు. గుజరాత్‌లో ప్రధాన పోటీ.. బీజేపీ, ఆప్ మధ్యనే ఉందని.. కాంగ్రెస్ పార్టీ బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## మరోసారి వార్తల్లో ఎయిరిండియా



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎయిరిండియా మరోసారి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా లండన్ నుంచి ముంబైకి వస్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన %ూ×%-130 విమానంలో సోమవారం కొంతమంది ప్రయాణికులకు, క్యాబిన్ సిబ్బందికి వింత అనుభవం ఎదురైంది. బోయింగ్ 777 విమానంలో ప్రయాణిస్తున్న ఆరుగురు క్యాబిన్ సిబ్బందితో సహా కనీసం 11 మందికి వికారం, కళ్లు తిరగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా విచారణకు ఆదేశించింది. ఆహారంలో ఏదైనా తేడా వల్ల లేదా ఆక్సిజన్ సరఫరా సరిగా లేకపోవడం వల్ల ఈ సమస్య వచ్చి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఎయిర్ ఇండియా సంస్థ ఈ విషయంపై ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "లండన్ హీత్రో నుంచి ముంబైకి వస్తున్న %ూ×%-130 విమానంలో ఐదుగురు ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందికి వికారం, కళ్లు తిరగడం వంటి సమస్యలు వచ్చాయి" అని తెలిపింది. విమానం ముంబైలో సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే.. వైద్య బృందాలు తక్షణమే సహాయం అందించాయి. ఈక్రమంలోనే కొందరు కోలుకోగా.. మరో ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది పరిస్థితి మాత్రం అలాగే ఉండగా.. వారిని వైద్య పరీక్షల నిమిత్తం మెడికల్ రూమ్‌కు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని కూడా డిశ్చార్జ్ చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోందని, సంబంధిత అధికారులకు సమాచారం అందించామని ఎయిర్ ఇండియా వెల్లడించింది. విమానంలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం వల్ల ఇలా జరిగి ఉండొచ్చని కొందరు అనుమానిస్తున్నారు. అయితే ప్రయాణికుల క్యాబిన్‌లో ఆక్సిజన్ స్థాయిలు తగ్గితే, ఆక్సిజన్ మాస్క్‌లు పైనుంచి స్వయంచాలకంగా కిందకు వస్తాయి. ఈ విమానంలో అలాంటి సంఘటన జరగనందున.. క్యాబిన్ ప్రెషర్ తగ్గడం వల్ల ఈ సమస్య వచ్చి ఉండకపోవచ్చని ఒక అధికారి అభిప్రాయపడ్డారు. మరోవైపు ఫుడ్ పాయిజన్ (ఆహార విషాహారం) వల్ల ఈ పరిస్థితి తలెత్తి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే విమానాన్ని నడిపిన పైలట్లకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాలేదు. సాధారణంగా ప్రయాణికులకు భోజనం అందించిన తర్వాతే పైలట్లకు ఆహారం ఇస్తారు. అంతేకాకుండా కమాండర్, ఫస్ట్ ఆఫీసర్లకు వేర్వేరు కిచెన్ల నుంచి భోజనం అందిస్తారు. ఇది ఒక కిచెన్‌లో ఏదైనా సమస్య ఉన్నప్పటికీ.. ఇద్దరు పైలట్లకు ఒకేసారి సమస్య రాకుండా నిరోధించడానికి తీసుకునే ఒక భద్రతా చర్య. దీనివల్ల విమాన భద్రతకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉంటుంది.

ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం నేపథ్యంలో.. ప్రస్తుతం బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాలపై నిఘా పెంచారు. ఈ ఘటనకు గల ఖచ్చితమైన కారణాలను కనుగొనడానికి ఎయిర్ ఇండియా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. ప్రయాణికులకు మరియు సిబ్బందికి కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా చింతిస్తున్నట్లు తెలిపింది.

## ఇరాన్ నుంచి భారత్ చేరిన మరో 292 మంది



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. తాజాగా ఇరాన్ నుంచి మరో 292 మంది భారతీయులు న్యూఢిల్లీ చేరుకున్నారు. మసాద్ నుంచి వీరంతా ప్రత్యేక విమానంలో మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు న్యూఢిల్లీ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకున్నట్టు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. ఇరాన్ నుంచి ఇంతవరకూ 2,295 మంది భారతీయులను వెనక్కి తీసుకు వచ్చినట్టు జైశ్వాల్ చెప్పారు. వీరితో పాటు ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న 165 మంది భారతీయులను ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన సి-17 మిలటరీ రవాణా విమానంలో భారత్‌కు తీసుకువచ్చారు. ఢిల్లీ విమానాశ్రయంలో వీరిని కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ రిసీవ్ చేసుకున్నారు.

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతుండటంతో అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత వారంలో 'ఆపరేషన్ సింధు'ను చేపట్టింది. భారతీయులను తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం తమ గగనతలాన్ని తెరవడంతో అక్కడి భారతీయులను ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్నారు. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు జరుపుతుండటంతో ఇజ్రాయెల్‌లోని భారతీయులనూ 'ఆపరేషన్ సిందూర్'తో వెనక్కి రప్పిస్తున్నారు.

## నా జీవితం పూర్తిగా మారిపోయింది..

### భర్త, పిల్లలతో కలిసి భారత్‌లో స్థిరపడిన అమెరికా మహిళ




**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా ప్రపంచ దేశాల నుంచి అమెరికా వెళ్లి స్థిరపడాలని చాలా మంది భావిస్తారు. అందుకోసం ఎన్నో కలలు కంటారు. మన దేశం నుంచి కూడా ఏటా ఎంతోమంది భారతీయులు.. అమెరికా వెళ్లి అక్కడే చదువు, ఉద్యోగాలు, వ్యాపారాలు చేసి.. అక్కడే స్థిరపడుతూ ఉంటారు. కానీ ఒక మహిళ మాత్రం అమెరికాను వదిలేసి.. భారత్‌కు వచ్చి స్థిరపడింది. తాను ఒక్కతే కాకుండా.. ఆమె భర్త టిమ్, ముగ్గురు పిల్లలను కూడా తీసుకుని వచ్చి భారత్‌లో గత 4 ఏళ్లుగా జీవిస్తోంది. 2021లో అమెరికా నుంచి భారత్‌కు వచ్చిన క్రిస్టెన్ ఫిషర్ అనే మహిళ అమెరికాలో సాధారణ జీవితాన్ని వదిలేసి వచ్చేసింది. ఈ సందర్భంగా గత 4 ఏళ్లుగా భారత్‌లో జీవితాన్ని ఆస్వాదిస్తూ.. తన హృదయం, దృక్పథాన్ని మార్చినందుకు మన దేశానికి థ్యాంక్స్ చెబుతోంది. అమెరికాతో పోల్చితే భారత్‌లో నివసించేందుకు తక్కువ ఖర్చులు అవుతున్నాయని.. అంతేకాకుండా తమ వెబ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ద్వారా డాలర్లలో సంపాదిస్తూ.. ఇక్కడ రూపాయల్లో ఖర్చు చేయడం వల్ల తమ వద్ద ఆర్థికంగా ఎలాంటి లోటు లేదని తాజాగా క్రిస్టెన్ ఫిషర్ వివరించారు. ఈ సందర్భంగా భారత్‌తో ఏర్పడిన ఈ ఆత్మీయ సంబంధం తమ జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇచ్చిందని క్రిస్టెన్ ఫిషర్ ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన పోస్ట్‌లో వెల్లడించారు. మనకు ఉన్నది ఒకే ఒక జీవితం అని.. దాన్ని ఎలా జీవించాలి అనే ప్రశ్నను తనకు తాను వేసుకున్న క్రిస్టెన్ ఫిషర్.. తన జీవితాన్ని మార్చే నిర్ణయం తీసుకుంది. అమెరికాలో తనకు ఉన్న సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలి.. భర్త, కుమార్తెలతో కలిసి భారత్‌లో నివసిస్తోంది. అయితే ఇలా వచ్చేసినందుకు తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని.. కేవలం కృతజ్ఞత మాత్రమే ఉందని క్రిస్టెన్ ఫిషర్ 4 ఏళ్ల తర్వాత చెబుతోంది.

దీంతో క్రిస్టెన్ ఫిషర్ చేసిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా తన కుటుంబం అమెరికా నుంచి భారత్‌కు రావడానికి ప్రేరేపించిన క్షణాన్ని క్రిస్టెన్ ఫిషర్ వెల్లడించింది. తన జీవితాన్ని ఎటు వైపు తీసుకెళ్లాలో అది తన కంట్రోల్‌లోనే ఉందని తనకు తెలుసని.. తాను అమెరికాలో అందరిలాగే జీవించవచ్చని లేదా ధైర్యంగా ముందడుగు వేసి అసాధారణ నిర్ణయాన్ని తీసుకోవచ్చని తెలిపింది. భారత్‌లో స్థిరపడినప్పటి నుంచి.. క్రిస్టెన్ ఫిషర్స్ తమ కుటుంబ ప్రయాణానికి సంబంధించిన చిన్న చిన్న విషయాలను వీడియోలు తీసుకుని వాటి ద్వారా ఒక డాక్యుమెంట్ తయారు చేసుకుంటున్నారు. ఇవి భారత్‌లో వారు సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించడం, స్ట్రీట్ ఫుడ్ టేస్ట్ చేయడం, చిన్న పట్టణాల్లో ఆనందాలు, ప్రత్యేక అవసరాలు ఉన్న కుమార్తెను దత్తత తీసుకోవడం వంటివి ఉన్నాయి. గత నాలుగేళ్లుగా తాను అద్భుతమైన వ్యక్తులను కలుసుకున్నానని.. కొన్ని అద్భుతమైన ప్రదేశాలను చూశానని పేర్కొంది. కొన్ని అద్భుతమైన ఆహారాలను రుచి చూశానని.. తన హృదయాన్ని శాశ్వతంగా మార్చుకున్నానని వెల్లడించింది. భారత్ తన జీవితాన్ని మార్చిందని.. నేను ఎప్పటికీ మునుపటిలా ఉండనని చెప్పింది. ఈ క్రిస్టెన్ ఫిషర్స్, టిమ్ జంటకు సంబంధించిన వీడియోలను వారిద్దరి పేర్లతో ఉన్న ఇన్‌స్టాగ్రామ్ పేజీ ద్వారా షేర్ చేశారు. అయితే ఇలా వారు అమెరికా నుంచి భారత్‌లోకి వచ్చి స్థిరపడటం అనే సాహసోపేతమైన నిర్ణయం కేవలం ఎమోషనల్ కాదని.. మరికొంత మందికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇక అమెరికా నుంచి భారత్‌కు మారడం వెనుక ఉన్న ఫైనాన్షియల్ లాజిక్‌ను క్రిస్టెన్ ఫిషర్ వివరించారు. ఆ ఇద్దరి జంట వెబ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీని నడుపుతున్నారు. ఇది ఎక్కువగా విదేశీ క్లైయింట్‌లకు సేవలు అందిస్తుంది. దీంతో తాము యుఎస్ డాలర్లలో సంపాదిస్తూ.. భారతీయ రూపాయల్లో ఖర్చు చేస్తున్నట్లు తెలిపింది. తక్కువ జీవన వ్యయం ఉన్న భారత్ వంటి దేశానికి.. పాశ్చాత్య దేశాల నుంచి ఎవరైనా మారడం చాలా సులభమని.. ఇది ఆదాయాన్ని పెంచుకోవడానికి, వ్యాపారాన్ని వృద్ధి చేయడానికి అనుమతిస్తుందని పేర్కొంది.

## సక్రమంగా పనిచేయడం లేదు.. అధికారుల్లో నిర్లక్ష్యం పెరిగింది



**బెంగళూరు-నవభూమి:** గృహనిర్మాణ శాఖలో ఇళ్లు మంజూరు కావాలంటే లంచం ఇవ్వాల్సిందేనని సీనియర్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో సంచలనం కలిగించాయి. అయితే ఆ సంఘటన మరువకముందే బెళగావి జిల్లా కాగవాడ ఎమ్మెల్యే రాజుకాగె ప్రభుత్వ తీరును తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. బెళగావిలో మీడియాతో మాట్లాడిన ఆయన మా ప్రభుత్వంలో ఏ అధికారి సక్రమంగా పనిచేయడం లేదని, పాలనా వ్యవస్థ సంపూర్ణంగా దారి తప్పిందని ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ చెప్పింది అబద్ధం కాదని, అంతా వాస్తవమేనన్నారు. బీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మించిన రీతిలో తన పరిస్థితి ఉందన్నారు. మా నియోజకవర్గానికి 25 కోట్ల రూపాయలు గ్రాంట్లు మంజూరు చేశారని, వర్క్ ఆర్డర్ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. దీన్నిబట్టి ఏమని అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు.

తన మనసు తీవ్రంగా బాధ కలుగుతోందన్నారు. నేను సైతం రాజీనామా ఇచ్చే పరిస్థితిలో ఉన్నానని, రెండు రోజుల్లో రాజీనామా చేసినా ఆశ్చర్యం లేదన్నారు. రాజుకాగె ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా... లేదా కార్పొరేషన్ పదవికి రాజీనామా చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. రాజుకాగె అసంతృప్తిపై బెళగావిలో రాజ్యసభ సభ్యుడు ఈరణ్ణకడాడి స్పందిస్తూ రాజీనామా చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదన్నారు. మీ ముఖ్యమంత్రి చేత రాజీనామా ఇప్పించి ప్రజలవద్దకు వెళితే సరైన నిర్ణయం సాధ్యమన్నారు. బీజేపీలోకి ఎవరు వచ్చినా స్వాగతిస్తానన్నారు. రాజుకాగె 2019లో బీజేపీని వీడి కాంగ్రెస్?లో చేరి కాగవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అయ్యారు. కాగా రాయచూరులో సీఎం సిద్దరామయ్య స్పందిస్తూ రాజుకాగెను పిలిపించి మాట్లాడతానని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

## సోషల్ మీడియాలో అలాంటి పోస్టు పెడుతున్నారా.. 3 ఏళ్ల జైలు శిక్ష, బీ అలర్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** రోజురోజుకూ సోషల్ మీడియాలో పెరుగుతున్న విద్వేషపూరిత పోస్టులను అరికట్టేందుకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం కొత్త చట్టాన్ని తీసుకువస్తోంది. ఈ చట్టం ద్వారా సోషల్ మీడియాలో విద్వేషాలు వ్యాప్తి చేయాలని భావించే వారికి కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. జిల్లా అధికారులకు మరిన్ని అధికారులు ఇవ్వడం ద్వారా ఈ చట్టం కింద సమాజంలో శాంతిని నెలకొల్పాలని కర్ణాటకలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భావిస్తోంది.

సోషల్ మీడియాలో విద్వేషపూరిత ప్రసంగాలకు అడ్డుకట్ట వేయడానికి కర్ణాటకలోని సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకురానుంది. ఈ చట్టం ప్రకారం సోషల్ మీడియాలో ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తే నాన్ బెయిలబుల్ కేసులతో పాటు జైలు శిక్ష, జరిమానా కూడా విధిస్తారు. 'కర్ణాటక హేట్ స్పీచ్, హేట్ క్రైమ్స్ బిల్లు 2025' పేరుతో ఈ చట్టాన్ని తీసుకురానున్నారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లను నియంత్రించడానికి.. వాటిని అడ్డుకునే అధికారాన్ని జిల్లా స్థాయి అధికారులకు కట్టబెట్టేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తే.. అలాంటివారికి బెయిల్ ఇవ్వకుండా కేసు నమోదు చేయడమే ఈ బిల్లులోని కీలక అంశం. సోషల్ మీడియా సంస్థలు, టెలికం కంపెనీలు రెచ్చగొట్టే కంటెంట్ ప్రసారం చేస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశాలు ఉన్నాయి. ద్వేషపూరిత ప్రసంగాలకు ఆర్థికంగా సహాయం చేసినా, ఇతర సహాయం చేసినా వారిని కూడా దోషులుగా పరిగణించనున్నారు.

కర్ణాటక రాష్ట్రంలో మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లు, మేజిస్ట్రేట్లు.. ర్యాలీలు, బహిరంగ సభలు, లౌడ్ స్పీకర్ల వినియోగం వంటి వాటిని 30 రోజుల పాటు నిషేధించే అవకాశాన్ని ఈ చట్టం ద్వారా కల్పించనున్నారు. అవసరమైతే ఈ నిషేధాన్ని 60 రోజులకు కూడా పొడిగించవచ్చని తెలుస్తోంది. ఈ బిల్లులో భావ ప్రకటన స్వేచ్ఛను ఎప్పటిలాగే కొనసాగిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. అంటే ఎవరి అభిప్రాయాలను వారు స్వేచ్ఛగా చెప్పవచ్చు.. కానీ అది విద్వేషానికి దారి తీసే విధంగా ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కర్ణాటక ప్రభుత్వ అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజలకు అవగాహన కల్పించే ప్రచారాలు కూడా నిర్వహించనున్నారు. ఈ బాధ్యతలను మానవ హక్కుల సంఘం, మహిళా కమిషన్ లాంటి సంస్థలకు అప్పగించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర శాసనసభ పర్యవేక్షణతో పాటు ఈ చట్టం అమలుకు అవసరమైన నియమాలను రూపొందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే, కర్ణాటక ప్రభుత్వం డిజిటల్ మీడియాలో విద్వేషాలు వ్యాప్తి చేసే వారిని కట్టడి చేసే అవకాశం ఉంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే విద్వేషపూరిత ప్రసంగం చేస్తే నాన్ బెయిలబుల్ కేసులతో పాటు 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5 వేలు ఫైన్ విధించేలా చట్టం తీసుకొస్తుందని స్పష్టంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.




# పిండి.. ఫ్రిజ్‌లో వద్దు!

చాలా ఇళ్లలో టిఫిన్ అంటే.. ఇడ్లీలు, దోశలే! వీటిని సిద్ధం చేయాలంటే మాత్రం.. ఎంతోకొంత ప్రయాస పడాల్సిందే! కావాల్సినవన్నీ ముందురోజే నానబెట్టుకోవడం.. పిండి రుబ్బుకోవడం.. పెద్ద తతంగమే! దాంతో చాలామంది వారానికి సరిపడా పిండిని ఒకేసారి రుబ్బుకుంటారు. ఫ్రిజ్‌లో నిల్వ చేస్తుంటారు. అయితే.. రుబ్బిన పిండిని ఇలా ఫ్రిజ్‌లో రోజుల తరబడి పెట్టుకోవడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని నిపుణులు చెబుతున్నారు.ఫ్రిజ్‌లో ఉంచినప్పటికీ.. రుబ్బిన పిండిపై బ్యాక్టీరియా, ఫంగస్ లాంటివి సులభంగా పెరుగుతాయి. దాంతో చేసిన ఆహార పదార్థాలు అనారోగ్యాన్ని కలిగిస్తాయి. నీటిలో నానబెట్టిన కొన్నిరకాల పప్పు దినుసులు ఇట్టే పులిసిపోతాయి. అంటే.. వాటిపై ఈస్ట్ పెరిగిందని అర్థం. రెండుమూడు రోజులపాటు అలాగే ఉంచేస్తే.. ఈస్ట్ మరింత పెరిగిపోతుంది. దీన్ని కొద్దిమొత్తంలో తీసుకుంటే ఫర్వాలేదు కానీ, మోతాదుకు మించితే శరీరంలో అలర్జీలకు కారణం అవుతుంది. ఎక్కువగా పులిసిన పిండి.. జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. జీవక్రియ రేటును ప్రభావితం చేస్తుంది. పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు హాని కలిగిస్తుంది. పేగుల ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. ఆ పిండితో చేసిన ఆహార పదార్థాలను తింటే.. కడుపులో గ్యాస్, విరేచనాలు ఇతర జీర్ణ సమస్యలు చుట్టుముడతాయి.



# జిమ్‌కి వెళుతున్నారా? ముందు ఇవి తెలుసుకోండి!



వ్యాయామం చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ జిమ్‌కి వెళ్లడం వల్ల బానపొట్ట తగ్గే అవకాశం పెరుగుతుంది. అదనపు క్రొవ్వులు కరిగి శరీరం ఆకర్షణీయంగా మారుతుంది. కండరాలు బలపడతాయి. శరీర దారుఢ్యం పెరుగుతుంది. అయితే దీనికోసం గంటల తరబడి జిమ్‌లో మగ్గిపోవడం అవసరం లేదు. ఒత్తిడిని పెంచేలా కాదు, ఒత్తిడిని తగ్గించేలా వ్యాయామం ఉండాలి. ప్రతి ఒక్కరూ తమ శరీర పరిస్థితికి అనుగుణంగా ట్రైనర్ సూచనలతో వర్కౌట్‌లు చేయాలి.


జిమ్‌కి వెళ్లే ప్రతి రోజు, మొదట శరీరాన్ని కొద్దిగా సాగదీయాలి. ఇది కండరాల సడలింపునిస్తుంది. తొందరగా బరువులు ఎత్తకూడదు. మొదట చిన్న బరువులతో ప్రారంభించి, క్రమంగా సామర్థ్యం పెరిగేలా చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల జీవక్రియలు మెరుగుపడతాయి. ఎప్పుడైనా వేళ్లు లేదా మణికట్టల్లో నొప్పి వచ్చినట్లయితే, రెండు రోజుల పాటు బరువులు ఎత్తడాన్ని ఆపాలి. శరీరాన్ని వినాలి, శరీర సంకేతాలను అర్థం చేసుకోవాలి.

ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఉంటే శరీరం అలసిపోతుంది. కనుక వారంలో ఒక్కరోజైనా విశ్రాంతి తీసుకోవడం ఉత్తమం. ఇది కండరాలకు తిరిగి శక్తిని అందిస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు శ్వాసపై నియంత్రణ చాలా ముఖ్యం. బిగపట్టడం, శ్వాస ఆపడం వంటి పనులు తగవు. బదులుగా మెల్లగా శ్వాస తీసుకోవడం, వదలడం ద్వారా శరీరానికి ఆక్సిజన్ సమృద్ధిగా అందుతుంది. ఇది శక్తిని పెంచుతుంది.

వ్యాయామంతో పాటు పోషకాహారం తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఉదాహరణకు గుడ్లు, పాలు, బాదం, శనగలు, బఠానీలు, పప్పులు, తాజా పండ్లు, కూరగాయలు వంటివి తినాలి. ఇవి కండరాల బలానికి తోడ్పడతాయి.

చివరిగా, జిమ్ చేసే సమయంలో వ్రేళ్లలో వాపు, నొప్పి, కీళ్ల కదలికల్లో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించడం మంచిది. ఆరోగ్యం నష్టపోకుండా, ఆకర్షణీయంగా ఉండే శరీరాన్ని సురక్షితంగా తయారుచేసుకోవాలంటే, వ్యాయామంతో పాటు జాగ్రత్తలూ కూడా అంతే ముఖ్యం.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి శక్తి తాత్వికతతో నిండినదిగా గుర్తింపు పొందింది. ఆ శక్తిని ఆడబిడ్డగా భావించి ఇంటికి ఆహ్వానించడం ద్వారా మహిళా పరంపరల ఆత్మబలాన్ని బోనాల పండుగ ప్రతిబింబిస్తుంది. ఇది కేవలం ఉత్సవం కాదు ఇది తెలంగాణ తల్లి గుండె చప్పుడు. ఈ పండుగలో మహిళల పాత్రే కేంద్రబిందువు.ఆషాఢ మాసంలో తొలి ఆదివారంతో ప్రారంభమయ్యే బోనాల పండుగ, గొల్కొండ జాగదాంబిక ఆలయంలో తొలి బోనం సమర్పణతో మొదలవుతుంది. ఆ తర్వాత నెల రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న శక్తి పీఠాలన్నింటిలోనూ అమ్మవారికి బోనాలర్పణ జరుగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుండి జూలై 26 వరకు ఈ శక్తిసంధ్యలు కొనసాగనున్నాయి.

బోనం అంటే కేవలం బియ్యం, పెరుగు, జాగెరేలతో నింపిన పాత్ర కాదు... అది భక్తి, బాధ్యత, కుటుంబ బంధాల మేళవింపు. పుట్టింటికి వచ్చిన అమ్మవారికి నైవేద్యంగా ఈ బోనాన్ని సమర్పించడం, ఆ తరువాత సారెతో తిరిగి అమ్మవారిని అత్తవారింటికి (ఆలయం) పంపించడం అనేది తల్లితనాన్ని, ఆడబిడ్డకు ఇచ్చే గౌరవాన్ని చాటుతుంది. ప్రతి ఆడపిల్ల తానే ఒక శక్తిస్వరూపం అని గుర్తు చేసే వేళ ఇది.

ఇలాంటి వేళల్లో మహిళల ఆక్రోశాలే కాదు, ఆశలూ కూడా అమ్మవారి ఎదుట అర్పణ అవుతాయి. వారి కోసం కుటుంబమంతా సమిష్టిగా కదలడం, అమ్మవారికి ఊరూరి ఊపిరినివ్వడం, కళలు, వంటలు, భక్తి గీతాలతో గ్రామీణం నుండి నగరం వరకూ వెలిగే ఈ పండుగ తెలంగాణ తాత్విక చైతన్యానికి నిదర్శనం.

బోనాల వేళ మహిళలు పట్టు చీరలతో, పసుపు కుంకుమలతో, తలపై బోనాలతో అలరించిన రూపం ఒక్కసారి చూసినవాళ్లెవ్వరైనా మరిచిపోలేరు. అమ్మవారికి తమ బోనం సమర్పించే క్షణం కోసం స్త్రీలు నెలల తరబడి సిద్ధమవుతారు. ప్రతి బోనం వెనక ఎన్నో కోరికలు ఉంటాయి తన పిల్లల రక్షణ కోసమా, కుటుంబ సంక్షేమం కోసమా, భర్త ఆరోగ్యం కోసమా... అందులో ఆమె జీవితం ఉంటుంది.

ఇటీవల కాలంలో యువతీ యువకులు కూడా పల్లకీ ఉత్సవాల్లో, పాత చీరల నుండి సరికొత్త డిజైన్‌లతో తయారయ్యే బోనాల దుస్తుల్లో, డిజిటల్ భక్తి గీతాల్లో భాగమవుతున్నారు. ఆదర్శవంతమైన సంప్రదాయాన్ని ఆధునీకరణతో జత చేయడం, ఆధ్యాత్మికతను ఆధునిక సమాజంలో కొనసాగించడమంటే అదే.

ఇక హైదరాబాద్‌లో మల్లికార్జున స్వామి, మహంకాళి దేవాలయాలు, లాల్‌దర్వాజ, ఉజ్జయిని మహంకాళి ఆలయాల వద్ద జరిగే బోనాల ఉత్సవాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ప్రతి ఒక్కరిలో తల్లి శక్తిని చూచే ఈ పండుగలో మహిళల ఉత్సాహం విశేషంగా కనిపిస్తుంది.

**బోనాల పండుగ ఎందుకు జరుపుకుంటారు?**

శక్తికి చేసిన మొక్కుబడి, సమాజానికి ఇచ్చే సందేశం

తెలంగాణలో ప్రతి ఆషాఢ మాసం వచ్చిందంటే, శక్తి ఊపిరితో ఊరంతా ఉలిక్కిపడుతుంది. గోల్కొండ నుంచి ప్రారంభమయ్యే బోనాల పండుగ నెలరోజుల పాటు అమ్మవారి జయజయకారాలతో విస్తరించుతుంది. కానీ... అసలు ఈ పండుగ ఎందుకు జరుపుకుంటున్నాం? బోనం ఎప్పుడు, ఎందుకు రూపుదిద్దుకుంది?

ఈ పండుగ మూలాన్ని వెనక్కి వెళ్తే 18వ శతాబ్దంలోకి తీసుకెళ్తుంది. హైదరాబాద్‌లో ప్లేగు వ్యాధి ఉధృతంగా ఉన్న కాలంలో ప్రజలు అమ్మవారిని ప్రార్థిస్తూ మొక్కుబడి చేశారు ు "ఊరిని కాపాడితే, మేము నీకు బోనం సమర్పిస్తాం." వ్యాధి అదుపులోకి వచ్చిన తరువాత, ఆ నమ్మకంతో బోనాలు సమర్పించడం ప్రారంభమైంది. అప్పుడు మొదలైన మొక్కుబడి సంప్రదాయం, ఈరోజు భక్తి భావంతో కూడిన రాష్ట్రపండుగగా మారింది.

బోనం అంటే భక్తి చలనం. బియ్యం, పెరుగు, బెల్లం, తామరాకు, కర్పూరం ు ఇవన్నీ కలసి అమ్మవారికి సమర్పించేది. ఇది పూజకార్యం మాత్రమే కాదు ు ఇది స్త్రీ శక్తికి సమర్పించే అభిమానం. ఆడబిడ్డను పుట్టింటికి తీసుకురావడం, సత్కారించడం, సారెతో పంపించడం అన్నీ మహిళా గౌరవానికి చిహ్నాలు. ఈ పండుగలో ప్రతి స్త్రీ తానే శక్తిస్వరూపమని గుర్తుచేసుకుంటుంది.

**వైద్యపరమైన మూలాలు:**

అనేకమందికి తెలియని కోణం ఏమిటంటే ు బోనాల కాలంలో తీసుకునే ఆహారం, శరీరానికి ఆయుర్వేద పరంగా బలాన్నిచ్చే విధంగా ఉంటుంది. బోనాల్లో వాడే పదార్థాలు పెరుగు, బెల్లం, నెయ్యి, ఉప్పు అన్నీ శరీర దృఢత్వానికి సహాయపడతాయి. వర్షాకాలపు వైరస్‌లకు ఇది ఓ సహజ ఔషధం కూడా.

ఇది కేవలం భక్తి పండుగ కాదు. ఇది సముదాయాన్ని ఒకచోట చేర్చే సాంఘిక చైతన్యం. బోనాల సందర్భంగా ఊరూరా గణేశ్ పండుగల మాదిరిగా కళలు, సంగీతం, నాటకాలు, గోవిందల పోటీలు, పల్లకీలు ు ఇవన్నీ గ్రామీణ జీవనశైలికి పట్టం కడతాయి. మహిళలకు ఇది తమ ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రదర్శించే వేదికగా మారుతుంది. ముఖ్యంగా చీరలు, అలంకారాలు, వంటల పోటీలు వంటి వాటిలో ఆడవాళ్లు ముందుంటారు.

ఇది తెలంగాణ మహిళల శక్తి పునరుద్ధరణ పండుగ. కుటుంబానికి రక్షణ కోరే ఆమె ప్రార్థన మాత్రమే కాదు, ఆమెలోని ధైర్యానికి, భక్తికి శక్తి ఇచ్చే పూజా గీతం కూడా! గోల్కొండ జగదాంబిక అమ్మ అక్కాచెల్లెళ్లైన మహంకాళి, ఎల్లమ్మ, పోచమ్మ అనే మొత్తం ఏడుగురు అక్కచెల్లెళ్లకు పండుగలో భాగంగా బోనాలు సమర్పిస్తారు. తొలిబోనం గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి సమర్పించిన తర్వాతే రాష్ట్రవ్యాప్తంగా బోనాల సంబరాలకు అంకురార్పణ జరుగుతుందని చెప్పొచ్చు. రెండో బోనం బల్కంపేట ఎల్లమ్మకు, మూడోబోనం లష్కర్‌గా పిలిచే సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, నాలుగో బోనం లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవార్లకు సమర్పించటం ఆనవాయితీ.డప్పుల మోతల మధ్య పచ్చి కుండల బోనమెత్తుకునే పెద్దముత్తైదువై కనువిందు చేస్తుంది. జాజులద్దుకున్న వాకిళ్లు, పసుపు రాసుకున్న ఆడపడుచులు, వేప కొమ్మలతో నిండిన గుమ్మాలతో నగరం ముస్తాబవైతుంది.

–షహనాజ్

# సుస్వర నిధి

**రాగయుక్తంగా పాడితే... గొంతు మగాడిలా ఉందన్నారు. అందుకు ఆమె చిన్నబుచ్చుకోలేదు. ఆ విమర్శను ఒక ప్రశంసగా తీసుకుని... ఆ గొంతునే తన ప్రత్యేకతగా మలుచుకుంది. ఆపై... 'ధూమ్ మచాలే' లాంటి దుమ్ము లేపే బీటైనా... 'డ్యాన్స్ పే చాన్స్' అంటూ హుషారెత్తించినా... '**

రాగయుక్తంగా పాడితే... గొంతు మగాడిలా ఉందన్నారు. అందుకు ఆమె చిన్నబుచ్చుకోలేదు. ఆ విమర్శను ఒక ప్రశంసగా తీసుకుని... ఆ గొంతునే తన ప్రత్యేకతగా మలుచుకుంది. ఆపై... 'ధూమ్ మచాలే' లాంటి దుమ్ము లేపే బీటైనా... 'డ్యాన్స్ పే చాన్స్' అంటూ హుషారెత్తించినా... 'షీలా కీ జవానీ'తో 'ఫిలిమ్‌ఫేర్ అవార్డు' పట్టినా... ఆమెకే చెల్లింది. గమకాల గమ్మత్తుల 'నిధి'... ఎంతటి క్లిష్టమైన బాణీ అయినా అలవోకగా ఆలపించగల గాయని... సునిధి చౌహాన్ జర్నీ ఇది.పాట ఏదైనా సునిధి చౌహాన్ గొంతులో పడితే... సుస్వరాల సంగమంలా వీనుల విందు చేస్తుంది. నాలుగేళ్లకే వేదికలెక్కి తన గాత్రాన్ని వినిపించిన ఆమె... ఆ తరువాత ఎన్నో మరపురాని గీతాలకు గొంతుగా మారింది. ప్రసిద్ధ గాయని, దివంగత లతామంగేష్కర్ మాటల్లో చెప్పాలంటే... 'సునిధి ఏ పాటనైనా అలవోకగా పాడగలదు. తన గాత్రం, శైలిలో సంగీతాభిమానులను మెప్పించగల హంగులన్నీ ఉన్నాయి. నేటి తర అత్యుత్తమ గాయని సునిధి'. ప్రముఖ సంగీత దర్శకుడు అనూ మాలిక్‌దీ అదే మాట. దాదాపు మూడు దశాబ్దాల ఆమె కెరీర్‌లో జనరంజకమైన మధుర గీతాలు ఎన్నో. ఢిల్లీలో పుట్టి పెరిగిన సునిధి... అసలు పేరు నిధి. అక్కడి 'గ్రీన్‌వే మోడ్రన్ స్కూల్'లో చదివింది. ఆమె తండ్రి దుష్యంత్ కుమార్ చౌహాన్‌ది ఉత్తరప్రదేశ్. రంగస్థల కళాకారుడు. తల్లి గృహిణి. ఆమె ప్రోద్బలం, ప్రోత్సాహంతోనే సునిధి సంగీత సాధన మొదలుపెట్టింది. నాలుగేళ్ల వయసులో స్థానిక పాటల పోటీల్లో పాల్గొంది. తండ్రి స్నేహితుల సలహాతో కాలక్షేపంగా కాకుండా సంగీతానికి ప్రత్యేకంగా సమయం కేటాయించింది సునిధి. ఎంతగా అంటే... దాని కోసం పాఠశాల విద్య పూర్తవగానే చదువుకు స్వస్తి చెప్పింది. ఒక పక్క లైవ్ షోలు చేస్తూనే... మరోవైపు తన గాత్రానికి మెరుగులు అద్దుకుంది. లతామంగేష్కర్‌కు వీరాభిమాని. ఆమె పాటలే సునిధికి ప్రేరణ. ఖాళీ సమయాల్లో ఇంట్లో ప్రముఖ గాయకుల పాటల కేసెట్లు, సీడీలు పెట్టుకొని వినడం, వాటిని సాధన చేయడం ఆమెకు బాల్యంలో అతి పెద్ద వ్యాపకం. అదే ఇప్పుడు ఆమెను విభిన్న గాయనిగా నిలబెట్టింది. ఓ వేదికపై సునిధి పాట విని ముగ్ధురాలైన నటి తబుస్సుమ్... తన షో 'తబుస్సుమ్ హిట్ పరేడ్'లో అవకాశం కల్పించారు. తనకు మంచి భవిష్యత్తు ఉందని, ముంబయిలో ఉంటే మరిన్ని అవకాశాలు వస్తాయని సునిధి తల్లితండ్రులకు తబుస్సుమ్ సూచించారు. దాంతో ఆమె కుటుంబం ముంబయికి వచ్చి స్థిరపడింది. అప్పుడు సునిధి వయసు పదొకండేళ్లు.



**తొలి అవకాశం అలా...**

సునిధికి తన షోలో అవకాశం ఇవ్వడంతోనే తబుస్సుమ్ ఆగిపోలేదు. సంగీత దర్శకులు కల్యాణ్‌జీ, ఆనంద్‌జీలకు ఆమెను పరిచయం చేశారు. సునిధి గాత్రానికి ఫిదా అయిన కల్యాణ్‌జీ... ఆమెకు మంచి భవిష్యత్తు ఉందంటూ అభినందించారు. 'నిధి' పేరును సునిధిగా మార్చింది ఆయనే. ఆ పేరు తనకు అదృష్టాన్ని తీసుకువచ్చిందని అంటుంది సునిధి. ముంబయి వచ్చిన తొలి రోజుల్లో ఆమె కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. ఎప్పుడైతే కల్యాణ్‌జీ అకాడమీలో సభ్యురాలైందో... అప్పటి నుంచి సునిధి కెరీర్ పుంజుకుంది. కల్యాణ్‌జీ బృందం 'లిటిల్ వండర్స్'లో ప్రధాన గాయనిగా కొన్నేళ్లపాటు అనేక ప్రదర్శనలు ఇచ్చింది. అయితే తన కూతురు ఎక్కడ స్టేజీ షోలతోనే ఆగిపోతుందోననే ఆందోళన ఆమె తండ్రిని వేధించింది. కానీ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంపైనే సునిధి దృష్టి పెట్టింది. అదే ఆమెకు కలిసివచ్చింది. 1995 ఫిలిమ్‌ఫేర్ అవార్డ్స్ వేడుకలో 'లిటిల్ వండర్స్' ట్రూపు తరుపున గీతాలు ఆలపించింది. అది అక్కడే ఉన్న సంగీత దర్శకుడు ఆదేశ్ శ్రీవాస్తవకు ఎంతో నచ్చింది. వెంటనే పిలిచి తన చిత్రం 'శాస్త్రా'లో పాడించారు. పదకొండేళ్ల వయసులో 'లడకీ దివానీ దేఖో' అంటూ ఉదిత్ నారాయణ్‌తో కలిసి ఆ చిత్రంలో ఆలపించిన గీతంతో సునిధి పాటల ప్రయాణం ప్రారంభమైంది.


**దశ తిరిగింది...**


అదే సంవత్సరం డీడీ నేషనల్ చానల్ మొట్టమొదటి సింగింగ్ రియాలిటీ షో 'మేరీ ఆవాజ్ సునో' విజేతగా నిలిచి, లతామంగేష్కర్ ట్రోఫీ గెలుచుకుంది సునిధి. దాంతోపాటు తొలి సోలో ఆల్బమ్ 'అయిరా గెయిరా నాతు కైరా' విడుదలైంది. అయితే అది చిల్డ్రన్స్ ఆల్బమ్‌గా ప్రాచుర్యం పొందడంతో సునిధి ఆలోచనలో పడింది. తన ప్రతిభకు మెరుగులు అద్దుకోవాలన్న ఉద్దేశంతో గౌతమ్ ముఖర్జీ వద్ద శాస్త్రీయ సంగీతం అభ్యసించింది. రెండేళ్లపాటు బ్యాగ్రౌండ్ వోకలిస్ట్‌గా పని చేసింది. ఈ క్రమంలోనే గాయకుడు సోనూ నిగమ్... ఆమెను సంగీత దర్శకుడు సందీప్ చౌతాకు పరిచయం చేశాడు. ఆయన అప్పుడు రామ్‌గోపాల్‌వర్మ 'మస్త్' చిత్రానికి బాణీలు సమకూర్చే పనిలో ఉన్నారు. రెండు వారాల్లో సునిధితో టైటిల్ ట్రాక్‌తో పాటు 'రుకి రుకిసీ జిందగీ', 'సునా థా' పాటలు పాడించారు. 'రుకి రుకిసీ జిందగీ' పాటకు ఆమెకు 'ఆర్డీ బర్మన్' ఫిలిమ్‌ఫేర్ అవార్డు దక్కింది. ఉత్తమ గాయనిగా నామినేట్ అయింది. దాంతో సునిధి దశ తిరిగిపోయింది. ఆ ఏడాది చివరలో ఆనంద్‌మిలింద్ 'జాన్వర్', శ్రీవాస్తవ 'దహేక్', 'బడే దిల్‌వాలే'లో అవకాశాలు వచ్చాయి. మరుసటి ఏడాది, అంటే 2000లో అనూమాలిక్ స్వరకల్పనలో విడుదలైన 'ఫిజా'లో 'మెహబూబ్ మేరే' విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ నాటి నుంచి నేటి వరకు ఆమె పాటల ప్రవాహం కొనసాగుతూనే ఉంది.

వందల గీతాలు...రెండు ఫిలిమ్‌ఫేర్ అవార్డులు గెలుచుకున్న సునిధి... ఇప్పటివరకు పద్నాలుగు వందలకు పైగా సినీ గీతాలు ఆలపించింది. వాటిల్లో పదుల సంఖ్యలో సూపర్‌హిట్ తెలుగు పాటలు కూడా ఉన్నాయి. ఒక్క హిందీలోనే కాకుండా తమిళం, కన్నడ, మళయాళం, అస్సామీ, బెంగాలీ, భోజ్‌పురీ తదితర భాషల్లో తన గాత్ర మాధుర్యంతో అలరించింది. శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్‌చేంజర్'లో 'జరగండి జరగండి' పాటతో తెలుగు ప్రేక్షకులను మరోసారి పలుకరించింది సునిధి.

సవాళ్లను అధిగమించి...పాటల ప్రపంచంలో అప్రతిహతంగా సాగిపోతున్న సునిధి... వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొంది. సవాళ్లను అధిగమించింది. కెరీర్ ఆరంభంలో కొందరు మగాడి గొంతులా ఉందని తనను విమర్శించినా దాన్ని ఆమె ఒక అభినందనగా తీసుకుంది. 'అందుకు నేను బాధపడలేదు. ఈ గొంతు నాకు భగవంతుడు ఇచ్చిన వరంగా భావించాను. దానికి తగిన పాటలు ఇచ్చి సంగీత దర్శకులు నన్ను ప్రోత్సహించారు' అంటూ ఓ సందర్భంలో చెప్పింది ఈ గాయని. అయితే క్లిష్ట సమయంలో తనపై నమ్మకం ఉంచి, తనకు మద్దతుగా నిలిచిన అనూమాలిక్‌ను ఎప్పటికీ మర్చిపోనంటుంది. "అజ్‌నబీ' చిత్రం కోసం నాతో 'మేరీ జిందగీ మే' పాట పాడించాలని అనూమాలిక్ అనుకున్నారు. అప్పటివరకు ఐటెమ్ సాంగ్స్ పాడిన నాతో రొమాంటిక్ సాంగ్ పాడించడానికి చిత్ర దర్శకులు అబ్బాస్–మస్తాన్ ఒప్పుకోలేదు. కానీ అనూమాలిక్ పట్టు విడవలేదు. 'సునిధి మాత్రమే ఈ పాటు పాడుతుంది' అని వారికి తెగేసి చెప్పారు. చివరకు ఆయన మాటే గెలిచింది. ఆ పాట సూపర్‌హిట్ అయింది. వాస్తవానికి ఓ పేరున్న గాయకునితో పాడించాలనుకున్న గీతం అది. ఇక అక్కడి నుంచి నాకు వరుసపెట్టి రొమాంటిక్ సాంగ్స్ కూడా వచ్చాయి" అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది సునిధి.

పెళ్లి... విడాకులు... పెళ్లి...పద్దెనిమిదేళ్లకే బాబీ ఖాన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్న సునిధి... ఏడాది తరువాత అతడి నుంచి విడిపోయింది. అది తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పుగా అభివర్ణించింది. 'అయితే ఆ అనుభవం నాలో ఎంతో పరిణతి తీసుకువచ్చింది. అయితే ఇలాంటి విషయాల్లో సమాజం ఎప్పుడూ మహిళలనే తప్పు పడుతుంది. పెళ్లయ్యాక మా ఇద్దరి దారులు వేరని తెలిసింది. ఒకరికి ఒకరం సరిపోమని అర్థమైంది. దాంతో విడిపోవాలనుకున్నాం. అంతకుమించి మా వైవాహిక బంధంలో ఎలాంటి గొడవలు, గందరగోళాలూ లేవు. మేం విడిపోయాక కొందరు నన్ను కించపరిచేలా మాట్లాడారు. కాలం మారుతోంది. కానీ దాంతో పోటీపడలేక ఆగిపోయినవారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు. వాటికి నేను విలువ ఇవ్వను' అంటూ నాటి రోజులు గుర్తు చేసుకున్న సునిధి... 2012లో సంగీత దర్శకుడు హితేష్ సోనిక్‌తో కలిసి ఏడడుగులు వేసింది. వారికి ఒక కుమారుడు.






# కొనసాగిన యుద్ధ భయాలు

**ముంబై-నవభూమి:** ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధంలో అమెరికా కూడా జోక్యం చేసుకోవడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. ఇరాన్‌కు చెందిన మూడు కీలక అణు కేంద్రాలపై అమెరికా బాంబు దాడుల నేపథ్యంలో స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ ఒక దశలో 931 పాయింట్లకు పైగా పతనమై 81,476 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 511.38 పాయింట్ల నష్టంతో 81,896.79 వద్ద స్థిరపడింది. నిఫ్టీ మళ్లీ 25,000 స్థాయినికి కోల్పోయింది. 140.50 పాయింట్లు క్షీణించి 24,971.90 వద్ద ముగిసింది. ఐటీ, టెక్నాలజీ, ఆటో స్టాక్స్‌లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు పాల్పడటం ఇందుకు కారణం. ముడిచమురు ధరలు మళ్లీ ఎగబాకిన నేపథ్యంలో ఇంధ నం, ఎయిర్‌లైన్స్, పెయింట్స్ కంపెనీల షేర్లలోనూ ఉదయం అమ్మకాలు పెరిగినప్పటికీ, సెషన్ చివరికల్లా మళ్లీ కోలుకోగలిగాయి. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 21 నష్టపోయాయి. ఇన్ఫోసిస్ షేరు 2.29 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. ఎల్ అండ్ టీ, హెచ్‌సీఎల్ టెక్ కూడా రెండు శాతానికి పైగా తగ్గాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 23 పైసలు క్షీణించి రూ.86.78 వద్ద ముగిసింది. అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ ధర ఒక దశలో 0.49 శాతం పెరిగి 77.39 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
బుధవారం
25 । జూన్ । 2025

# ఇన్వెస్టర్లకు బిగ్ న్యూస్




**ముంబై-నవభూమి:** స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు ఎక్కువగా ఐపీఓల కోసం చూస్తుంటారు. లిస్టింగ్ గెయిన్స్ ఎక్కువగా ఉంటాయని భావిస్తారు. అయితే, అలాంటి వారందరిగీ ఇది బిగ్ న్యూస్. వాల్‌మార్ట్ నేతృత్వంలోని దిగ్గజ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్ పే పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.12,750 కోట్ల సమీకరణ కోసం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపీఓల సందడి మళ్లీ మొదలైపోయింది. ఈ వారం ఏకంగా 13 కంపెనీల పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ మొదలవుతోంది. లిస్టింగ్ గెయిన్స్ కోసం చూస్తున్న ఇన్వెస్టర్లకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. అయితే, ఎక్కువ మంది మదుపరులు ప్రధానంగా ప్రముఖ, అత్యంత ఆదరణ గల కంపెనీల ఐపీఓల వైపు చూస్తుంటారు. అలాంటి వారందరికీ ఇది బిగ్ బిగ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే, మన దేశంలో యూపీఐ చెల్లింపుల్లో అత్యంత ఆదరణ పొందిన ప్రముఖ ఫిన్ టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్ పే పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఏకంగా రూ.12,500 కోట్ల మేరు సమీకరించాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం. వాల్‌మార్ట్ నేతృత్వంలోని ఫిట్ టెక్ ప్లాట్ ఫామ్ ఫోన్ పే ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా 1.5 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12,750 కోట్లు సమీకరించేందుకు సిద్ధమైంది. ఇందుకు అనుమతులు కోరుతూ, ముసాయిదా పత్రాలను ఈ ఏడాది 2025, ఆగస్టు నెలలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూ కోసం కంపెనీ విలువను 15 బిలియన్ డాలర్లుగా అంటే దేశీయ కరెన్సీలు రూ.1,27,500 కోట్ల మేర ఉన్నట్లు లెక్కగడుతున్నట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే, కంపెనీ ఐపీఓ ప్రణాళికలో మార్పులు ఉండవచ్చని అంచనా వేస్తున్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూ నిర్వహణ కోసం కోటక్ మహీంద్రా బ్యాంక్, జేపీ మోర్గాన్ ఛేజ్, మోర్గాన్ స్టాన్లీ, సిటీ గ్రూప్ వంటి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులను ఫోన్ పే ఖరారు చేసినట్లు సమాచారం. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (%ఖూ×%) చెల్లింపుల కోసం ఫోన్ పేను 2015లో ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశంలో యూపీఐ ట్రాన్సాక్షన్ల పరంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న డిజిటల్ పేమెంట్ల సంస్థగా అవతరించింది. ప్రస్తుతం ఫోన్ పే ప్లాట్ ఫామ్‌లో 61 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. రోజుకు సుమారు 34 కోట్ల ట్రాన్సాక్షన్లు ఫోన్ పే ద్వారా జరుగుతున్నాయి. దేశంలో ఈ ఏడాది 2025, మేలో రికార్డ్ స్థాయిలో1868 కోట్ల ట్రాన్సాక్షన్లు జరిగాయి. ఈ ట్రాన్సాక్షన్ల విలువ రూ.25.14 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో ఒక్క ఫోన్ పే ద్వారానే రూ.12.56 లక్షల కోట్లు విలువైన 868 కోట్ల ట్రాన్సాక్షన్లు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఫోన్ పే పబ్లిక్ ఇష్యూ వార్తలపై ఆసక్తి నెలకొంది. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు ఫోన్ పే ఐపీఓ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నట్లు సమాచారం. సబ్‌స్క్రిప్షన్ కోసం ఇన్వెస్టర్లలో గట్టి పోటీ ఉంటుందని అర్థమవుతోంది. మరి చూడాలి, సెబీ వద్ద ముసాయిదా పత్రాలు ఎప్పుడు సమర్పిస్తారు? ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఎప్పుడు మొదలవుతుంది?

దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపీఓల సందడి మళ్లీ ప్రారంభమైన ఈ సమయంలో, ఫిన్‌టెక్ రంగంలోని దిగ్గజ కంపెనీ ఫోన్ పే (%ళాష్ట్రశీఅవూవ%) పబ్లిక్ ఇష్యూకు సన్నాహాలు ప్రారంభించింది. వాల్‌మార్ట్ మద్దతుతో నడుస్తున్న ఫోన్ పే సంస్థ, ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (%ఖూూ%) ద్వారా దాదాపు ?12,750 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఉంది. తాజా సమాచారం ప్రకారం, కంపెనీ తన ముసాయిదా రెడ్‌హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను ఈ ఏడాది ఆగస్టులో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ కు సమర్పించే అవకాశముంది. ఇన్వెస్టర్లు ప్రధానంగా లిస్టింగ్ గెయిన్స్ కోసం అన్వేషించే ఈ కాలంలో, ఫోన్ పే లాంటి ప్రముఖ సంస్థ పబ్లిక్ ఇష్యూకు రావడమంటే విశేషమే. దేశంలో యూపీఐ లావాదేవీలలో అగ్రగామిగా ఉన్న ఈ డిజిటల్ పేమెంట్స్ ప్లాట్‌ఫామ్, ప్రస్తుతం రోజుకు సగటున 34 కోట్ల ట్రాన్సాక్షన్లు నిర్వహిస్తోంది. మే 2025లో జరిగిన మొత్తం ?25.14 లక్షల కోట్ల విలువైన యూపీఐ లావాదేవీల్లో, ఫోన్ పే ద్వారా మాత్రమే ?12.56 లక్షల కోట్ల విలువైన 868 కోట్ల లావాదేవీలు జరిగాయి. వినియోగదారుల పరంగా చూస్తే, ఫోన్ పేకు ప్రస్తుతం 61 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారు. ఈ భారీ ఐపీఓ నిర్వహణ కోసం ఫోన్ పే సంస్థ కోటక్ మహీంద్రా బ్యాంక్, జేపీ మోర్గాన్ ఛేజ్, మోర్గాన్ స్టాన్లీ, సిటీ గ్రూప్ లాంటి ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులను ఎంచుకుంది. కంపెనీ మొత్తం విలువను సుమారు %వి%15 బిలియన్లుగా, అంటే రూ.1,27,500 కోట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే, ఐపీఓ సమయానికి ఈ అంచనాలో మార్పులు రావచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## జీ-15 గ్రేడ్ మాకొద్దు.. సింగరేణి బొగ్గును తిరస్కరిస్తున్న థర్మల్ ప్లాంట్లు




**హైదరాబాద్-నవభూమి:** సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న జీ-15 గ్రేడ్ బొగ్గును థర్మల్ ప్లాంట్లు తిరస్కరిస్తున్నాయి. ఈ బొగ్గు మాకొద్దు బాబోయ్ అంటున్నాయి. జీ-14 గ్రేడ్ బొగ్గుదీ ఇదే పరిస్థితి. బొగ్గు గ్రాస్ క్యాలరిఫిక్ విలువ 2,800-3,100 మధ్య ఉంటే జీ-15 గ్రేడ్‌గా, 3,100- 3,400గా ఉంటే జీ-14 గ్రేడ్‌గా పరిగణిస్తారు. ఈ తరహా బొగ్గు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఉత్పత్తి అవుతున్నది. సత్తుపల్లిలోని జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, ఇల్లందులోని జేకే ఓసీ, సీఎస్‌పీ, కొత్తగూడెం, మణుగూరుల్లో ఈ రెండు గ్రేడ్ల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది. రోజుకు సింగరేణి 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుండగా, 20 శాతం బొగ్గు ఈ రెండు గ్రేడ్లదే. అయితే తక్కువ నాణ్యతగల ఈ బొగ్గును థర్మల్ ప్లాంట్లు సరఫరా చేయవద్దంటున్నాయి.

**బొగ్గు సరఫరా నిలిపివేత..**

సింగరేణి బొగ్గును ఎక్కువగా థర్మల్ పాంట్లు వినియోగిస్తుంటాయి. బొగ్గు సరఫరాకు సింగరేణి పలు సంస్థలతో ఒప్పందాలు కుదర్చుకున్నది. థర్మల్ ప్లాంట్లతో ఏదైతే గ్రేడ్ బొగ్గును సరఫరా చేస్తామని ఒప్పందం జరుగుతుందో.. అదే గ్రేడ్ బొగ్గును సరఫరా చేయాలి. ఇలా చేయలేని పక్షంలో థర్మల్ ప్లాంట్లకు సింగరేణి నష్టపరిహారం కూడా చెల్లించాలి. కాగా, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, థర్మల్ ప్లాంట్లు తిరస్కరణల మధ్య ఈ రెండు గ్రేడ్ల బొగ్గు సరఫరాను సింగరేణి నిలిపివేసింది. అయితే ఈ రెండు గ్రేడ్ల బొగ్గును జీ-5, జీ-6 గ్రేడ్ల బొగ్గులో మిక్సింగ్ చేస్తున్నారు. దీని ద్వారా బొగ్గు నాణ్యతను మెరుగుపరుస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

## నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ బంగారం, వెండి ధరల్లో ప్రస్తుతం స్వల్పంగా ఒడిదుడుకులు కనిపిస్తున్నాయి. నిన్నటితో పోలిస్తే నేడు బంగారం ధరలు కొద్దిగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం 10 గ్రాముల 24 క్యారెట్‌ల బంగారం ధర రూ.1,00,830గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.92,440. ఇక 18 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ.75,630గా ఉంది. ఇక కిలో వెండి ధర రూ.1,09,900 గా, ప్లాటినం ధర 10 గ్రాములకు రూ.35,930గా ఉంది.

వివిధ నగరాల్లో బంగారం (24కే, 22కే, 18కే) ధరలు
చెన్నై - రూ.1,00,680, రూ.92,290, రూ.75,990
ముంబయి - రూ.1,00,680, రూ.92,290, రూ.75,510
ఢిల్లీ - రూ.1,00,830, రూ.92,440, రూ.75,630
కోల్‌కతా- రూ.1,00,680, రూ.92,290, రూ.75,510
బెంగళూరు - రూ.1,00,680, రూ.92,290, రూ.75,510
హైదరాబాద్ - రూ.1,00,680, రూ.92,290, రూ.75,510
కేరళ - రూ.1,00,680, రూ.92,290, రూ.75,510
పుణే - రూ.1,00,680, రూ.92,290, రూ.75,510
వడోదరా - రూ.1,00,730, రూ.92,340, రూ.75,550
అహ్మదాబాద్ - రూ.1,00,730, రూ.92,340, రూ.75,550

వెండి ధరలు(కిలో)
చెన్నై - రూ.1,19,900
ముంబయి - రూ.1,09,900
ఢిల్లీ- రూ.1,09,900
కోల్‌కతా - రూ.1,09,900
బెంగళూరు - రూ.1,09,900
హైదరాబాద్ - రూ.1,19,900
కేరళ - రూ.1,19,900
పుణే - రూ.1,09,900
వడోదరా - రూ.1,09,900
అహ్మదాబాద్ - రూ.1,09,900

## మార్కెట్లో ఆడి క్యూ7 సిగ్నేచర్ ఎడిషన్ కారు



**న్యూఢిల్లీ-నవభూమి:** జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల దిగ్గజం ఆడి క్యూ7 సిగ్నేచర్ ఎడిషన్ కారును మార్కెట్లోకి తెచ్చింది. ఈ లగ్జ రీ ఎస్‌యూవీ ఎక్స్ షోరూమ్ ప్రారంభ ధర రూ.99.81 లక్షలు. దీనికి అమర్చిన 3.0 లీటర్ల వీ6 టీఎఫఎసఐ ఇంజన్ 340 హెచ్‌పీ శక్తిని, 500 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. కేవలం 5.6 సెకన్ల సమయంలోనే జీరో నుంచి 100 కిలోమీటర్ల వేగం అందుకునే ఈ కారు గంటకి 250 కిలోమీటర్ల వేగంలో దూసుకుపోతుంది. ఇందులో ప్రత్యేకమైన ఎస్ప్రెసో మొబైల్ కాఫీ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రక్షణ కోసం ఈ కారులో ఎనిమిది ఎయిర్‌బ్యాగ్‌లు అమర్చారు. 360 డిగ్రీ కెమెరా సహాయంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా సురక్షితంగా, వేగంగా పార్కు చేసుకోవడం సాధ్యమవుతుంది. పరిమిత సంఖ్యలోనే ఈ కార్లు 5 రంగుల్లో అందుబాటులో ఉంటాయి.

## టీచ్ ఫర్ ఇండియా 2026 ఫెలోషిప్ దరఖాస్తులకు ఆహ్వానం




**ముంబై-నవభూమి:** 2026 టీచ్ ఫర్ ఇండియా బృందం చేరేందుకు ఫెలోషిప్ దరఖాస్తులు జులై 1, 2025 నుంచి అందుబాటులో ఉంటాయి. లాభాపేక్షలేని విద్యా సమానత్వాన్ని కాపాడుతున్న టీచ్ ఫర్ ఇండియా, నేడు తన 2026 ఫెలోషిప్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను అందుబాటులోకి తీసుకువ స్తున్నట్లు ప్రకటించింది. విద్యార్థుల జీవితాలను మార్చడానికి, కరుణ మరియు అంకితభావంతో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దేందుకు ఫెలోషిప్ చేసే వారికి అవకాశం ఉంటుంది. టీచ్ ఫర్ ఇండియా కోహొర్ట్ 2026 కోసం దరఖాస్తులు జులై 1, 2025 నుంచి అందుబాటులో ఉంటాయి. టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్ అనేది పరివర్తన కలిగించే రెండేళ్ల, పూర్తి సమయం చెల్లింపు కార్యక్రమం. ఇది విభిన్న నేపథ్యాల నుంచి అసాధారణ వ్యక్తులను ఒకచోట చేర్చి, భారతదేశం వ్యాప్తంగా 500 కన్నా ఎక్కువ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు 300 కంపెనీల నుంచి ఫెలోలను ఆకర్షిస్తుంది. ఎంపిక ప్రక్రియ కఠినమైనది కాగా, దేశంలోని అత్యంత తెలివైన, ఆశాజనకమైన యువ నాయకులలో కొంతమందిని ఆకర్షిస్తుంది.

ఎంపిక చేసిన సభ్యులు సరసమైన ప్రైవేట్ పాఠశాలలు లేదా ఇంగ్లీష్-మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి సమయం ఉపాధ్యాయులుగా పనిచేయడానికి కట్టుబడి ఉండాలి. ఇక్కడ, వారు భారతదేశంలోని అసమానతల సంక్లిష్టతల ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తారు. విద్యాపరమైన ప్రతికూలత మూల కారణాలను నేరుగా పరిష్కరిస్తారు. తరగతి గదికి మించి, ఫెలోషిప్ సానుభూతి, చురుకైన శ్రవణం, సంబంధాల నిర్మాణం వంటి కీలకమైన నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించి, గణనీయమైన వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తుంది. ప్రస్తుతం, మా సముదాయం 1000 కన్నా ఎక్కువ మంది సభ్యులను కలిగి ఉంది. వీరందరూ ఉమ్మడి దృష్టితో ఐక్యంగా ఉన్నారు: విద్య ద్వారా మరింత కరుణ మరియు సమానమైన భారతదేశాన్ని నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారు. టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్‌ను నిజంగా ప్రత్యేకంగా నిలిపేది ప్రస్తుత ఎడ్యుకేషన్ ల్యాండ్‌స్కేప్‌లో గణనీయమైన మార్పును నడిపించేందుకు లభించే అసమానమైన అవకాశం.

## ఎన్నారై కస్టమర్లకు ఉచిత క్యాబ్ రైడ్ సదుపాయం
# ఎయు బ్యాంక్, మేక్ మై ట్రిప్ భాగస్వామ్యం



**ముంబై-నవభూమి:** భారతదేశపు అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎయు), భారతదేశంలో ?2,000 విలువైన ఉచిత క్యాబ్ బుకింగ్ సేవలను అందించడానికి, భారతదేశంలో ప్రముఖ ట్రావెల్ ప్లాట్‌ఫామ్ అయిన మేక్ మై ట్రిప్ తో జీవనశైలి ఆధారిత అనుబంధాన్ని ఈరోజు ప్రకటించింది, భారతదేశంలోకి ప్రవేశించే ప్రయాణికులకు సౌకర్యాలలో ఉన్న ముఖ్యమైన అంతరాన్ని పూడ్చడం ద్వారా, బ్యాంక్ తన ప్రపంచవ్యాప్త వినియోగదారులను భారతదేశంలో అడుగుపెట్టిన వెంటనే లేదా వారి బస సమయంలో, సున్నితమైన మరియు మరింత అనుసంధానించబడిన ప్రయాణాలతో స్వాగతించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సేవను బ్యాంక్ ప్రీమియం బ్యాంకింగ్ ప్రోగ్రామ్‌లైన ఎయు ఐవీ, ఎయు ఎటర్నిటీ మరియు ఎయు రాయల్ యొక్క ఎన్నారై కస్టమర్లకు విస్తరించనున్నారు. ప్రస్తుతం, ఎయు సేవింగ్స్ ఖాతాపై సంవత్సరానికి 6.75% వరకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, ఎయు ఎఫ్.సి.ఎన్.ఆర్. (బి) డిపాజిట్ రేట్లు సంవత్సరానికి 5.75% వరకు, జీరో క్రాస్-కరెన్సీ ఛార్జీలు మరియు అంకితమైన రిలేషన్‌షిప్ మేనేజర్లతో సహా ఎన్.ఆర్.ఇ. మరియు ఎన్.ఆర్.ఓ. బ్యాంకింగ్ సేవల సమగ్ర సూట్‌ను అందిస్తుంది. ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు డిప్యూటీ సిఇఓ, శ్రీ ఉత్తమ్ టిబ్రేవాల్ మాట్లాడుతూ, "నేటి ఎన్నారై కస్టమర్లు కేవలం ఆర్థిక రాబడి కంటే ఎక్కువ ఆశిస్తున్నారు, వారు సౌలభ్యం, సంరక్షణ మరియు కనెక్షన్‌కు విలువ ఇస్తారు. ఎయులో, మేము అధిక వడ్డీ రేట్లు, సున్నా క్రాస్-కరెన్సీ ఛార్జీలు మరియు వ్యక్తిగతీకరించిన డిజిటల్ మద్దతుతో ఎన్నారైలకు సమగ్ర బ్యాంకింగ్ అనుభవాన్ని అందిస్తున్నాము. మేక్ మై ట్రిప్ తో మా భాగస్వామ్యం ఈ నీతిని ప్రతిబింబిస్తుంది, మా కస్టమర్‌లు వారు ఆ ప్రదేశంలో అడుగిడిన క్షణంలోనే వారి ఇంట్లోనే ఉన్నట్లు అనిపిస్తుంది. ఇది చిన్నపాటి చర్య, గొప్ప భావనను తెలిపే సూచిక: వారి ప్రయాణంలోని ప్రతి దశకు మేము ఇక్కడ ఉన్నాము" అని అన్నారు.

# ఊబకాయానికి మరో కొత్త ఔషధం..
## వారానికి ఒక ఇంజెక్షన్.. ధరెంతంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలో ఊబకాయం ఒక పెద్ద సమస్యగా మారింది. దీనికి సరైన మందులు అందుబాటులో లేవు. ఈ పరిస్థితిని గమనించిన చాలా ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను ఇక్కడ విడుదల చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు.. డెన్మార్క్‌కు చెందిన నోవో నార్డిస్క్ అనే ఫార్మా కంపెనీ ' వెగోవీ ' అనే కొత్త ఔషధాన్ని భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ఊబకాయం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి ఈ ఔషధం ఉపయోగపడుతుందని చెబుతోంది. ఈ ఔషధం ఇప్పటికే మార్కెట్లోకి వచ్చేసింది. ఈ నెలాఖరులోగా అన్ని ఫార్మా దుకాణాల్లో అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మంగళ వారం ఈ ఔషధాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం దీని పంపిణీ మొదలైంది. ఈ నెలాఖరులోగా ఇది ఫార్మా దుకాణాల్లో అందుబాటులో ఉంటుంది" అని అన్నారు. అధిక బరువుతో బాధపడుతూ, ఊబకాయం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఈ ఔషధం బాగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. 'వెగోవీ' ఇంజెక్షన్ రూపంలో ఉంటుంది. ఇందులో సెమాగ్లూటైడ్ అనే ప్రొటీన్ ఉంటుంది. ఇది అనే హార్మోన్ లాగా పనిచేస్తుంది. మనం తిన్న తర్వాత ఈ హార్మోన్ మన శరీరంలో విడుదల అవుతుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. అంతేకాకుండా కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీనివల్ల ఆకలి తగ్గుతుంది. ఈ ఔషధాన్ని వారానికి ఒకసారి ఇంజెక్షన్ రూపంలో తీసుకోవాలి. దీని ధరలు డోసును బట్టి మారుతూ ఉంటాయి. 0.25 ఎంజీ, 0.5 ఎంజీ, 1 ఎంజీ డోసుల ధర నెలకు రూ. 17,345 (వారానికి రూ. 4,366) ఉంటుంది. 1.7 ఎంజీ డోసుకు నెలకు రూ. 24,280బీ 2.4 ఎంజీ డోసుకు నెలకు రూ. 26,015 ఖర్చవుతుంది. ఈ ఔషధాన్ని 2026లో విడుదల చేయాలని కంపెనీ మొదట అనుకుంది. కానీ, భారతదేశంలో ఊబకాయం మందులకు పెరుగుతున్న డిమాండ్‌ను చూసి ఈ సంవత్సరమే విడుదల చేసింది. ఎలీ లిల్లీ అనే కంపెనీ కూడా 'మౌంజారో' అనే బ్రాండ్‌తో బరువు తగ్గించే ఔషధాన్ని విడుదల చేసింది. దీనికి ఇప్పుడు భారత మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. బరువు తగ్గించే ఈ మందులతో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కూడా వచ్చే అవకాశం ఉంది అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


కాబట్టి డాక్టర్ సలహా తీసుకుని, వారి పర్యవేక్షణలో మాత్రమే ఈ మందులను వాడాలి. ఇది గుర్తుంచుకోవాలి.

## పశ్చిమాసియా సంక్షోభంతో బాస్మతి ఎగుమతులకు బ్రేక్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ ప్రభా వం మన దేశ బాస్మతి బియ్యం ఎగుమతుల పైనా కనిపిస్తోంది. ఈ యుద్ధం కారణంగా ఇరాన్‌కు సరుకులు రవా ణా చేసే నౌకలకు బీమా కంపెనీలు కవరేజి ఇవ్వడం లేదు. దీంతో ఇరాన్‌కు ఎగుమతి కావాల్సిన లక్ష టన్నుల బాస్మతి బియ్యం గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా రేవుల వద్ద నిలిచి పోయాయి. దీనికి తోడు ఇప్పటికే ఇరాన్‌కు ఎగుమతి చేసిన రెండు లక్షల టన్నుల బాస్మతి బియ్యానికి రావలసిన రూ.1,500 కోట్ల నుంచి రూ.2,000 కోట్ల బకాయిలూ పెండింగ్‌లో పడ్డాయి. దీంతో ఎగుమతిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశం నుంచి ఏటా సుమారు 60 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి అవుతాయి. ఇందులో ఇరాన్ వాటా 18 నుంచి 20 శాతం వరకు ఉంటుంది. సౌదీ అరేబియా తర్వాత మన దేశం నుంచి ఇరాన్ పెద్ద మొత్తంలో బాస్మతి బియ్యం దిగుమతి చేసుకుంటుంది. తాజా పరిణామాలతో దేశీయ మార్కెట్లోనూ బాస్మతి బియ్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. కిలోకు నాలుగైదు రూపాయల వరకు తగ్గాయని మారెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రభావం స్వల్పకాలికమే: ప్రస్తుత ఉద్రిక్తతల ప్రభావం భారత-గల్ఫ్ దేశాల వాణిజ్యంపై ఎక్కువ కాలం ఉండక పోవచ్చని భారత ఎగుమతి సంఘాల సమాఖ్య (ఫియో) అంచనా. కాకపోతే ఈ ఉద్రిక్తతలతో నౌకా రవాణ చార్జీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం మాత్రం పెరిగిపోతాయని తెలిపింది. భారత ఎగుమతిదారులు దీన్ని ఒక అవకాశంగా చేసుకుని ప్రత్యామ్నాయ మార్కెట్లపై దృష్టి పెట్టడం మంచిదని సూచించింది. అయితే ఈ ఉద్రిక్తతలు ఎక్కువ కాలం కొనసాగి చమురు దిగుమతులకు అడ్డంకి ఏర్పడితే పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

## హౌజింగ్ సేల్స్ ఢమాల్.. ఈ ఏప్రిల్-జూన్‌లో లక్ష యూనిట్లకు దిగువనే అమ్మకాలు?



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని 9 ప్రధాన నగరాల్లో ఇండ్ల అమ్మకాలు ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అంతంతమాత్రంగానే ఉంటాయని ప్రాప్‌ఈక్విటీ అంచనా వేసింది. తాజా వివరాల ప్రకారం ఈసారి ఓవరాల్‌గా 94,864 యూనిట్ల విక్రయాలకే పరిమితం కావచ్చని తేలింది. గత ఏడాది ఏప్రిల్-జూన్‌లో 1,16,432 యూనిట్ల విక్రయాలు జరుగగా, దానితో పోల్చితే ఇప్పుడు 19 శాతం తగ్గుతాయని తేటతెల్లమవుతున్నది. ఇదే నిజమైతే.. ఒక త్రైమాసికంలో లక్ష ఇండ్లు కూడా అమ్ముడుపోని పరిస్థితి రావడం 14 త్రైమాసికాల్లో ఇదే తొలిసారి. 2021 జులై-సెప్టెంబర్‌లో లక్షకు దిగువనే హౌజింగ్ సేల్స్ ఉన్నాయి. కాగా, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, నవీ ముంబై, థానే, పుణె, కోల్‌కతా, చెన్నై నగరాల్లోని హౌజింగ్ సేల్స్‌పై ఈ సర్వే జరిగింది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో 20 శాతం పడిపోయి 11,815కు పరిమితం కావచ్చని ప్రాప్‌ఈక్విటీ చెప్తున్నది. గత ఏడాది ఏప్రిల్-జూన్‌లో 14,704 యూనిట్ల సేల్స్ ఉన్నట్టు తెలిపింది. ఈ అంచనాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. దీనికి కారణం మోదీ సర్కారేనని దుయ్యబట్టారు. ప్రజల జేబులను ఖాళీ చేశారని, ఇండ్లు కొనుక్కునే పరిస్థితి ఎక్కడుందని మండిపడ్డారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ బుధవారం 25 జూన్ 2025

# ఓటీటీలోకి వచ్చేసిన 'పంచాయత్ సీజన్ 4'



ఓటీటీ ప్రేక్షకులకు ఈ వీకెండ్ ముందుగానే వచ్చింది. ఒకవైపు థియేటర్‌లలో కుబేరతో పాటు ఆమిర్ ఖాన్ సితారే జమీన్ పర్ సందడి చేస్తుంటే మరోవైపు ప్రేక్షకులను అలరించడానికి క్రేజీ వెబ్ సిరీస్ ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో సూపర్ హిట్ అయిన పాపులర్ వెబ్ సిరీస్ పంచాయత్ నాలుగో సీజన్ వచ్చేసింది. ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సీజన్ కథ విషయానికి వస్తే.. ఈసారి ఫులేరా గ్రామంలో ఎన్నికల కోలాహలం మొదలైనట్లు తెలుస్తుంది. ప్రధాన్ జీ (రఘుబీర్ యాదవ్), భూషణ్ (దుర్గేష్ కుమార్) మధ్య తీవ్రమైన పోటీ జరగబోతున్నట్లు స్పష్టమవుతోంది. గత సీజన్లలో అలరించిన జితేంద్ర కుమార్ (అభిషేక్), నీనా గుప్తా (మంజు దేవి), ఫైసల్ మాలిక్, చందన్ రాయ్ ఈ సీజన్‌లోనూ తమ పాత్రలను కొనసాగిస్తున్నారు.

నవచిత్ర





## సినిమా సెట్స్‌లో వేధింపులు తగ్గాయన్న నటి

సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల ప్రహసనంపై కొన్నేళ్లుగా చాలా చర్చ సాగింది. మీటూ ఉద్యమ సమయంలో సహచరుల వేధింపులపై కొందరు నటీమణులు ఫిర్యాదు చేయడం, అనంతరం అరెస్టులు, పోలీసుల విచారణల గురించి తెలిసిందే. కొన్నేళ్లుగా కోర్టుల పరిధిలో కేసులు రన్ అవుతున్నాయి. నాలుగైదేళ్లుగా మీటూ ఉద్యమ ప్రభావం సినీపరిశ్రమలపై ఉంది. క్రమశిక్షణా రాహిత్యం, సెట్లలో మహిళలపై దుష్ప్రవర్తన ఇప్పటి పరిస్థితుల్లో ఎలా మారాయి? అని ప్రశ్నిస్తే దానికి నటి ఫాతిమా సనా షేక్ ఇచ్చిన ఆన్సర్ ఆశ్చర్యపరిచింది. పాకిస్తానీ నటికి అవకాశమిచ్చిన ఫలితం ఇటీవలి కాలంలో సెట్లలో లైంగిక వేధింపులు, దుష్ప్రవర్తన తగ్గాయని ఫాతిమా వెల్లడించారు. మీ టూ ఉద్యమం బాలీవుడ్‌ను మరింత జవాబుదారీగా మార్చిందని సదరు నటీమణి పేర్కొంది. సెట్స్ లో ఇప్పుడు పరిస్థితులు అదుపు తప్పడం లేదు. సమస్య ఉంటే పరిష్కరించడానికి ఒక టీమ్‌ని నియమించినందున అందరూ జాగ్రత్త పడుతున్నారు. వేధింపులపై సకాలంలో స్పందించి దర్యాప్తు చేస్తున్నందున పరిస్థితి మారింది. సెట్లో ఏదైనా ఘటన జరిగితే దానిపై ఇప్పుడు తారలు అంతా బహిరంగంగా మాట్లాడుతున్నారు. దీనివల్ల కూడా వేధింపులు తగ్గాయని ఫాతిమా సనా షేక్ అన్నారు. బాలీవుడ్ లో తాను లైంగిక వేధింపులకు గురి కాలేదని, అయితే తనను ఇబ్బందికి గురి చేసిన పరిస్థితులు వేరే ఉన్నాయని ఫాతిమా పేర్కొంది. ఇటీవల ఓటీటీ కంపెనీలు కూడా సెట్లలో వేధింపులకు చెక్ పెట్టేందుకు చేసిన కృషి అభినందనీయం... అని ఫాతిమా అన్నారు. మొత్తానికి మారిన పరిస్థితులపై ఫాతిమా తనదైన శైలిలో రివ్యూ ఇచ్చారు. అయితే సినీరంగంలో మాత్రమే కాదు.. అన్ని రంగాల్లోను పరిస్థితులు మారాలని చాలా మంది నెటిజనులు కోరుకుంటున్నారు. లైంగిక వేధింపుల నివారణకు పోష్ (పివోఎస్ హెచ్) వంటివి పని చేయడం అభినందనీయమని అన్నారు.



## రష్మిక టాలెంట్‌కి లక్కు కూడా బోనస్..!

కన్నడ భామ రష్మిక నేషనల్ వైడ్ గా కొనసాగుతున్న ఫాం చూస్తుంటే మిగతా హీరోయిన్స్ షాక్ అవ్వక తప్పదు. నేషనల్ క్రష్ అన్న పేరుని సార్థకం చేస్తూ ఆమె చేస్తున్న సినిమాలు అవి పొందుతున్న విజయాలు నెక్స్ట్ లెవెల్ అనిపిస్తున్నాయి. రీసెంట్ గా రష్మిక కుబేర సినిమాతో మరో సూపర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది. ధనుష్ లీడ్ రోల్ లో నటించిన కుబేర సినిమాలో నాగార్జున కూడా వన్ ఆఫ్ ది కీ రోల్ చేశారు. శేఖర్ కమ్ముల ఈ కథ నడిపించిన తీరు ఆడియన్స్ ని ఇంప్రెస్ చేసింది. %ూశ్రీంశీ =ఝం% - పాకిస్తానీ నటికి అవకాశమిచ్చిన ఫలితం రష్మిక మందన్న కూడా తన పాత్ర నిడివి తక్కువ ఉన్నా కూడా సూపర్ అనిపించుకుంది. ఒక సినిమా సక్సెస్ కు అందరు కారణమే అన్నట్టుగా అన్ని బాగా కుదిరి కుబేరని సూపర్ హిట్ చేశాయి. ఐతే కుబేర సక్సెస్ తో రష్మిక పేరు మరోసారి మారుమోగిపోతుంది. అమ్మడు ఏ సినిమా చేస్తే ఆ సినిమా నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతుంది. ఇక సౌత్ ఇండస్ట్రీ ని అయితే రష్మిక షేక్ చేస్తుందని చెప్పొచ్చు. తన కథల ఎంపిక కావొచ్చు.. ఆ సినిమాల్లో ఆమె పాత్ర కావొచ్చు.. వాటికి ఆమె చేసే అభినయం కావొచ్చు ఏదైనా సరే లక్కంటే రష్మికదే అనేలా చేస్తుంది. ఐతే ఇదంతా కూడా లక్ తో వచ్చే సక్సెస్ అని చెప్పలేం. టాలెంట్ తో పాటు లక్ ఉంటేనే ఇలాంటి సక్సెస్ లు వస్తాయి. రష్మిక టాలెంట్ లక్ రెండు కూడా అలా సమానంగా ఉన్నాయి. అందుకే అమ్మడు ఇలా వరుస సక్సెస్ లతో దూసుకెళ్తుంది. రష్మిక సినిమా చేస్తే చాలు అది సూపర్ హిట్ అన్నట్టే లెక్క అనేలా అమ్మడి ఫాం ఉంది. సౌత్ సినిమాలతో పాటు పాన్ ఇండియా సినిమాలతో సక్సెస్ కొడుతున్న రష్మిక బాలీవుడ్ సినిమాల్లో కూడా రాణిస్తుంది. కొత్త హీరోయిన్స్ ఎంతమంది వచ్చినా కూడా రష్మిక క్రేజ్ మాత్రం టచ్ చేయలేకపోతున్నారు. తప్పకుండా రష్మిక మరికొన్నాళ్లు ఇదే సక్సెస్ మేనియా కొనసాగించే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. రష్మిక నెక్స్ట్ ది గర్ల్ ఫ్రెండ్ గా రాబోతుంది. ఆ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ తో సినిమా ఉంటుందని తెలుస్తుంది. సో రాబోతున్న సినిమాలకు కూడా రష్మిక లక్ తోడై ఆ ప్రాజెక్ట్ లు కూడా సూపర్ హిట్ కొట్టే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.



## ఓటీటీలో దుమ్ము రేపుతున్న.. కోర్టు రూం డ్రామా

ఇటీవల ఎలాంటి ప్రకటన లేకుండానే సడన్‌గా కన్నడ నుంచి రిమేక్ అయి తెలుగులో డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చిన కోర్టు డ్రామా చిత్రం యుద్ధకాండ ఛాప్టర్2 . చిత్రం కుటుంబ ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తోంది. అజయ్ రావు హీరోగా నటిస్తూ నిర్మించిన ఈ సినిమాకు పవన్ భట్ దర్శకత్వం వహించగా ప్రకాశ్ బెలవాడి , ఫేమ్ అర్చన జోయిస్ , టీఎస్ నాగాభరణ కీలక పాత్రల్లో నటించారు. రెండు నెలల క్రితం ఏప్రిల్18న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం కన్నడ నాట మంచి విజయాన్ని నమోదు చేసింది. సుమారు రెండు గంటల నిడివితో గత వారం ప్రపంచ వ్యాప్తంగా కన్నడతో పాటు తెలుగు ఇతర భాషల్లోనూ స్ట్రీమింగ్‌కు వచ్చింది. కథ విషయానికి వస్తే.. తన ఏడేండ్ల కూతురు రాధన్యను ఓ ఎమ్మెల్యే తమ్ముడు పాడు చేశాడని తల్లి నివేదిత కోర్టుకెళుతుంది. అయితే అక్కడ నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా న్యాయం దొరకడం లేదని ఆవేదన చెందుతూ ఓ రోజు కోర్టు ఆవరణలోనే నిందితుడిని అందరి ముందే గన్‌తో కాల్చి చంపుతుంది. దాంతో ఆమె జైలే పాలవుతుంది. ఆమె ఒంటరి కావడంతో కేసును వాదించడానికి ఎవరూ ముందుకు రారు. అదే సమయంలో భరత్ అనే కుర్రాడు లా పూర్తి చేసి ఓ సీనియర్ అడ్వకేట్ దగ్గర ప్రాక్టీస్ స్టార్ట్ చేసి తక్కువ సమయంలోనే ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉంటాడు. ఈ నేపథ్యంలో నివేదిత దుస్తితి చూసి చలించిన భరత్ ఆ కేసు టేకప్ చేస్తాడు. మరోవైపు తన తమ్ముడిని చంపిన నివేదితను బయటకు రాకుండా కఠిన శిక్ష వేయించాలని దేశంలోనే పేరున్న ఓ పెద్ద క్రిమినల్ లాయర్ రాబర్ట్ డిసౌజాకు ఎమ్మెల్యే భారీగా డబ్బు ఇచ్చి రంగంలోకి దింపుతాడు. దీంతో పెద్ద లాయర్ కావడంతో ఓటమి ఖాయమని భరత్‌కు హెల్ప్ చేయడానికి చాలా మంది ముందుకు రారు. ఈ క్రమంలో భరత్ అంత పెద్ద లాయర్‌ను ఎదుర్కొంటూ ఆ కేసును ఎలా వాదించాడు, ఇద్దరి మధ్య ఎలాంటి వాదనలు, ప్రతివాదనలు జరిగాయి, ఎవరు పై చేయి సాధించారు చివరకు ఓ యువకుడిని చంపి నేరం చేసిన నివేదితను బయటకు ఎలా తీసుకు వచ్చాడనే ఈ సినిమా కథ. మనం ఇప్పటి వరకు చూసిన చిత్రాల లాగే ఈ చిత్రం ఉంటుందని ముందే తెలిసిన్నప్పటికీ కథను నడిపించిన విధానం భిన్నంగా ఉంటుంది. అన్ని సినిమాల్లో జైలులో ఉన్న నిరపరాధులను హీరో విడిపిస్తే.. ఈ చిత్రంలో మాత్రం కోర్టులో అందరి ముందే నేరం చేసిన ఓ మహిళను హీరో ఏ విధంగా బయటకు తీసుకు వచ్చాడనే పాయింట్ కొత్తగా ఉంటుంది. ఎలాంటి సినిమాటిక్ లిబరిటీస్ తీసుకున్నారనే మాట రాకుండా చట్టంలో ఉన్న పాయింట్లను బేస్ చేసుకుని ఈ స్టోరీనీ అద్భుతంగా తీర్చిదిద్దారు. సినిమా మొదట్లో హీరో అనవసర ప్రేమ వ్యవహారం తప్పితే సినిమా అంతా కోర్టు చుట్టూనే తిరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా సెకండాఫ్ ఫైనల్ హియరింగ్ సమయంలో హీరో చెప్పే డైలాగ్స్ గూస్‌బమ్స్ తీసుకు వచ్చేలా ఉంటాయి

## యామీ గౌతమ్‌ని అలా లాక్ చేయొచ్చు!



సాధారణంగా నటీనటులు ఎవరైనా కథ..అందులో తన పాత్ర విని నచ్చితే ఒకే చెబుతారు. అందులో ఎక్క డైనా గందరోళం ఉందంటే తలెత్తిన సందేహాలను అడిగి తెలుసుకుంటారు. ఇంకా క్లారిటీగా తెలుసుకోవాలనుకుంటే? మళ్లీ నేరెట్ చేయమని దర్శకులకు చెబుతుంటారు. దర్శకులు కూడా అదే విధానంలో నేరేట్ చేస్తుంటారు. వీలైనంత వరకూ ఏ డైరెక్టర్ అయినా నేరేట్ చేయడానికే చూస్తుంటారు. చాలా తక్కువ మంది దర్శకులు మాత్రమే నేరేట్ చేయకుండా రాసిన స్క్రిప్ట్ ను , పాత్రను చేతుల్లో పెట్టి చదువుకుని నిర్ణయం చెప్పమంటారు. ఇది చాలా అరుదుగా జరుగుతుంది. ఇదంతా దర్శకుడిపై ఆధార పడి ఉంటుంది. కాబట్టి ఇక్కడ హీరోయిన్లు ఛాన్స్ తీసుకోవడానికి ఉండదు. కానీ యామీ గౌతమ్ మాత్రం ఛాన్స్ తీసుకునే టైప్ అని తెలుస్తోంది. యామీ గౌతమ్కి స్టోరీ నేరేట్ చేయడం కంటే రాసింది తనకు ఇచ్చేస్తే బాగా అర్ధం చేసుకుంటాననంటోంది. క్షమాపణలు చెప్పడం ఇదే తొలిసారా? తన దగ్గరకు వచ్చే నిర్మాతలకు, దర్శకులకు కథను చెప్పడం కంటే చదవడానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. ఒకవేళ అందులో తన పాత్ర బలంగా ఉంటే మొత్తం స్క్రిప్ట్ చదవకుండానే ఒకే చెప్పేస్తానంటోంది. ఆ విషయంలో స్క్రిప్ట్ ను పెద్దగా పట్టించుకోనంది. దీంతో కొంత మంది దర్శక, రచయితలకు యామినీని ఒప్పించడానికి ఇది మంచి అవకాశమే అవుతుంది. తన పాత్రవరకూ రాసిచ్చే స్తే నచ్చితే ఒకే చేస్తుంది. లేదంటే నో చెబుతుంది. దీని వల్ల దర్శక రచయితలకు బోలెడంత సమయం కలిసొస్తుంది. ప్రత్యేకంగా ఆమె దగ్గరకు వెళ్లి నేరేట్ చేయాల్సిన పనిలేదు. ముందుగానే అపాయింట్ మెంట్ తీసుకోవాల్సిన పని అంతకన్నా ఉండదు. ఫోన్ కాల్ చేసి విషయం చెబితే సరి.

## చెన్నై నుంచి పోటీ చేసే దమ్ముందా?..

### పవన్ కళ్యాణ్‌కు తమిళనాడు మంత్రి సవాల్



డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు గట్టి సవాల్ విసిరారు తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు. 2026 ఎన్నికల్లో చెన్నై నుంచి పోటీ చేసే దమ్ముందా అని ఆయన పవన్‌ను ప్రశ్నించారు. "చెన్నైలోని ఏ నియోజకవర్గం నుంచైనా పోటీ చేయండి. తమిళనాడు ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గెలిచి చూపించాలి. గెలిచిన తర్వాత మీరు ఎన్ని చెప్పినా వినడానికి సిద్ధం" అని మంత్రి శేఖర్‌బాబు అన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. %ఇటీవల తమిళనాడు పర్యటనకి వెళ్లిన పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌ను ఉద్దేశించి విమర్శలు గుప్పించాడు. తమిళనాడులో డిఎంకె ప్రభుత్వం అరాచకాలను ప్రోత్సహిస్తోందని పవన్ ఆరోపించారు. అయితే ఈ వ్యాఖ్యలకు కౌంటర్‌గా శేఖర్‌బాబు స్పందిస్తూ ఈ సవాల్ చేశారు.

## పరమపద సోపానంలో..



'బిగ్‌బాస్' ద్వారా ప్రేక్షకులకు సుపరిచితుడైన అర్జున్ అంబటి హీరోగా నటిస్తున్న చిత్రం 'పరమపద సోపానం'. నాగశివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎస్ మీడియా పతాకంపై గుడిమిట్ట శివప్రసాద్ నిర్మించారు. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ కథానాయిక. జూలై 11న విడుదలకానుంది. సోమవారం టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుడు నాగశివ మాట్లాడుతూ.. వినూత్నమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించామని, ఆద్యంతం అనేక మలుపులతో ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్‌గా నిలుస్తాయని హీరో అర్జున్ అంబటి తెలిపారు. తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతినందించే చిత్రమిదని నిర్మాత శివప్రసాద్ అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: దేవ్‌జాండ్, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నాగశివ.

## బౌలర్లదే విజయభారం



**దిల్లీ-నవభూమి:** భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు అత్యంత రసవత్తరంగా మారింది. ఆట ఆఖరి రోజు 90 ఓవర్లలో ఇంగ్లండ్ విజయానికి మరో 350 పరుగుల దూరంలో ఉంది. పూర్తి వికెట్లు చేతిలో ఉన్న వేళ.. ఆ జట్టు బజ్‌బాల్ గేమ్‌తో విరుచుకుపడుతుందా? లేక బుమ్రా నేతృత్వంలోని భారత బౌలింగ్ దళానికి లొంగుతుందా? అనేది మంగళవారం తేలనుంది. అంతకుముందు కేఎల్ రాహుల్ (247 బంతుల్లో 18 ఫోర్లతో 137), రిషభ్ పంత్ (140 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 118) అద్భుత సెంచరీలతో అదరగొట్టగా భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులు చేసింది. అయితే తొలి ఇన్నింగ్స్ మాదిరే టెయిలెండర్లు నిరాశపర్చినప్పటికీ.. ఆతిథ్య జట్టు ముందు 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. టంగ్, కార్స్‌లకు మూడేసి, బషీర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదన కోసం బరిలోకి దిగిన ఇంగ్లండ్ సోమవారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 21 పరుగులు చేసింది. ఓపెనర్లు క్రాలే (12 బ్యాటింగ్), డకెట్ (9 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. నేడు మ్యాచ్‌కు వరుణుడి నుంచి కూడా ఆటంకం కలిగే అవకాశాలున్నాయి. నిదానంగా..: 90/2 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ తొలి సెషన్‌ను ఓపిగ్గా ఆడింది. పిచ్ బౌలర్లకు సహకరించడంతో రిస్కీ షాట్లకు వెళ్లలేదు. దీంతో 24.1 ఓవర్లలో కేవలం 63 పరుగులే చేయగలిగింది. ఆట మొదలయ్యాక ఏడో బంతికే కెప్టెన్ గిల్ (8) పేసర్ కార్స్ గుడ్ లెంగ్త్ బాల్‌కు బౌల్డ్ అయ్యాడు. కానీ ఓపెనర్ రాహుల్‌కు జత కలిసిన పంత్ సంయమనం ప్రదర్శించాడు. దూకుడును పక్కనబెట్టి క్రీజులో కుదురుకునేందుకు ప్రాధాన్యమిచ్చాడు. అటు టంగ్ ఓవర్‌లో రాహుల్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో బ్రూక్ అందుకోలేకపోయాడు. స్టోక్స్ బౌలర్లను మార్చినా వీరి వికెట్లను మాత్రం తీయలేకపోయారు.

## 8 నెలల్లో కెరీర్ ముగుస్తుందన్నారు



**దిల్లీ-నవభూమి:** స్టార్ పేసర్ బుమ్రా తాజాగా ఇంగ్లండ్‌పై తొలి టెస్టులో ఐదు వికెట్లతో రాణించాడు. అయితే తను ఎక్కువగా గాయాలకు గురవుతుండడం తెలిసిందే. అయినా 2016లో అరంగేట్రం చేసిన ఈ స్టార్ పేసర్ దాదాపు దశాబ్దకాలంగా జట్టు బౌలింగ్‌కు వెన్నెముకగా నిలుస్తుండడం విశేషం. గాయా ల సమయంలో వచ్చే విమర్శలకు బాధపడతారా? అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. 'కొందరు ఎప్పుడూ ఏదో ఒకటి అంటూనే ఉంటారు. మరికొందరైతే నా కెరీర్ 8 నుంచి 10 నెలలకు మించి ఉండదన్నారు. కానీ పదేళ్లుగా ఆడుతూనే ఉన్నా. ఐపీఎల్‌లో అయితే 12 ఏళ్లయ్యింది. వారిని అలాగే మాట్లాడనివ్వండి. నా వెనుక మాట్లాడే వారిని అదుపు చేయలేను. నేను మాత్రం శక్తి ఉన్నంతవరకు ఆడుతూనే ఉంటాను. ఉత్తమ ప్రదర్శన ఇస్తూ మిగతాది దేవుడికే వదిలేస్తాను' అని బుమ్రా తెలిపాడు.

నవక్రీడ

## పంత్ తనలో తను



**దిల్లీ-నవభూమి:** రెండు ఇన్నింగ్స్‌లోనూ శతకాలతో చెలరేగిన పంత్ నాలుగో రోజు ఆరంభంలో రిస్కీ షాట్లకు వెళ్లలేదు. పొరపాటున అనవసర షాట్లకు వెళ్లినా.. వెంటనే ప్రశాంతంగా...పంత్ తనలో తనురెండు ఇన్నింగ్స్‌లోనూ శతకాలతో చెలరేగిన పంత్ నాలుగో రోజు ఆరంభంలో రిస్కీ షాట్లకు వెళ్లలేదు. పొరపాటున అనవసర షాట్లకు వెళ్లినా.. వెంటనే ప్రశాంతంగా ఉండేందుకు తనలో తను మాట్లాడుకోగా అవి స్టంప్ మైక్‌లో రికార్డయ్యాయి. 'ఆ షాట్ అవసరం లేదు.. ఒకవేళ బంతిని బాదాలనుకుంటే స్ట్రెయిట్‌గా ఆడు.. ఎందుకంత జబర్దస్తగా ప్రయత్నిస్తున్నావు' అంటూ పంత్ తనను తాను సంభాళించుకున్నాడు. అయితే, పంత్ హిందీలో అన్న ఈ మాటలు కామెంటేటర్ మైకేల్ అథర్టన్‌కు అర్థం కాలేదు. దీంతో అతని కోరిక మేరకు దినేశ్ కార్తీక్.. పంత్ వ్యాఖ్యలను ఇంగ్లిష్‌లోకి తర్జుమా చేసి వినిపించాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: SHAIK SHAHANAZ, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com RNI No: TEL TEL: 82083